


వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 31, మార్చి 2026 16 పేజీలు


బడా వ్యాపారుల కబంధ హస్తాల్లో ఆదివాసీలు విలవిల





# ఏజెన్సీ చట్టాలకు తూట్లు..

వెంకటాపురం ప్రభాత వార్త : కంచె చేను మేసినట్లు చందంగా.. వెంకటాపురం మేజర్ గ్రామపంచాయతీ అధికారుల తీరు స్పష్టమవుతోంది. అధికారులు మారిన పంచా యతీ ఖజానా పై కన్నేసిన అక్రమా ర్కులకు అడ్డుకట్ట వేస్తారా.. అనే ప్రశ్న ఆదివాసి సంఘాల్లో వ్యక్తమవు తోంది. ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనుల హక్కుల ను రక్షిం చేందుకు అమల్లో ఉన్న చట్టాలనే బహిరం గంగా తుంగ లో తొక్కుతూ, సంత వేలం పాటలను బడా వ్యాపారులు పూర్తిగా ఆక్రమిం చుకుంటున్నారన్న ఆరోపణలు తీవ్రంగా ఉన్నాయి. వేలం పాట ఏదైనా అక్రమార్కులు సిండికేట్ ముఠాగా ఏర్పడి పంచాయతీ ఆదాయానికి గండి కొడుతున్నారు.

సంత వేలం.. అడ్డదారిలో గాలం..
సంత వేలంలో బినామీల పాట్లు.
సిండికేట్‌తో ఆదాయానికి గండి..!
గిరిజనుల పేరుతో తెర వెనుక
గిరిజనేతర వ్యాపారుల దందా.
తెర వెనుక ఎవరిదైనా రాజకీయ హస్తం ఉందా..
అడ్డదారి ఆదాయంతో సిండికేట్ల ఖజానా గలగల

2లో



ప్రభుత్వ కార్యాలయాలకు

# మేలుకోలుపు..


హన్మకొండ కలెక్టర్ కార్యాలయం పాత బాకీ తీర్చిన కలెక్టర్ మేడం..

2లో

ఆశ్చర్యపోయిన మున్సిపాలిటీ అధికారులు
మున్సిపాలిటీ చరిత్రలోఇదే మొదటిసారి
హన్మకొండ కలెక్టర్ మున్సిపాలిటీకి ఇంచార్జీ కమిషనర్
కలెక్టర్ ఇల్లు : రూ. 4,83,832
కలెక్టర్ కార్యాలయం : రూ. 79,04,566.
జాయింట్ కలెక్టర్ ఇల్లు : రూ. 1,72,864

పాత బాకీ మొత్తం 85 లక్షల పైనే...

హన్మకొండ బ్యూరో. మార్చి 30, ప్రభాత వార్త. కని విని ఎరుగని సంఘటన గ్రేటర్ వరంగల్ మున్సిపాలి టీలో చోటు చేసుకుంది. ఒకే ఒక చెక్కు ఇంటి పన్ను కింద 85 లక్షల పైన తీసుకొని చరిత్ర సృష్టించారు. కేవలం మూడు ప్రభుత్వ కార్యాల యాల బిల్లు ఏకంగా 85 లక్షలు ఒకేసారి మున్సిపా లిటీకి చెల్లించడం నగరంలో చర్చనీయాంశమైంది. అది ఎక్కడో కాదు మన హనుమకొండ నగరం నడిబడ్డులోని హనుమకొండ కలెక్టర్ కార్యాలయం ఇంటి పన్ను 85 లక్షల 61,000 రాగా హనుమకొండ కలెక్టర్ పాత బాకీ మొత్తం ఒకే చెక్కుతో చెల్లింపు చేశారు.



మళ్లీ నల్లా పన్ను

# మోత..!




సామాన్యుడిపై నల్లా పన్నుల భారం

తెలంగాణ రాష్ట్ర పల్లెల్లో మళ్లీ నల్లా పన్నుల (వాటర్ టాక్స్) మోత మోగనుంది. గ్రామ పంచాయతీల్లోని ఆర్థిక ఇబ్బందులను అధిగమించేందుకు ప్రభుత్వం తిరిగి నల్లా పన్నులు వసూలు చేయాలని నిర్ణయించింది. గత ప్రభుత్వ హయాంలో ఉచితంగా అందించిన నల్లా నీటికి, ప్రస్తుత ప్రభుత్వం పన్నులు విధించడం ఇప్పుడు గ్రామాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. వివరాల్లోకి వెళితే మహబూబాబాద్ జిల్లా మేజర్ గ్రామ పంచాయితీయైన ఇనుగుర్తి గ్రామ పరిధిలో డీఎల్పీవో ఆదేశాల మేరకు గ్రామంలోని ప్రతి ఇంటి నంబర్‌కు నెలకు రూ. 50 చొప్పున, ఏడాదికి రూ. 600 నల్లా పన్ను వసూలు చేయాలని పంచాయితీ అధికారులు ఇటీవలే గ్రామ సభలో ఎజెండాలో ఈ అంశాన్ని చేర్చి చర్చ నిర్వహించి తీర్మాణం చేశారు.

ఇనుగుర్తి, ప్రభాతవార్త:

ప్రజలపై ఏప్రిల్ 1 నుంచి అదనపు భారం!
జీరో టాక్స్ నుంచి మళ్లీ టాక్స్ అమలు దాకా..
తెలంగాణలో మారిన నల్లా పన్ను విధానం
పల్లెల్లో వాటర్ టాక్స్ వసూలుకు అధికారుల హుకుం
ఒక్కో ఇంటికి సంవత్సరానికి రూ.600 వసూలుకు సిద్ధం!
పంచాయితీల్లో నిధుల లేమి..

2లో

# సంత వేలం.. అడ్డదారిలో గాలం.

**ఏజెన్సీ చట్టాలకు తూట్లు.**

**సంత వేలంలో బినామీల పాట్లు.**

**సిండికేట్ తో..పంచాయతీ ఆదాయానికి గండి..!**

**గిరిజనుల పేరుతో తెర వెనుక గిరిజనేతర వ్యాపారుల దందా.**

**తెర వెనుక ఎవరిదైనా రాజకీయ హస్తం ఉందా..**

**బడా వ్యాపారుల కబంధహస్తాల్లో ఆదివాసీలు విలవిల**

**అడ్డదారి ఆదాయంతో సిండికేట్ల ఖజానా గలగల**

**వెంకటాపురం ప్రభాత వార్త :** కంచె చేను మేసినట్లు చందంగా..వెంకటాపురం మేజర్ గ్రామపంచాయతీ అధికారుల తీరు స్పష్టమవుతోంది.అధికారులు మారిన పంచాయతీ ఖజానా పై కన్నేసిన అక్రమార్కులకు అడ్డుకట్ట వేస్తారా.. అనే ప్రశ్న ఆదివాసి సంఘాల్లో వ్యక్తమవుతోంది.ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనుల హక్కులను రక్షించేందుకు అమల్లో ఉన్న చట్టాలనే బహిరంగంగా తుంగలో తొక్కుతూ, సంత వేలం పాటలను బడా వ్యాపారులు పూర్తిగా ఆక్రమించుకుంటున్నారన్న ఆరోపణలు తీవ్రంగా ఉన్నాయి.వేలం పాట ఏదైనా అక్రమార్కులు సిండికేట్ ముఠాగా ఏర్పడి పంచాయతీ ఆదాయానికి గండి కొడుతు న్నారు. ఇదంతా పంచాయతీ అధికారులు,సిండికేట్ ముఠా పెనవేసుకున్న హస్త బంధంతో పంచాయతీ ఆదాయానికి ఎసరు పెట్టారనే ఆరోపణలు లేకపోలేదు.ప్రస్తుత అధికారులు పంచాయతీ ఆదాయం పై కన్నేసిన సిండికేట్ అక్రమార్కుల ఆగడాలు అడ్డు కట్టవేస్తారా..కుక్కతోక వంకరాలాగే... సిండికేట్ ముఠాకు వేలంపాట గేట్లు తెరుస్తారా వేచిచూడాలి...

### సంత మాటన గిరిజనేతర వ్యాపారుల దందా...

గిరిజనుల పేరుతో తెర వెనుక బడా సిండికేట్ ముఠా వ్యాపారుల దందా పెట్రేగి పోతోంది.. గిరిజనుల కోసం ప్రత్యేకంగా ఉంచిన "సంత" వ్యవస్థ ఇప్పుడు గిరిజనేతరుల దందాకు కేంద్రబిందువుగా మారిందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలో కొందరు గిరిజనేతరుల వ్యాపారుల అక్రమాలకు వరంగా నిలిచింది.అసలే ఏజెన్సీ ప్రాంతం, అందులో మేజర్ గ్రామపంచాయతీ, ఈ క్రమంలో అక్కడి స్థానిక ఆదివాసీల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని,చిన్నచిన్న అవసరాలతో వారిని వశపరచుకొని సంత వేలం పాటలో వారిని కేవలం బినామీలుగా నిలబెట్టి, పావులుగా వాడుకొని అసలు వేలంపాట నియంత్రణను గిరిజనేతర వ్యాపారులు తమ చెప్పు చేతుల్లోకి తీసుకునే ప్రయత్నం చేస్తున్నారని స్థానికఆదివాసీలు, మధ్యతరగతి ప్రజలు ఆరోపిస్తున్నారు. పేరుకే గిరిజనులు వేలంలో పాల్గొంటున్నా.. వెనుక నుంచి బిడ్లు, ఒప్పందాలు, లాభాలు అన్నీ వలస గిరిజనేతర వ్యాపారుల చేతుల్లోనే తిరుగుతున్నాయన్న ఆరోపణలే అనేకం.

### తెర వెనుక ఎవరిదైనా రాజకీయ హస్తం ఉందా..?

సంత వేలంలో గిరిజనేతల సిండికేట్ వ్యవహారం వెనుక రాజకీయ "హస్తం" ఉందన్న ఆరోపణలు మరింత బలపడుతున్నాయి. కొందరు స్థానిక రాజకీయ నాయకుల ఆశీర్వాదం లేకుండా ఇలాంటి బినామీ వ్యవస్థ ఇంత బహిరంగంగా కొనసాగడం అసాధ్యమని ప్రజలు స్పష్టం చేస్తున్నారు. అధికార వర్గాల మోనం ఈ అనుమానాలను మరింత బలపరుస్తోంది. వెంకటాపురం మండల కేంద్రానికి చెందిన కొందరు బడా వ్యాపారులు సిండికేట్గా ఏర్పడి వేలంపాట ప్రక్రియను ముందే సెట్టింగ్లతో సిండికేటు గా నడిపిస్తున్నారని సమాచారం. వేలం ప్రారంభానికి ముందే ఎవరు బిడ్ వేయాలి, ఎవరు వెనక్కి తగ్గాలి అన్నది నిర్ణయించుకుని పోటీని పూర్తిగా వారి నియంత్రణలో పెట్టుకొని అణిచివేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీని ఫలితంగా సంతకు రావాల్సిన అసలు ఆదాయం గణనీయంగా తగ్గిపోతోంది. గ్రామపంచాయతీలకు ప్రధాన ఆదాయ వనరైన సంత ఆదాయంపైనే ఈ సిండికేట్ పంజా పడడంతో, లక్షల రూపాయల ఆదాయం కోల్పోయే పరిస్థితి నెలకొంది. గ్రామ అభివృద్ధి పనులు, ప్రాథమిక సదుపాయాల అమలు తీవ్రంగా దెబ్బతింటున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### గిరిజనేత్రుల ఆధిపత్యంతో సామాన్యుల్లో ఆందోళన..

అత్యంత ఆందోళనకర విషయం ఏమిటంటే ఏజెన్సీ చట్టాలను పూర్తిగా పక్కన పెట్టి గిరిజనేతరులు ఆధిపత్యం చెలాయించడం వల్ల అసలు లబ్ధిదారులైన ఆదివాసీలు తీవ్రంగా నష్టపోతున్నారు.తమ హక్కులపై జరుగుతున్న ఈ దోపిడీని అడ్డుకోలేక కబంధహస్తాల్లో చిక్కుకుని విలవిలలాడుతున్న పరిస్థితి నెలకొంది.గిరిజనుల ఆర్థిక స్వావలంబనపై ఇది పెద్ద దెబ్బగా మారిందని సామాజిక వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. సంబంధిత అధికారులు కూడా చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఫిర్యాదులు వచ్చినప్పటికీ చర్యలు తీసుకోకపోవడం, సిండికేట్కు పరోక్ష రక్షణ కల్పిస్తున్నట్లే కనిపిస్తోందని విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ఏజెన్సీ చట్టాల అమలును పక్కాగా చేయించి, సంత వేలాల్లో బినామీ వ్యవస్థను నిర్మూలించి, గిరిజనుల హక్కులను కాపాడాలని ప్రజలు,గిరిజన సంఘాలు గట్టిగా డిమాండ్ చేస్తున్నాయి. వెంకటాపురం గ్రామపంచాయతీ సంత వేలం పాటలో తెరవెనుక గిరిజనేతర్ల సిండికేట్ వ్యవహారంపై ఉన్నత స్థాయి విచారణ జరిపించి,సిండికేట్ను ఛేదించాలని స్థానికుల నుండి పెద్ద ఎత్తున డిమాండ్ పెరుగుతోంది.

# ప్రభుత్వ కార్యాలయాలకు మేలుకోలుపు..

**హన్మకొండ కలెక్టర్ కార్యాలయం పాత బాకీ తీర్చిన కలెక్టర్ మేడం..**

**ఆశ్చర్యపోయిన మున్సిపాలిటీ అధికారులు....**

**మున్సిపాలిటీ చరిత్రలోఇదే మొదటిసారి...**

**హన్మకొండ కలెక్టర్ మున్సిపాలిటీకి ఇంచార్జి కమిషనర్..**


**పాత బాకీ మొత్తం 85 లక్షల పైనే...**

**కలెక్టర్ ఇల్లు..రూ. 4,83,832**

**కలెక్టర్ కార్యాలయం... రూ. 79,04,566**

**జాయింట్ కలెక్టర్ ఇల్లు.. రూ. 1,72,864,.**

**హన్మకొండ బ్యూరో. మార్చి 30, ప్రభాత వార్త.** కని విని ఎరుగని సంఘటన గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీలో చోటు చేసుకుంది. ఒకే ఒక చెక్కు ఇంటి పన్ను కింద 85 లక్షల పైన తీసుకొని చరిత్ర సృష్టించారు. కేవలం మూడు ప్రభుత్వ కార్యాలయాల బిల్లు ఏకంగా 85 లక్షలు ఒకేసారి మున్సిపాలిటీకి చెల్లించడం నగరంలో చర్చనీయాంశమైంది. అది ఎక్కడో కాదు మన హనుమకొండ నగరం నడిబడ్డులోని హనుమకొండ కలెక్టర్ కార్యాలయం ఇంటి పన్ను 85 లక్షల 61,000 రాగా హనుమకొండ కలెక్టర్ పాత బాకీ మొత్తం ఒకే చెక్కుతో చెల్లింపు చేశారు. ఐడీఓసీ భవన సముదాయాల పన్ను బకాయిల చెక్ అందజేసిన కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ తీరు ప్రశంసనీయం అయింది. రూ.85.61 లక్షలు బల్దియాకు చెల్లింపు మున్సిపాలిటీ చరిత్రలో ఇదే మొదటి సారి. హన్మకొండలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సముదాయాలకు (ఐడీఓసీ) సంబంధించిన పన్ను బకాయిలుగా రూ. 85,61,262 మొత్తానికి చెక్ను జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ సోమవారం హన్మకొండ కలెక్టరేట్ కార్యాలయంలో జీడబ్ల్యూఎంసీ (బల్దియా) అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నగర పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలు తమకు ఉన్న పన్ను బకాయిలను వెంటనే చెల్లించి బల్దియాకు సహకరించాలని సూచించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సర ముగింపుకు కేవలం ఒక రోజు మాత్రమే గడువు మిగిలి ఉన్న నేపథ్యంలో, మార్చి 31 అర్ధరాత్రి వరకు బల్దియా సేవా కేంద్రాలు నగరవ్యాప్తంగా పనిచేస్తాయని తెలిపారు. నగరవాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆస్తి పన్ను, నీటి పన్నుతో పాటు ఇతర బకాయిలను సమయానికి చెల్లించాలని కోరారు. పన్నుల చెల్లింపులో ప్రజల భాగస్వామ్యం నగర అభివృద్ధికి కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఎంహెచ్ఓ డా. రాజారెడ్డి, డిప్యూటీ కమిషనర్లు (అడ్మిన్) సమ్మయ్య, బిరు శ్రీనివాస్, ఆర్ఐ అనిల్ పాల్గొన్నారు.



# ప్రస్తుత కాంగ్రెస్ సర్కారు ఎస్సీ, ఎస్టీ విద్యార్థులను గాలికి వదిలేసింది

**కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎస్సీ ఎస్టీ విద్యార్థులపై చిన్న చూపు ఎందుకు మాజీ మంత్రి కొప్పుల**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** జగిత్యాల ఎస్టీ బాలుర హాస్టల్లో విద్యార్థుల చితకబాదడం, చెన్నూరు సోషల్ వెల్ఫేర్ స్కూల్లో విద్యార్థిని మరణం వంటి సంఘటనలపై మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనలు కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి చెందినవని, గురుకుల వ్యవస్థను నిర్వీర్యం చేసే కుట్రలు చేస్తోందని విమర్శించారు. జగిత్యాల ఎస్టీ హాస్టల్ ఘటన వారం రోజుల క్రితం జగిత్యాల ఎస్టీ బాలుర హాస్టల్లో కామాటి శ్రీనివాస్ అనే వ్యక్తి మద్యం మత్తులో రాత్రి పడుకున్న విద్యార్థులను చీపురుతో చితకబాదడాన్ని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ ఘటన వారం రోజుల క్రితం జరిగిందని దాన్ని దాచే ప్రయత్నం చేశారని, అధికారుల పర్యవేక్షణ లోపమే కారణమని కొప్పుల ఈశ్వర్ మండిపడ్డారు. మంచిర్యాల జిల్లా చెన్నూరు సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో 7వ తరగతి విద్యార్థిని శ్రీ హిందూ గడ్డి మందు తాగి చికిత్స పొందుతూ మరణించిందని, ఈ సంఘటనపై ఎస్టీ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చర్యలు తీసుకోలేకపోవడం దురదృష్టకరమని ఈశ్వర్ అన్నారు. తెలంగాణలో గత రెండేళ్లలో గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లు సహా 126 మంది విద్యార్థులు మృతి చెందారు, వీరిలో 54 మంది బాలికలు, 72 మంది బాలురు. నాణ్యమైన ఆహారం లేకపోవడం, కలుషిత ఆహారం, మానసిక ఒత్తిడి, పర్యవేక్షణ లోపాలే కారణమని ఆయన విమర్శిస్తు న్నారు. ప్రస్తుత కాంగ్రెస్ సర్కారు ఎస్సీ, ఎస్టీ విద్యార్థులను గాలికి వదిలేసిందని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎస్సీ ఎస్టీ విద్యార్థులపై చిన్న చూపు ఎందుకని ప్రశ్నించారు. దళిత ఆదివాసుల పదవులు ఇచ్చాం అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం గురుకులాల్లో చదువుకున్న ఎస్సీ, ఎస్టీ విద్యార్థులపై చిన్న చూపు ఎందుకని ప్రశ్నించారు.




# మళ్లీ నల్లా పన్ను మోత..!

**ప్రజలపై ఏప్రిల్ 1 నుంచి అదనపు భారం!**

**జీరో టాక్స్ నుంచి మళ్లీ టాక్స్ అమలు దాకా..**

**తెలంగాణలో మారిన నల్లా పన్ను విధానం**

**పల్లెల్లో వాటర్ టాక్స్ వసూలుకు అధికారుల హుకుం**

**ఒక్కో ఇంటికి సంవత్సరానికి రూ.600 వసూలుకు సిద్ధం!**

**పంచాయితీల్లో నిధుల లేమి.. సామాన్యుడిపై నల్లా పన్నుల భారం**

**ఇనుగుర్తి, మార్చి 30, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర పల్లెల్లో మళ్లీ నల్లా పన్నుల (వాటర్ టాక్స్) మోత మోగనుంది. గ్రామ పంచాయతీల్లోని ఆర్థిక ఇబ్బందులను అధిగమించేందుకు ప్రభుత్వం తిరిగి నల్లా పన్నులు వసూలు చేయాలని నిర్ణయించింది. గత ప్రభుత్వ హయాంలో ఉచితంగా అందించిన నల్లా నీటికి, ప్రస్తుత ప్రభుత్వం పన్నులు విధించడం ఇప్పుడు గ్రామాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. వివరాల్లోకి వెళితే మహబూబాబాద్ జిల్లా మేజర్ గ్రామ పంచాయితీయైన ఇనుగుర్తి గ్రామ పరిధిలో డీఎల్పీవో ఆదేశాల మేరకు గ్రామంలోని ప్రతీ ఇంటి నంబర్కు నెలకు రూ. 50 చొప్పున, ఏడాదికి రూ. 600 నల్లా పన్ను వసూలు చేయాలని పంచాయితీ అధికారులు ఇటీవలే గ్రామ సభలో ఎజెండాలో ఈ అంశాన్ని చేర్చి చర్చ నిర్వహించి తీర్మాణం చేశారు. అదే క్రమంలో సోమవారం నాడు ఇనుగుర్తి గ్రామ పంచాయితీలో సర్పంచ్ తమ్మడపల్లి కుమార్ అధ్యక్షతన నిర్వహించిన సాదారణ సర్వ సభ్య సమావేశంలో పంచాయితీ కార్యదర్శి ఈ నల్లా పన్నుల వసూలు అంశంపై వార్డు సభ్యులతో చర్చించి నిధుల కొరత కారణంగా పన్నులు వసూలు చేయాలని ఏకగ్రీవంగా తీర్మాణం చేశారు. పంచాయతీలకు ప్రభుత్వ పరంగా నిర్వహణకు సంబందించిన నిధులు సరిగ్గా రాకపోవడంతో పంచాయతీల నిర్వహణ భారంగా మారింది. బోర్ల కరెంటు బిల్లులు, పైపులైన్ల లీకేజీలు, మోటార్ల మరమ్మతుల కోసం గ్రామ పంచాయతీలు స్థానికంగా ప్రజల నుంచి పన్నులు వసూలు చేయక తప్పని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఏప్రిల్ 1 నుండి పన్నులను వసూలు చేయాలని నిర్ణయించినట్లు పంచాయితీ కార్యదర్శి లక్ష్మీ కాంత్ తెలిపారు. ఈ గ్రామపంచాయితీ నిర్ణయం మాదిరిగానే.. డీఎల్పీవో ఆదేశాల మేరకు ఇప్పటికే మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామ సభలు, జనరల్ బాడీ మీటింగ్లలో నల్లా పన్నుల వసూలుపై ఏకగ్రీవ తీర్మానాలు చేస్తున్నారు. ఈ కొత్త నిబంధన ఏప్రిల్ 1వ తేదీ నుంచి అమల్లోకి రానుంది. దీంతో సామాన్య ప్రజలపై ఏటా అదనపు ఆర్థిక భారం పడనుంది. గత ప్రభుత్వం రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా మిషన్ భగీరథ పథకాన్ని ప్రారంభించి, ఇంటింటికీ తాగునీరు అందించింది. ఈ పథకం కింద గ్రామాల్లో వాటర్ టాక్స్ (జీరో వాటర్ టాక్స్) లేకుండానే ఉచితంగా కొత్త నల్లా కనెక్షన్లు ఇచ్చారు. కానీ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ఉచిత విధానాన్ని పక్కనపెట్టి, నిధుల సమీకరణ కోసం తిరిగి పన్నుల వసూలుకు పూనుకోవడం గమనార్హం. నల్లా పన్నుల విధింపునకు ప్రధాన కారణం పంచాయతీల్లో నెలకొన్న ఆర్థిక లోటు, నిధుల కొరతేనని అధికార యంత్రాంగం చెబుతోంది. గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులకు కనీసం జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితుల్లో, ఈ నల్లా పన్నుల ద్వారా వచ్చే ఆదాయంతో వారికి వేతనాలు చెల్లించాలని భావిస్తోంది. అయితే, దీనిపై తీవ్ర విమర్శలు సైతం వ్యక్తమవుతున్నాయి. కేంద్ర ప్రభుత్వ నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లిస్తోందని, ఈ విధానాల వల్లే పంచాయతీ కార్మికుల కడుపు కొట్టే పరిస్థితి వచ్చిందని పలువురు ఆరోపిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు గ్రామాల అభివృద్ధిపై, ముఖ్యంగా పారిశుధ్యంపై పట్టింపు కరువైందనే విమర్శలు వినిపిస్తున్నాయి.

### నల్లా పన్నుల వసూలు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి:

నిధుల కొరత సాకుతో సామాన్య ప్రజలపై పన్నుల భారం మోపడం సరైన విధానం కాదు.. ఏప్రిల్ 1 నుంచి అమలు కానున్న ఈ నల్లా పన్ను వసూలు నిర్ణయాన్ని ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోవాలి. ప్రజలపై ఎలాంటి అదనపు భారం వేయకుండా, ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా పంచాయతీలకు నిధులు సమకూర్చాలి. ప్రభుత్వం వెంటనే స్పందించి అన్ని గ్రామాలల్లో ఈ పన్నుల వసూలును నిలిపివేసి గత ప్రభుత్వం అమలు చేసిన జీరో వాటర్ టాక్స్ నే కొనసాగించాలి. లేకపోతే నిరసన తప్పదు.

**పింగిళి శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ నాయకుడు**

# మహిళలను స్వశక్తిగా ఎదిగేలా చేయడమే లక్ష్యం

నర్సంపేట, మార్చి 30, ప్రభాతవార్త

మహిళలను స్వశక్తిగా ఎదిగేలా చేయడమే ప్రభుత్వ స్వచ్ఛంద సంస్థల ప్రధాన లక్ష్యమని జిల్లా బాలల సంక్షేమ అధికాఇ ఉమ అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలోని స్థానిక సంజీవిని బాలల సదనము వసతి గృహంలో షేర్ స్వచ్ఛంద సంస్థ, మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సర్వేవర్ నెట్వర్కింగ్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ వివిధ రకాల వేధింపులు, కష్టాల నుండి బయటపడిన బాలికలు, మహిళలకు మానసిక ధైర్యాన్ని నింపడం, వారిని సమాజంలో స్వశక్తితో ఎదిగేలా ప్రోత్సహించడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యం అని తెలిపారు. సమాజంలో వేధింపులకు గురైన వారు తమను తాము భాధితులుగా కాకుండా, ఆ కష్టాలను జయించిన



సర్వాయివర్స్గా గుర్తుంచుకోవాలని పిలుపునిచ్చారు. షేర్ స్వచ్ఛంద సంస్థ నిర్వకురాలు శిరీష మాట్లాడుతూ చట్టపరమైన రక్షనలు, ప్రభుత్వ పథకాలు స్వయం ఉపాధి మార్గాల పట్ల అవగాహనా కల్పించారు. సీడబ్ల్యూసీ మెంబెర్ సాహిదా మాట్లాడుతూ ఈ సమావేశం బాలికల రక్షణ, సంక్నేమ పునరావాసంపై చర్చించెందుకు నిర్వహించామన్నారు. సమావేశంలో బాలికల హక్కులు న్యాయ పరిరక్షణ మానసిక ఆరోగ్యం సమాజంలో వారికీ అందాల్సిన మద్దతూ అంశాలపై విస్తృతంగా చర్చించారు. భాధిత బాలికలకు సమగ్ర సహాయం అందించడానికి సంబందిత విభాగల మధ్య సమన్వయం అవసరమని ప్రతిపదించారు. ఈ కార్యక్రమం ద్వారా బాలికల రక్షణపై అవగహన పెంపొందించడం మాత్రమే కాకుండా, వివిధ విభాగాల మధ్య సమన్న్వయ మరింత బలోపేతం అవుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమం నిర్వహిస్తున్న డైరెక్టర్ మోహన్ రావుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిపీఎస్ సుమన్, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 మోనిక షేర్ స్వచ్ఛంద సంస్థ కమ్యూనిటీ మొబైలైజర్స్, ప్రశాంతి, కల్పన గాయత్రి, ప్రభాకర్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

నెక్కొండ, మార్చి 30, ప్రభాతవార్త

ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని నెక్కొండ మండల డిప్యూటీ తాహసిల్దార్ పల్లకొండ రవి అన్నారు. సోమవారం మండలంలోని గుండ్లపల్లి గ్రామపంచాయతీ పరిధి ఎస్సీ కాలనీలో పౌర హక్కుల దినోత్సవం సర్పంచ్ బోళ్ల యాదలక్ష్మి శివకుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేయగా వారు మాట్లాడుతూ ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగ పరచుకోవాలని, ప్రశ్నించి రాజ్యాంగ ఫలాలను పొందాలని, అంబేద్కర్ ఆలోచన విధానం, ఆశయాలను కొనసాగించాలని, మహిళలు, మహిళా సంఘాలు ఆర్థిక, సామాజిక, రాజకీయ చైతన్యం పొంది సమాజాభివృద్ధికి దోహదపదాలని, గ్రామాన్ని అన్ని



విధాల అభివృద్ధి పరచుకోవాలని, అంటరానితనం, కుల వివక్షత నిర్మూలన కొరకు నిరంతరం పాటుపడాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, ప్రభుత్వ అధికారులు ప్రజలకు జవాబుదారీగా నిలువాలన్నారు. అనంతరం పౌర హక్కుల ప్రతిజ్ఞ చేయడం జరిగినది, కులవివృక్షత వ్యతిరేకం, అంటరానితనం నిర్మూలనలో భాగంగా సమానత్వం కొరకు సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ కిరణ్ కుమార్, మండల అసిస్టెంట్ ప్రాజెక్టు ఆఫీసర్ జాకబ్, ఐసిడిఎస్ సూపర్వైజర్ భాగ్య, ఏ ఈ ఓ రాజేష్, పంచాయతీ సెక్రెటరీ రవి కుమార్, వరంగల్ జిల్లా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు అండ్ జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మ్యాకాల యాదగిరి, ఏ ఆర్ ఐ సుధారాణి, ఏడబ్ల్యూ టీ అదుయమ్మ, జూనియర్ అసిస్టెంట్ కే రాజేష్, ప్రైమర్ స్కూల్ హెచ్ఎం శ్రీధర్ రెడ్డి, సీసీ యాకాంబ్రం, ఉప సర్పంచ్ కాసీం, వార్డ్ నెంబర్లు సూత్రపు సుధాకర్, గుంద్రపల్లి అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ఇటిక్యాల సంజీవయ్య, అంబేద్కర్ కమిటీ సభ్యుడు నల్లగొండ సాంబరాజు ,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో పబ్లిక్ టాయిలెట్స్‌ను ఏర్పాటు చేయాలి

నల్లబెల్లి, మార్చి 30, ప్రభాతవార్త

ప్రతి సోమవారం మండల కేంద్రంలో జరిగే వారంతపు సంత(అంగడి)కి వచ్చే చుట్టు ప్రక్కల ప్రాంతాల ప్రజలకు మండల కేంద్రంలో పబ్లిక్ టాయిలెట్స్ లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే సంబంధిత పంచాయతీ రాజ్‌శాఖ ఉన్నతాధికారులు మండల కేంద్రంలో మరుగు దొడ్లను ఏర్పాటు చేయాలని కోరుతూ స్థానిక సర్పంచ్ నాగెల్లి జ్యోతి ప్రకాష్‌కు సోమవారం వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రానికి ప్రతి రోజు వివిధ పనుల నిమిత్తం, ప్రభుత్వ



కార్యాలయాలకు వచ్చే 29 గ్రామ పంచాయతీల ప్రజలు మండల కేంద్రంలో మరుగుదొడ్లు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అంతే కాకుండా మహిళలు బహిర్భూమికి వెళ్లాలంటే నానా అవస్థలు పడుతున్నారని మీ సమస్యను దృష్టిలో ఉంచుకొని సంబంధిత శాఖా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి మండల కేంద్రంలో మరుగుదొడ్లు నిర్మించి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా తీసుకురావాలన్నారు. అదేవిధంగా పారిశుద్ధ్య కార్యక్రమాలపై నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై తక్షణమే చర్యలు చేపట్టాలని వారు డిమండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమకారులు మామిండ్ల చిన్న ఐలయ్య, పెద్ద ఐలయ్య, వేముల రాజు, ఎనమల్ల నర్సయ్య, ఉపసర్పంచ్ వేణు తదితరులు ఉన్నారు.

# హెల్మెట్ ధరించి ప్రయాణం చేయండి

## -సురక్షితంగా ఇల్లు చేరండి

నల్లబెల్లి, మార్చి 30, ప్రభాతవార్త

ద్విచక్ర వాహనాలు నడిపే వారు మద్యపానం సేవించి నడుపరాదని, అదేవిధంగా హెల్మెట్ ధరించి ప్రయాణం చేసి సురక్షితంగా ఇల్లు చేరుకోవాలని స్థానిక ఎస్ఐ వీ.గోవర్ధన్ మండల కేంద్రంలో సోమవారం ప్రయాణికులకు అవగాహన కల్పించారు. వరంగల్ పోలీస్ కమీషనరేట్ ఆదేశానుసారం ప్రయాణ భద్రత అనే అంశంపై గ్రామస్తులకు, ప్రయాణికులకు అవగాహన కల్పించినట్లు ఆయన తెలిపారు. మధ్యం సేవించి వాహనం నడపటం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని దీంతో



తాము ఇబ్బందులు పడటమే కాకా కుటుంబ సభ్యులు సైతం ఇబ్బంది పడే అవకాశం ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదాలు మనకు చెప్పిరావని అందుకోసం ఇంటి నుండి వాహనంపై బయలు దేరే ముందు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి సురక్షితంగా గమ్యాన్ని చేరుకోవాలని వాహనదారులకు ఆయన సూచించారు. నేడు జరుగుతున్న ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తగా వాహన ప్రయాణాలు చేయాలని ఆయన కోరారు. ద్విచక్ర వాహనాలతో పాటు తదితర వాహనాలు నడిపే వారు కచ్చితంగా వాహనాలకు సంబంధించిన అనుమతి పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్‌లు, వాహన బీమాకు సంబంధించిన పత్రాలు ఉండే విధంగా చూడాలని ఆయన పేర్కొన్నారు. ఖచ్చితమైన పత్రాలు లేని వాహనదారులపై కఠినంగా వ్యవహరిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు, ప్రయాణికులు, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి



ఖానాపురం, మార్చి 30, ప్రభాతవార్త

వేసవిలో దాహార్తిని తీర్చడమే లక్ష్యంగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఇట్టి చలివేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడివో సునిల్‌కుమార్, ఎస్ఐ రఘుపతి, సర్పంచ్ దాసరి రమేష్‌లు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో దాతల సహకారంతో చలివేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దాహార్తితో ఉన్న ప్రజలకు నీటిని అందించడం చాలా గొప్పవిషయమన్నారు. దాత బుడిగే రాంబాబు సహకారంతో చలివేంద్రాన్ని గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడంపై సంతోషం వ్యక్తం చేసి దాత రాంబాబును అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమురి హరిబాబు, మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మాజీ జెడ్పిటిసి ఎడ్ల జగన్మోహన్ రెడ్డి, ఉపసర్పంచ్ ఉప్పు రాజు, వార్డు సభ్యులు పల్నాటి నిర్మల, కందుల రమాదేవి, కామిశెట్టి లక్ష్మి, శాఖమూరి ముఖేష్, గుండ్లపెల్లి విజయ్, వేములపల్లి వెంకటప్రసాద్ రావు, చలికంటి మల్లికార్జున్, భూక్య స్రవంతి, ఈలపొంగు కొమురమ్మ, తోటకూరి సంధ్య, ఎండి అజహార్, గుండ్లపల్లి మంజుల, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు పౌరహక్కులపై అవగాహన కలిగి ఉండాలి



నల్లబెల్లి, మార్చి 30, ప్రభాతవార్త

ప్రతి ఒక్క పౌరుడు పౌరహక్కులపై అవగాహన కలిగి ఉండాలని ఎంపిడివో రవి అన్నారు. సోమవారం మండలంలోని ముచ్చింపుల తండా గ్రామపంచాయతీ ఆవరణంలో సర్పంచ్ మచ్చిక రవీందర్ అధ్యక్షతన నిర్వహించిన పౌరహక్కుల దినోత్సవ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ 1950 చటాన్ని అనుసరించి రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్, హైదరాబాద్, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పౌర హక్కుల దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని, అంటరాని తనం అస్పృశ్యత, కుల వివక్షత, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి మొదలగు అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో అనురాధ, మండల వ్యవసాయాధికారి రజిత, సాంఘీక సంక్షేమ అధికారి హేమలత, ఎస్ఐ లక్ష్మారెడ్డి, ఎంఆర్ఐ సంపత్, ప్రైమరి హెల్త్ సెంటర్ వైద్యులు డా.ఆచార్య, డా.నీరజ, ఎంపిడిసీఎల్ అసిస్టెంట్ ఇంజనీర్ సుధాకర్, ఏపీఎం డీఆర్‌డీఏ సుధాకర్, సీసీ సాంబయ్య, గ్రామ పరిపాలన అధికారి చిరంజీవి, టీడీవీవీ జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగిరెడ్డి, గ్రామ పంచాయతీ సిబ్బంది జాటోతు సాంబయ్య, శనిగరం సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## బైకు దొంగల అరెస్టు

నర్సంపేట, మార్చి 30, ప్రభాతవార్త



బైకు దొంగలను అరెస్టు చేసినట్లు ఏసీపీ రవీందర్‌రెడ్డి సోమవారం తెలిపారు. ఇటీవల నర్సంపేటలోని మహబూబాబాద్ రోడ్ లో జరిగిన బైక్ దొంగతనంలో ముగ్గురు దొంగలను పట్టుకోవడం జరిగిందని పట్టుకున్న వారిలో పొన్నాల. శివశంకర్ అతని భార్య పొన్నాల రేణుక, పర్ని అశోక్ ఉన్నారు. పట్టుకున్న దొంగల వద్ద నుండి 3 లక్షల విలువ గల రెండు బైక్‌లు స్వాధీన పరచుకొని ముగ్గురిని రిమాండ్ తరలించినట్లు వారు తెలిపారు. దొంగలను పట్టుకోవడంలో ప్రతిభ కనబర్చిన నర్సంపేట పోలీస్‌లను ఏసిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్ఐలు రవి కుమార్, అరుణ్, సిబ్బంది పాల్గొన్నారు.




# అడవుల రక్షణతోనే జీవకోటికి మనుగడ

**ఎడ్లపల్లిలో ఘనంగా వన దర్శిని**
**పర్యావరణంపై విద్యార్థులకు అవగాహన కల్పించిన అటవీశాఖ అధికారులు**
**పాల్గొన్న మోడల్ స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు**

మల్హర్ రావు, మార్చి 30 ప్రభాతవార్త

ప్రకృతిని ప్రేమిస్తూ, అడవులను సంరక్షి ంచుకున్నప్పుడే మానవాళికి మనుగడ ఉంటుందని అటవీశాఖ అధికారులు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని ఎడ్లపల్లి గ్రామ సమీపంలో గల బొగ్గుల వాగు అడవి ప్రాంతంలో ఎడ్లపల్లి మోడల్ స్కూల్




విద్యార్థులతో కలిసి వన దర్శిని కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్. పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అడవుల ప్రాముఖ్యత, పర్యావరణ సమతుల్యతపై విద్యార్థులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అటవీశాఖ సెక్షన్ ఆఫీసర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ.. చెట్లు, పక్షుల వల్ల పర్యావరణానికి జరిగే మేలును వివరించారు. అడవులు కేవలం చెట్ల సమూహం మాత్రమే కాదని, అవి ప్రాణవాయువును అందించే కర్మాగారాలని కొనియాడారు. అనంతరం బీట్ ఆఫీసర్ నరేష్ మాట్లాడుతూ.. అడవిలో ప్రతి జంతువుకూ ఒక ప్రత్యేక పాత్ర ఉంటుందని, వన్యప్రాణుల రక్షణ అడవి ఎదుగుదలకు ఎంతో అవసరమని తెలిపారు. చెట్ల ఆకులు, వేర్లు ఔషధ గుణాలను కలిగి ఉంటాయని, ప్రతి విద్యార్థి మొక్కలు నాటడాన్ని బాధ్యతగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎడ్లపల్లి సర్పంచ్ జంగిడి శ్రీనివాస్, మోడల్ స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ బాదే భూమయ్య, ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, లావుడియా సారయ్య, ధనసరి లలిత, ఫిజికల్ డైరెక్టర్ పక్కల రాజబాబు, అటవీశాఖ సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## కర్ణ వేదన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

మహాముత్తారం, మార్చి 30, ప్రభాతవార్త



మహాముత్తారం మండలంలోని సింగారం గ్రామంలో మాజీ ఉప సర్పంచ్ బెల్లంకొండ లక్ష్మయ్య లావణ్య దంపతుల కుమార్తె రానన్య కర్ణవేధ మహోత్సవం సోమవారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మరియు శ్రీనుబాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు పక్కల సడవలి మరియు సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు కొండగొర్ల బాపు ముఖ్య అతిథులుగా విచ్చేసి చిన్నారి రానన్యకు ఆశీర్వదింప చేశారు . చిన్నారి భవిష్యత్తు బాగుండాలని వారు ఈ సందర్భంగా ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజు నాయక్, బెల్లంకొండ సమ్మయ్య, చీపురు రాజక్కమల్లయ్య దంపతులు, మాజీ ఎంపీటీసీ తాటి లచ్చయ్య గౌడ్, మహాదేవపూర్ జీసీసీ డైరెక్టర్ రాంనేని వెంకట్రాజం, పార్టీ నాయకులు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కూరగాయాల విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**కాటారం ఏఎంసీ చైర్ పర్సన్ పంతకాని తిర్మల సమ్మయ్య**

కాటారం, మార్చి 30, ప్రభాతవార్త



కాటారం గ్రామపంచాయతీ లోని అంగడి బజార్ కాలనీ లో ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో రైతులకు ఉచిత విత్తనాల పంపిణి కార్యక్రమంని కాటారం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పంతకాని తిర్మల సమ్మయ్య ప్రారంభించారు. ఈ సందర్బంగా తిర్మలసమ్మయ్య మాట్లాడుతూ..ప్రస్తుత మార్కెట్లో నకిలీ విత్తనాలతో రైతులకు అధిక నష్టం కలుగుతుందన్నారు. ఈ నకిలీ విత్తనాలను అరికట్టి ప్రభుత్వ ఆధ్వర్యంలో రైతులకు నాణ్యమైన విత్తనాలను సరఫరా చేస్తుందని అన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచన చేశారు. సుమారు వంద మంది రైతులు ఈ విత్తనాలను ఉచితంగా తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, భూపెల్లి రాజు, ఆత్మకూరి కుమార్, గంట రాజబాపు, బోడ్డు రాజశేఖర్, మారపాక రాజేంద్రప్రసాద్, రైతులు దుర్గం తిరుపతి, గంట సమ్మయ్య, బొమ్మన రాజబాపు, సిబ్బంది రాందాస్, మహిళా రైతులు తదితరులు పాల్గొన్నారు.

## యువత చైతన్యంతోనే సమాజాభివృద్ధి

**కాళేశ్వరం సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి**

మహాదేవపూర్, మార్చి 30, ప్రభాతవార్త




కాళేశ్వరం గ్రామపంచాయతీ పరిధిలో గత వారం రోజులు గా నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ సామాజిక కార్యక్రమాలు ప్రోగ్రాం అధికారిని డాక్టర్ ఇ మాధవి ఆధ్వర్యంలో (ఎన్ఎస్ఎస్) ముగింపు కార్యక్రమాలు సోమవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకకు కళాశాల ప్రిన్సిపల్ జన్ను విజయకుమార్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా కాళేశ్వరం సర్పంచ్ మోహన్ రెడ్డి హాజరై మాట్లాడారు. విద్యార్థి దశ నుండే సమాజంపై సామాజిక పరిస్థితులపై అవగాహన కలిగి ఉండాలని, ప్రతి విషయాన్ని సమాజంలో జరుగుతున్నటువంటి అనేక విషయాలపై సరైన అవగాహన కలిగి సమస్యను తెలుసుకుని దానిని నివారించడానికి ప్రయత్నం చేయాలని, మానవసేవయే మాధవ సేవ అనే సూక్తిని వారు విద్యార్థులకు గుర్తు చేశారు. వాలంటీర్ల సేవాభావాన్ని ప్రశంసించారు. విశిష్ట అతిథిగా యూనియన్ బ్యాంక్ మేనేజర్ పవన్ పాల్గొని, యువత సమాజ అభివృద్ధిలో ముఖ్య పాత్ర పోషించాల్సిన అవసరాన్ని వివరించారు. ఉప సర్పంచ్ చెమ్మాల సుధీర్ కుమార్ మాట్లాడుతూ... ఎటువంటి సమస్యనైనా అలవోకగా పరిష్కరించే శక్తి సామర్థం యువతలో మెండుగా ఉంటుందని, యువత దానిని గ్రహించి అభివృద్ధి వైపు బాటలు వేయాలని పేర్కొన్నారు.

## సమాజంలో ప్రతి ఒక్కరూ పౌర హక్కుల పై అవగాహన కలిగి ఉండాలి

**పలిమెల రెవెన్యూ ఇన్స్పెక్టర్ నరేష్**

**అప్పాజీపేటలో ఘనంగా పౌరహక్కుల దినోత్సవం**

పలిమెల, మార్చి 30, ప్రభాత వార్త



మండల పరిధిలోని అప్పాజీపేట గ్రామంలో సోమవారం పౌరహక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామ సభను నిర్వహించారు. రెవెన్యూ పరిశీలకులు నరేష్, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ పాలుగోని మాట్లాడుతూ.. సమాజంలో ప్రతి ఒక్కరూ పౌరహక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాలని, అంటరానితనం వంటి సామాజిక రుగ్మతలను రూపు మాపాలని పిలుపునిచ్చారు. చట్టం ముందు అందరూ సమానులేనని, రాజ్యాంగం కల్పించిన హక్కులను వినియోగించుకుంటూనే బాధ్యతలను మరువరాదని పేర్కొన్నారు. గ్రామంలోని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్న అధికారులు, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. హెడ్ కానిస్టేబుల్, జీపీవో , స్థానిక ప్రజా ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేడు మజిద్‌పల్లిలో విద్యుత్ సరఫరా నిలిపివేత

మహాదేవపూర్ , మార్చి 30, ప్రభాతవార్త

కాళేశ్వరం సబ్‌స్టేషన్ పరిధిలోని మజిద్‌పల్లి గ్రామ విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ శాఖ అధికారులు ఒక ప్రకటనలో ముఖ్య గమనికను జారీ చేశారు. 11కేవీ లైనుకు అత్యవసర మరమ్మత్తులు చేపట్టనున్న దృష్ట్యా నేడు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని వారు తెలిపారు. మరమ్మత్తు పనులు పూర్తయిన వెంటనే సరఫరాను పునరుద్ధరిస్తామని, గ్రామస్తులు మరియు విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి అధికారులకు సహకరించాలని వారు కోరారు.

# కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ ప్రారంభం

కాటారం, మార్చి 30, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం ఉదయం స్థానిక వైద్యాధికారిణి డాక్టర్ ఎం. మోనిక ఆధ్వర్యంలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ పంతకాని సడవలి అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సడవలి మాట్లాడుతూ.. 15 ఏళ్లలోపు బాలికలందరికీ గర్భాశయ క్యాన్సర్ నివారణకు ఈ వ్యాక్సిన్ ఎంతో అవసరమని, తల్లిదండ్రులు బాధ్యతగా తమ పిల్లలకు ఈ టీకా వేయించాలని కోరారు. ముఖ్యంగా 07/03/2011 నుండి 08/03/2012 మధ్య జన్మించిన బాలికలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పంతకాని



తిరుమల సమ్మయ్య సందర్శించి ఆరోగ్య సిబ్బందిని అభినందించారు.

**వైద్యాధికారిణి డాక్టర్ మోనిక సూచనలు**

ఈ వ్యాక్సిన్ వల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ (దుష్ప్రభావాలు) ఉండవని, అపోహాలు వీడాలన్నారు. ప్రతిరోజూ (సెలవు దినాలు మినహా) ఉదయం 9:00 నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు పీహెచ్‌సీలో వ్యాక్సిన్ అందుబాటులో ఉంటుందన్నారు. టీకా వేయించుకునే సమయంలో బాలికతో పాటు తల్లి లేదా తండ్రి తప్పనిసరిగా ఉండాలన్నారు. వ్యాక్సినేషన్ కోసం వచ్చే వారు ఆధార్ కార్డు మరియు మొబైల్ ఫోన్ వెంట తీసుకురావాలన్నారు. బాలికలు తప్పనిసరిగా టిఫిన్ లేదా భోజనం చేసిన తర్వాతే టీకా తీసుకోవాలని సూచించారు. ఏవైనా సందేహాలు ఉంటే నేరుగా తనను సంప్రదించవచ్చని డాక్టర్ మోనిక తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొండగొర్ల బానయ్య, వార్డు మెంబర్ కొండ రాము, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నిర్మల, హెల్త్ సూపర్వైజర్లు పద్మావతి, సరళ, ఐసీటీసీ కౌన్సిలర్ గాదె రమేష్, జిల్లా ఎపిడెమిక్ టీం సభ్యులు కాపర్తి రాజు, హెల్త్ అసిస్టెంట్ టి. సమ్మయ్య, మహిళా హెల్త్ అసిస్టెంట్లు మనోరమ, సుజాత, రజిత, శ్యామల, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది ఎన్. రాజు, ఇమ్మానియేల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాజెక్టు పనులు పూర్తి చేయక పంటలు ఎండబెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

-బీఆర్ఎస్‌కు పేరు వస్తుందనే పెండింగ్‌లో పనులు..
-నేల రోజుల్లో పనులు పూర్తి
చేయకపోతే రైతుల తిరుగుబాటు తప్పదు

## -మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి



**నల్లబెల్లి, మార్చి 30, ప్రభాతవార్త**

రామప్ప రంగాయి చెరువు పాకాల ప్రాజెక్ట్‌లో భాగమైన కాలువల నిర్మాణ పనులను పూర్తి చేయకుండా కాంగ్రెస్ రైతులను ఇబ్బందులు పెడుతుందని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నేత పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. నల్లబెల్లి మండలం రుద్రగూడెంలో రంగయ్య చెరువు కాలువల పనులు పూర్తి చేసి పంటలకు నీళ్లు ఇవ్వాలని రైతులు నిరసన తెలిపారు. రుద్రగూడెం రంగయ్య చెరువు కాలువ వద్ద రోడ్డుపై బైఠాయించి రైతులు నిరసన తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో పెద్ది మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వం లో గోదావరి జలాలను నర్సంపేట నియోజక వర్గానికి తరలించే క్రమంలో 3.5 టీఎంసీ నీళ్లను రంగాయి చెరువుకు తరలించే పనులు విజయవంతంగా పూర్తి చేసామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పటై 2ఏండ్లు పూర్తి ఐనా నేటికీ కాలువల నిర్మాణం పనులు పూర్తి చేయలేదన్నారు. గోదావరి జిల్లాలు రంగాయ చెరువులో అందుబాటులో ఉన్న కాలువల పనులు పూర్తిగా గత రెండు సంవత్సరాలుగా పంటలు ఎండిపోతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం చోద్యం చూస్తుందన్నారు. సుమారు 87 పనులు పూర్తయిన మిగిలిన పనులను పూర్తి చేయకుండా రైతుల పంటలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎండబెడుతుందన్నారు. నర్సంపేట రైతాంగం బంగారు పంటలు పండించాలని గోదావరి జలాలను నర్సంపేటకు తీసుకురావడం జరిగిందన్నారు. తలాపుల నీళ్ల ఉన్నా చిన్న చిన్న పనులు పూర్తి చేయగా రైతుల పంటలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎండబెడుతుందన్నారు. బిఆర్ఎస్ హయంలో పూర్తయిన ప్రాజెక్టును అక్కడక్కడ మిగిలిపోయిన పనులను రెండేళ్లుగా పూర్తి చేయకుండా రైతులను కాంగ్రెస్ మోసం చేస్తుందన్నారు. నర్సంపేట, నల్లబెల్లి, దుగ్గొండి మండలాల 68 గ్రామాల రైతుల పంటలకు సాగు నీటిని అందించే రంగయ్య చెరువు ప్రాజెక్ట్ ను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నాదన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంజిల్లాకు అనేక సార్లు వచ్చిన ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి రంగయ్య చెరువు ప్రాజెక్టు పై ఒక్కసారి కూడా అధికారులతో సమీక్ష చేయలేదన్నారు. 32 వేల 500 ఎకరాలకు సాగు నీరు ఇచ్చే ఈ ప్రాజెక్టు కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడూ నేను శాసన సభ్యుడిగా అద్భుతమైనటువంటి ప్రాజెక్టుగా తీర్చిదిద్దన్నారు. రీ డిజైన్ చేసి ఒక్క ఎకరం ముంపు లేకుండా, ప్రతి చెరువు కుంట ప్రత్యేక సర్వే నిర్వహించి , అనేక అనుమతులు తీసుకువచ్చి, లెఫ్ట్ కెనాల్, రైట్ కెనాల్ లింక్ మెయిన్ కెనాల్, ద్వారా 32వేల 500 ఎకరాల పంటకు నీళ్ళు ఇచ్చే ప్రాజెక్ట్ గా రూపొందించామని87శాతం పనులను పూర్తి చేసామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 28 నెలలు గడిచిన ఒక్క శాతం పనులు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టలేదన్నారు. ఒక్కనాడు కూడా సమీక్ష చేయలేదు, కొత్తగా నిధులు రావాల్సిన అవసరం లేదు, నిధులు మెగా ఏజెన్సీ టెండర్ ద్వారా 40 కోట్ల రూపాయలు నిల్వ ఉన్నాయి, ఆ నిల్వ ఉన్న నిధులు ఖర్చుపెట్టండన్నారు. దొంతి మాధవరెడ్డి కాంట్రాక్టర్ కాబట్టి ఎప్పుడూ ఊర్లు ముంచుదామ, వేల ఎకరాల పంటను ముంచుదామా, అమాయకు గిరిజన భూములలో ప్రాజెక్టు కట్టి, పెద్ద ఎత్తున కోట్ల రూపాయలు సంపాదించుకోవాలని ఆశ మాత్రమే ఉన్నదన్నారు. కాలువల పనుల నిర్మాణం గురించి, మరమ్మతుల గురించి ఎన్నడు ఆలోచించలేద్నారు. నిర్మాణమైన కాలువల నుండి గోదావరి జలాలు ప్రతి ఎకరానికి పోయే విధానంగా పంట కాలువలు, చిన్న కాలువలు, తవ్వించడానికి ఇంకా 40 కోట్ల రూపాయలు నిధులు నిల్వ ఉన్నాయాన్నారు. 40 కోట్ల రూపాయలు వెంటనే ఖర్చు చేయాలి, అధికారులతో వెంటనే సమీక్ష నిర్వహించాలన్నారు. ఎండాకాలం సీజన్ పూర్తయ్యే వరకు పంట కాలువలను పూర్తి చేసి రెండో పంటకు నిరందించాలన్నారు. లేనిపక్షంలో రైతులు ఎమ్మెల్యేను గ్రామాల్లో తిరగనివ్వరని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్‌లు, నియోజకవర్గ కోఆర్డినేటర్ మండల పార్టీ అధ్యక్షులు, మండల ఎన్నికల కన్వీనర్, మాజీ ఎంపీపీలు, మాజీ జడ్పిటిసిలు, నియోజకవర్గ నాయకులు, మండల పార్టీ నాయకులు, క్లస్టర్ బాధ్యులు, వైస్ ఎంపీపీ, అనుబంధ సంఘాల నాయకులు, మాజీ సర్పంచులు, ఎంపిటీసీలు సర్పంచులు, ఉపసర్పంచ్ లు, పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలను అడుగుతే అరెస్టులు చేయడం సిగ్గుమాలిన చర్య



**నల్లబెల్లి, మార్చి 30, ప్రభాతవార్త**

ఉద్యమకారులకు పింఛన్ సౌకర్యం ఏర్పాటు చేస్తానని నమ్మబలికి నాడు ఓట్లు దండుకొని నేడు పోలీసు అరెస్టులు చేయడం సిగ్గుమాలిన చర్య అని తెలంగాణ ఉద్యమకారుడు బిజెపి పార్టీ జిల్లా కార్యదర్శి తడక అశోక్ గౌడ్ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో రేవంత్ రెడ్డి ఏకే 47 రైఫిల్ పెట్టుకొని ఉద్యమకారులను అణచివేసే ప్రయత్నం చేసినాడు. అని అలాంటి రేవంత్ రెడ్డి దొడ్డిదారిన గెలవడం కొరకు ఉద్యమకారులను పావులుగా వాడుకొని గద్దెనెక్కినాడని విమర్శించారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అరెస్టులు కాకుండా ఉద్యమకారుల కోసం తగిన గుర్తింపుని ఇవ్వాలని లేనిచో ప్రభుత్వాన్ని ఉద్యమకారులు బొంద పెట్టే సమయం ఆసన్నమైందని ఆయన అన్నారు. అసలే తెలంగాణ ఉద్యమంలో నిరంత నిరంతర పోరాటాలు చేసి రోగాల బారినపడి కుటుంబాలను వెళ్ళదీయలేక కాలం వెళ్లదీస్తున్న తెలంగాణ ఉద్యమకారులను నక్సలైట్ల వలె అరెస్టు చేయడం తగదన్నారు. ఉద్యమకారులు దేశద్రోహులు కారని ఇచ్చిన హామీలనే ప్రశ్నిస్తున్నందుకు ఇలా చేయడం మానుకోవాలని హితవు పలికారు. ప్రజాస్వామ్యవాదులు ప్రజలు ఉద్యమకారుల పక్షాన నిలిచి ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని డిమాండ్ చేశారు.

# సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



**నల్లబెల్లి, మార్చి 30, ప్రభాతవార్త**

మండలంలోని అర్షనపల్లి, ధర్మారావుపల్లి గ్రామంలో ఎమ్మెల్యే దొంతి సహకారంతో నల్లబెల్లి మండల అధ్యక్షులు చిట్యాల తిరుపతిరెడ్డి సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్లు వైనాల అశోక్, ఇఫ్తార్ శేఖర్ గౌడ్, మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ చరణ్ సింగ్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బౌసింగ్, బీసీ సెల్ మండల అధ్యక్షులు కుసుంబ రఘుపతి, సర్పంచులు సిద్ధ సంతోష్, ముస్కు పోషలు, పొదిల వసంత, శోభన్, మండల కార్యదర్శి జెట్టి రామ్మూర్తి, నాయకులు ఇంద్ర రెడ్డి, డాగాల కృష్ణ, విఎఫ్ జి అధ్యక్షులు శ్రీనివాస్, మనోహర్, పోగుల కుమారస్వామి, దూలపల్లి రవీందర్రావు, తిప్పని లింగమూర్తి, రంగాపురం అధ్యక్షులు రమేష్, రాకేష్, శ్రీను, రాజయ్య, రవి, రాజు, కుమారస్వామి, శివకుమార్, రవీందర్, సారయ్య, రాజ పోశాలు, రాము, మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏకలవ్య సంఘం బాధ్యుల పరామర్శ

**చెన్నారావుపేట, మార్చి 30, ప్రభాతవార్త**



మండల కేంద్రం చెన్నారావుపేటలో బాధిత కుటుంబాన్ని ఏకలవ్య సంఘం బాధ్యులు పరామర్శించారు. గ్రామానికి చెందిన పల్లకొండ సారమ్మ ఆదివారం రాత్రి మృతిచెందింది. ఈ మేరకు విషయం తెలుసుకున్న ఏకలవ్య సంఘం బాధ్యులు అక్కడికి చేరుకొని ఆమె మృతదేహంపై పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే తమ వంతు సహాయంగా వారి కుటుంబానికి రూ.3వేలు అందించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పులుచేరు జంపయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి రాయపూరి శ్రీను, మండల ప్రధాన కార్యదర్శి పల్లకొండ తిరుపతి, సభ్యులు పులుచేరు సమ్మయ్య, రాజేందర్, పల్లకొండ పోశాలు, రాయపురి సమ్మయ్య, కిరణ్, మల్లయ్య, రాయపూరి రాజేందర్, పల్లకొండ సారయ్య, సదయ్య ఉన్నారు.

# లింగాపురంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**చెన్నారావుపేట, మార్చి 30, ప్రభాతవార్త**

మండలంలోని లింగాపురం గ్రామంలో సోమవారం సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో మంజూరి అయిన రోడ్డు నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ పురం అనిత రాంబాబు కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ సర్పంచ్ తప్పెట రమేష్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే సహకారంతో గ్రామాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. గ్రామంలో మౌళిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చిక కుమారస్వామి, మాజీ సర్పంచ్ మాందాటి కుమారస్వామి, అజ్మీర నంధ్య, గుగులోతు భద్రు, ముదిగొండ బాబు, తాళ్లపెల్లి రేణుక స్వామి, రాజుపాటి ఉమ, తొర్రి రాజు, పంచాయతీ కార్యదర్శి అనిత, ఎస్సీ సెల్ మండల కమిటీ అధ్యక్షులు పల్లాటి రమేష్, రాంమూర్తి, చంద్రమౌళి తదితరులు ఉన్నారు.

# డీసీఎం వ్యాను డీ ఒకరి దుర్మరణం

**చెన్నారావుపేట, మార్చి 30, ప్రభాతవార్త**



డీసీఎం వ్యాను డీకొనడంతో ఓ వ్యక్తి దుర్మరణం చెందిన సంఘటన సోమవారం రాత్రి నెలకొంది. పోలీసుల కథనం మేరకు నర్సంపేట నెక్కొండ ప్రధాన రహదారిపై గుర్తు తెలియని వ్యక్తి(54) సైకిల్‌పై నర్సంపేటకు వెళుతున్నాడన్నారు. అదే క్రమంలో నర్సంపేట నుండి చెన్నారావుపేటకు వసున్న డీసీఎం డీకొట్టిందన్నారు. ఈ ప్రమాదంలో సైకిల్ ఉన్న వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందాడన్నారు. మృతున్ని గుర్తుపట్టేందుకు ఎలాంటి ఆదారాలు లేవన్నారు. పంచ, టీషర్ట్ కలిగి కూలి పనికి వెళ్లే వ్యక్తిలాగా ఉన్నాడన్నారు. కాగా విషయం తెలుసుకున్న ఎస్ఐ రాజేష్‌రెడ్డి ఘటన స్థలానికి చేరుకొని వివరాలపై ఆరా తీస్తున్నారు. ప్రమాదానికి కారణమైన డీసీఎంను అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. మృతదేహాన్ని నర్సంపేటలోని పోస్టుమార్టంలో భద్రపరచడం జరిగిందన్నారు. ఎవరికైనా వివరాలు తెలిస్తే 8712685237 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు.

# ఉచిత కంటివైద్యశిబిరం

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

జనగామలో పోలీసులు ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. సోమవారం అరైవ్.. అలైవ్ కార్యక్రమంలో శ్రీ సరోజిని కంటి హాస్పటల్ వారి ఆధ్వర్యంలో పోలీసులు ఆటోడ్రైవర్లకు ఉచిత కంటివైద్యశిబిరం నిర్వహించారు. డీసీపీ బి.రాజమహేంద్రనాయక్ ఏసీపీ పండరి చేతన్ నితిన్ ఐపీఎస్‌తో కలిసి హాజరై శిబిరాన్ని ప్రారంభించగా, శ్రీ సరోజిని కంటి హాస్పటల్ వైద్యులు సృజన్‌కుమార్ ఆటోడ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు, అద్దాలు అందచేశారు. అనంతరం డీసీపీ బి.రాజమహేంద్రనాయక్ మాట్లాడుతూ ఆటోడ్రైవర్లు ఎప్పటికప్పుడు కూడా కంటి పరీక్షలను చేయించుకోవాలని, వైద్యుల సూచనల మేరకు కంటి అద్దాలు పెట్టుకోవడంతోపాటు వారి సూచనలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. అదేవిధంగా ద్విచక్ర వాహనదారులు కూడా తప్పనిసరిగా ప్రయాణంలో హెల్మెట్‌ను ధరించాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్‌చ్ఓ సత్యనారాయణరెడ్డి, ఎస్ఐలు భరత్, చెన్నకేశవులు, పోలీసు సిబ్బంది, ఆటోడ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా పశువులు తరలిస్తున్న వ్యాన్ పట్టివేత.


**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాతవార్త**



అధికారుల ఉత్తర్వుల మేరకు, సోమవారం ఉదయం జంగాలపల్లి పరిసర ప్రాంతాలలో వాహన తనిఖీలు నిర్వహించి నట్లు ములుగు ఎస్సై ఉపేందర్ ప్రకటనలో తెలిపారు. జంగాల పల్లి రహదారి సమీపంలో పశువుల అక్రమ రవాణా చేస్తుండగా టి ఎస్ 36 టి 5700 గల వాహనం లో మొత్తం ఆరు పశువులు ఒక ఆవు, 5ఎద్దులను నిర్బంధించి తరలిస్తుండగా జంగాలపల్లి క్రాస్ వద్ద పట్టుకోవడం జరిగిందన్నారు. వెంటనే పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి , అట్టి వాహనంలోని పశువులను గోశాలకు తరలించినట్లు తెలిపారు. అట్టి వాహనం యజమాని పై, పశువులను తరలిస్తున్న వ్యక్తి పై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేకంగా పశువుల అక్రమ రవాణా చేసినట్లయితే చట్ట ప్రకారం ఆ వ్యక్తుల పట్ల కఠినంగా వ్యవహరించడం జరుగుతుంది అని హెచ్చరించారు.

# ఇండ్ల గణన సమర్థంగా నిర్వహించాలి

## అధికారులకు డైరెక్టర్ భారతి హోళీకేరి దిశానిర్దేశం





**ములుగు జిల్లా ప్రభాత వార్త,** జనగణన2027 తొలి విడతలో భాగంగా చేపట్ట నున్న ఇండ్ల గణన ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని జనగణన సంచాలకులు భారతి హోళీకేరి సూచించారు. సోమవారం హైదరా బాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా జనగణన అధికారు లతో నిర్వ హించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జనగణన, ఇండ్ల గణన, మ్యాప్ తయారీ, ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల నియామకంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇండ్ల గణనను సక్రమంగా నిర్వ హించేందుకు అధికారులందరూ పూర్తి అవగాహనతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి గణన చేపట్టాలని తెలిపారు. దేశంలో తొలిసారిగా జనగణనను పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. మే 11 నుంచి జూన్ 9 వరకు ఇండ్ల గణన కార్యక్రమం కొనసాగుతుందని, ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలను సమగ్రంగా నమోదు చేయాలని పేర్కొన్నారు. సన్నాహక చర్యలను ముందుగానే పూర్తి చేయాలని, యాప్ నిర్వహణలో సాంకేతిక సమస్యలు తలెత్తినా వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. గణన ప్రక్రియ నిరాటంకంగా కొనసాగేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. మండలాల వారీగా ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల నియామకం చేపట్టాలని, ప్రతి 300 ఇళ్లకు లేదా 750-800 జనాభాకు ఒక ఎన్యుమరేటర్‌ను నియమించాలని తెలిపారు. హౌస్ లిస్టింగ్ బ్లాకులను సిద్ధం చేసి క్షేత్రస్థాయిలో సమర్థ వంతంగా విధులు నిర్వహించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. మాట్లాడుతూ జిల్లాలో జనగణన2027 తొలి విడత ఇండ్ల గణన కార్యక్రమాన్ని సమన్వయంతో విజయవంతంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, సూపరిండెంట్ మంజుల, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

# జిల్లా పోలీసులకు రివార్డులు జారీ

## జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్ ఐపీఎస్.



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాతవార్త** మేడారం జాతర 2026 సందర్భంగా ముందస్తు జాతర మొదలుకొని జాతర పూర్తి అయ్యేవరకు జాతర ఆద్యంతం విధులు నిర్వహించిన ములుగు జిల్లా పోలీసులకు ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్ ఐపీఎస్ రివార్డులు మంజూరు చేశారు. కానిస్టేబుల్ నుండి ఏఎస్ఐ స్థాయి (632) అధికారులకు క్యాష్ రివార్డును, ఎస్సై /ఆర్ఎస్ఐ స్థాయి (49)అధి కారులకు జి ఎస్ ఇ రివార్డులను మంజూరు చేసి, ఇన్స్పెక్టర్ ఆ పై స్థాయి అధికారులకు(16మంది) ఎమ్ ఎస్ ఇ రివార్డ్ కోసం రివార్డ్ ప్రతిపాదనలు పంపించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అతి పెద్ద జాతరకు బందోబస్తు విధులు నిర్వహించిన జిల్లా పోలీసులకు రివార్డులు ఇవ్వడం సమంజసమని, ఈ రివార్డులు వారి శ్రమకు తగ్గిన ప్రతిఫలం అని, ఇట్టి రివార్డులు జిల్లా పోలీసులలో నూతన ఉత్తేజాన్ని నింపుతాయని అన్నారు. ఇట్టి రివార్డుల విషయం తెలియగానే జిల్లా పోలీస్ యంత్రాంగం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# పాత్రపురంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు.

## ముఖ్యఅతిథిగా సయ్యద్ హుస్సేన్.





**వెంకటాపురం, మార్చి 30 ప్రభాతవార్త,** మొదటి దశలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తవుతున్న నేపథ్యంలో వెంకటాపురం మండలం పాత్రపురంలో గృహప్రవేశ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ హుసేన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పాత్రపురం ఉపసర్పంచ్ కొప్పుల వెంకటేశ్వర్ల ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశాన్ని సయ్యద్ హుసేన్ సతీ సమేతంగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం గృహప్రవేశం చేసిన దంపతులకు హుసేన్, ఆయన సతీమణి ముంతాజ్ చేతుల మీదుగా నూతన వస్త్రాలను బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదలకు స్థిర నివాసం కల్పించడం కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని తెలిపారు. పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిడెం మోహన్‌రావు, పాత్రపురం సర్పంచ్ బొగ్గుల పుష్ప, శ్రీరాములు రమేష్, గుండమల్ల కిరణ్, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలకు వెంటనే పరిష్కారం.

## జిల్లా కలెక్టర్ ఆదేశం.

## జిల్లాలో ప్రజావాణిలో 96 ఫిర్యాదులు.



**ములుగు జిల్లా ప్రభాతవార్త, మార్చి 30.** ప్రజల సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి-గిరివాణి గిరిజన దర్బార్‌లో కలెక్టర్ స్వయంగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. భూ సమస్యలు 32, ఇందిరమ్మ ఇళ్ల 9, పెన్షన్లు 32, ఉపాధి 1, ఇతర 22 ఇలా మొత్తం 96 ఫిర్యాదులు అందాయి. వచ్చిన అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా తక్షణమే పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయడంతో పాటు బిల్లుల చెల్లింపుల్లో ఆలస్యం చేయవద్దని తెలిపారు. ఎల్పీజీ గ్యాస్, పెట్రోల్, డీజిల్ అక్రమ నిల్వలను అరికట్టేందుకు తనిఖీలు చేపట్టాలని, కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్‌రావు, ఆర్డీఓ వెంకటేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జియో కోఆర్డినేషన్‌తో భూహద్దులు నిర్ణయించాలి

## కలెక్టర్ దివాకర్ టి.ఎస్. ఆదేశం.



**మల్లంపల్లి,ప్రభాత వార్త,** మల్లంపల్లి మండలం రామచంద్రపూర్ గ్రామంలో రీ సర్వే చేపడుతున్న భూములకు జియో కోఆర్డినేషన్ ద్వారా ఖచ్చితమైన హద్దులు నిర్ణయించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు. సోమవారం రామచంద్రపూర్ రైతు వేదికలో సర్వేయర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ 10580 ఎకరాల భూమిని క్షుణ్ణంగా సర్వే చేసి, ప్రతి రైతు భూమికి స్పష్టమైన హద్దులు నిర్ణ యించాలని తెలిపారు. సర్వే సమయంలో రైతులతో సమన్వయం చేసుకుని ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ వెంకటేష్, తహసీల్దార్ విజయ భాస్కర్, సర్వే ఏడి కుసుమకుమారి, డిప్యూటీ ఇన్స్పెక్టర్ సతీష్ చంద్ర, ఆర్ఐ విజేందర్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామసభలు సమర్థంగా నిర్వహించాలి

## అధికారులు ఆదేశించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

## ఏప్రిల్ 2న అన్ని గ్రామాల్లో సమావేశాలు.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు గ్రామసభలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 2న అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతు భరోసా, రైతు బీమా, రుణమాఫీ తదితర పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. లబ్ధిదారుల జాబితాలను పారదర్శకంగా ప్రదర్శించాలని, గ్రామసభలకు సంబంధిత శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా మౌలిక వసతులు కల్పించడంతో పాటు దరఖాస్తుల స్వీకరణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్‌రావు, ఆర్డీఓ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ సరఫరాపై అపోహలు వద్దు

## కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు.

## జిల్లా కలెక్టర్ హెచ్చరిక.



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త, మార్చి 30.** జిల్లాలో గ్యాస్ సరఫరాపై ప్రజలు ఎలాంటి అపోహలు పడవద్దని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. స్పష్టం చేశారు. సరిపడా ఎల్పీజీ గ్యాస్ నిల్వలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. సోమవారం ములుగు లిటిల్ ఫ్లవర్ స్కూల్ సమీపంలోని హెచ్‌పి గ్యాస్ గోదాంను ఆయన తనిఖీ చేశారు. గోదాంలోని సిలిండర్ల నిల్వలను పరిశీలించి, స్టాక్ వివరాలను రిజిస్టర్లలో క్రమం తప్పకుండా నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. గ్యాస్ సరఫరాలో అక్రమాలు, అధిక రుసుములు వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్యాస్ కొరతపై వస్తున్న పుకార్లను నమ్మవద్దని, సరఫరా నిరంతరం పర్యవేక్షణలో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై అధికారి సయ్యద్ షా ఫైసల్ హుస్సేని, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రజాసేవలో పోలీస్ శాఖ ముందడుగు

ప్రజల భద్రత కోసం పోలీసుల ప్రత్యేక చొరవ

పసర లో భారీ స్థాయిలో ఉచిత కంటి పరీక్ష వైద్య శిబిరం.

**500 మందికి సేవలు 300 మందికి కళ్ల అద్దాలు పంపిణీ**

ములుగు డీఎస్పీ కిషోర్



**గోవిందరావుపేట ప్రభాతవార్త** ములుగు జిల్లా, పసర లో సోమవారం. రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించే లక్ష్యంతో నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ ప్రోగ్రామ్లో భాగంగా పసరలో ఉచిత కంటి చూపు వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు. ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ కేకన్ ఆదేశాల మేరకు, డీఎస్పీ కిషోర్ సూచనలతో, సీ.ఐ. దయాకర్ పర్యవేక్షణలో పసర ఎస్.ఐ. తాజుద్దీన్ ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వహించారు. పసర 163 వ జాతీయ రహదారి ప్రక్కన ఉన్న ఎస్.ఎస్. గార్డెన్స్‌లో నిర్వహించిన ఈ కార్య క్రమానికి శరత్ మాక్సి విజన్ సూపర్ స్పెషాలిటీ కంటి హాస్పిటల్ వరంగల్ వైద్య నిపుణుల బృందం సహకారం తో. ఈ శిబిరంలో సుమారు 560 మంది డ్రైవర్లు, వాహన యజమానులు, యువత, వృద్ధులు, గ్రామస్తు లు పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. వైద్యులు నిర్వహించిన పరీక్షల అనంతరం 300 మందికి ఉచితంగా కళ్ల అద్దాలు పంపిణీ చేయడం జరిగింది. మరో 200 మంది రోగులను ప్రత్యేక వైద్య పరీక్షలు మరియు శస్త్రచికిత్సల కోసం ఉన్నత ఆసుపత్రులకు రిఫర్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ములుగు డి.ఎస్.పి కిషోర్, వచ్చేశారు. డి. ఎస్. పి. పసర సిఐ దయాకర్, ఎస్. ఐ. తాజుద్దీన్ లు మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో కంటి చూపు, కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ముఖ్యంగా డ్రైవర్లు కంటి ఆరోగ్యంపై నిరంతరం శ్రద్ధ వహించాలని సూచించారు. సరైన చూపు లేకపోవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ఆయన హెచ్చరించారు. శిబిరం నిర్వహణలో పోలీస్ సిబ్బంది, వైద్య బృందం సమన్వయంతో సేవలు అందించగా, ప్రజలు పెద్ద ఎత్తున స్పందించడం విశేషం. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంతో పాటు రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడంలో కీలకంగా నిలిచింది. కంటి వైద్య పరీక్ష శిబిరానికి హాజరైన వారికి భోజన సదుపాయం కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ కిషోర్. సి ఐ. దయాకర్. ఎస్. ఐ.లు తాజుద్దీన్. కమలాకర్. జగదీష్. పస్రా నార్లాపూర్ తాడు వాయి పి.ఎస్. ట్రైనీ ఎస్.ఐ. ఆంజనేయులు. సతీష్.శరత్. సిబ్బంది. స్థానిక సర్పంచ్ ఉప సర్పంచ్. 16 గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచ్లు, వైద్యులు కల్పన . శ్రీజ. వైద్య సిబ్బంది. పోలీస్ సిబ్బంది డ్రైవర్ లు వాహన యజమానులు వృద్ధులు యువత గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఏటూర్‌నాగారం వార్త

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డ్రైవర్లకు ఉచిత వైద్య శిబిరం

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::



తెలంగాణ రాష్ట్ర (పోలీస్) డీజీపీ ఆధ్వర్యంలో "డ్రైవర్లకు ఉచిత వైద్య శిబిరం" తలపెట్టినటువంటి కార్య క్రమంలో భాగంగా రేపు ములుగు సర్కిల్ పరిధిలోనీ ములుగు, వెంకటా పూర్ (రామప్ప) పోలీస్ స్టేషన్ మండలాల లోనీ ఉన్నటువంటి వాహన దారులు, డ్రైవర్ లు అందరూ కూడా వైద్య పరీక్షలకు హాజరుకావాలని ఎస్సై చల్ల రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:30 గంటలకి ఇంచర్ల వద్ద ఉన్నటువంటి ఎమ్మార్ ఫంక్షన్ హాల్ లో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్టు ఎస్సై పేర్కొన్నారు. కావున వాహనదారులు ఆటో యూనియన్, లారీ యూనియన్, ట్రాక్టర్ అసోసియేషన్, మొదలైనటు వంటి అన్ని వాహనాలు నడిపేటటువంటి డ్రైవర్లు ఎవరైతే ఉన్నారో పోలీస్ శాఖ చేస్తున్నటువంటి విన్నపాన్ని మన్నించి ఉదయం 10 గంటలకి ఎమ్మార్ ఫంక్షన్ హాల్ వద్దకి రావాలని ఎస్సై కోరారు. ఇట్టి వైద్య శిబిరంలో ములుగు, మరియు హనుమకొండలో ఉన్నటువంటి అత్యుత్తమ డాక్టర్ల పర్యవేక్షణలో అన్ని వైద్య పరీక్షలు నిర్వహించి సరైన విధంగా ట్రీట్ చేసి ఉచితంగా మందులు మందులు పంపిణీ చేస్తారని, ఇతరత్రా సౌకర్యాలు కల్పిస్తారని ఎస్ఐ తెలిపారు. కావున రెండు మండలాలకు సంబంధించిన డ్రైవర్ మిత్రులందరూ కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై చల్ల రాజు కోరారు.

# రహదారిపై బైఠాయించిన ఆశా వర్కర్లు

ఆశా వర్కర్ల కనీస వేతన హామీ ప్రభుత్వంవెంటనే అమలు చేయాలి

సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కొప్పుల రఘుపతి రావు



**ప్రభాతవార్త ఏటూర్ నాగారం మార్చి 30** ఆశ వర్కర్ల రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగా సీఐటీయూ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని వై జంక్షన్ వద్ద మంగపేట, కన్నాయిగూడెం, వాజేడు, వెంకటాపురం, ఏటూరునాగారం మండలాల ఆశా వర్కర్లు రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు దీంతో పోలీసులు జోక్యం చేసుకొని నిరసన కార్యక్రమం విరమించుకునేందుకు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కొప్పుల రఘుపతిరావు మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభ్నుత్వ ఆశా కార్యకర్తలకు 18,000 వేల వేతనం ఇస్తాం అని హామీ ఇచ్చి అధికారం లోకి వచ్చాక విస్మరించారని మండిపడ్డారు. ఆశా వర్కర్ల కనీస వేతన హామీని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీ అమలు చేయాలనీ చలో హైదరాబాద్ పిలుపు నిస్తే అక్రమ అరెస్టు లు చేయించ్చిందని ప్రభుత్వం మహిళలు అని కూడా చూడకుండా ఇండ్లల్లో చొరబడి అరెస్టులు చేయించారాని, శాంతి యుతం గా ఆందోళన చేస్తున్న ఆశా వర్కర్లను అక్రమ అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్ లో నిర్బందించారాని మహిళల పట్ల ఇంత కర్కషంగా రేవంత్ సర్కార్ వ్యవహరించటం అమానుషం అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ మరియు పోలీసుల దుశ్చర్యలకు ఈరోజు రాష్ట్ర వ్యాపితం గా ఆశా కార్యకర్తలు జాతీయ రహదారి పై నిరసన కార్యక్రమం చేపట్టారని అన్నారు . వెంటనే ప్రభుత్వం స్పందించి ఇచ్చిన హామీ ప్రకారం 18000 వేల వేతనం కోసం అసెంబ్లీ లో తీర్మానం చేసి అమలు చేయాలనీ, పని భారం తగ్గించాలని అన్నారు .కార్మికుల పై స్కిం వర్కర్ల పై ప్రభుత్వ తీరు మారకపోతే సమ్మెకు పోవాల్సి వస్తుందని దానికి ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని అన్నారు, ఈ కార్యక్రమం లో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎండీ దావుద్ , సీఐటీయూ నాయకులు కట్ల నరసింహాచరి, మడే రవి, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మడే శ్రావ్య ఆశా కార్యకర్తలు బోగ్గం సరిత. రాజ్యలక్ష్మి. సిహెచ్ నాగమణి. కే రజిత.యస్ స్వరూప. చంద్రవాని. దేవి. కుమారి లతో పాటు 200 మంది ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలీసుల ఆధ్వర్యంలో డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షల వైద్య శిబిరం

ప్రమాదాల నివారణలో కంటిచూపు ముఖ్యం

సిఐ శ్రీనివాస్



**ప్రభాతవార్త ఏటూరునాగారం. మార్చి 30** స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని వై జంక్షన్ వద్ద సోమవారం జిల్లా ఎస్పీ సూచన మేరకు సీఐ అనుముల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రజా పాలనలో భాగంగా ఆటో డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షల వైద్య శిబిరం నిర్వహించారు ఈ సందర్భంగా సిఐ అనుముల శ్రీనివాస్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణలో కంటిచూపు ఎంతో ముఖ్యమని ,40 సంవత్సరాలు దాటిన వారు వాహనాలు నడిపేటప్పుడు కంటి చూపు చాలా ముఖ్యమని ,దూరం చూపు గాని దగ్గర చూపు గాని ఉన్నప్పుడు కళ్లద్దాలు ఎంతో ముఖ్యమని, డ్రైవర్ వాహనం నడిపేటప్పుడు కంటి చూపుతో ఇబ్బంది పడుతున్న వేళ ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అందుకే ముందు జాగ్రత్తగా కంటి పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలు అందజేయడం జరుగుతుందని , దీంతో ప్రమాదాలు నివారించవచ్చని అన్నారు. రాహుల్ ఐ ఫౌండేషన్ ద్వారా ఎస్ఐ బి. మహేష్ ఆధ్వర్యంలో దాదాపు 100 మందికి కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు,. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని సెల్ ఫోన్లు ఉపయోగించవద్దని, డ్రైవింగ్ చేసేటప్పుడు సీట్ బెల్ట్ తప్పనిసరిగా వాడాలని సూచించారు ఈ కార్యక్రమంలో కంటి వైద్య నిపుణులు రాహుల్, సాయిబాబా దేవాలయ కమిటీ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్ యువకులు డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# జియో కోఆర్డినేషన్లతో హద్దులు నిర్ణయించాలి

జిల్లా కలెక్టర్ దివాకర.



**మల్లంపల్లి, ప్రభాతవార్త:** మల్లంపల్లి మండలం రామచంద్రపూర్ గ్రామంలోని భూములకు జియో కోఆర్డినేషన్ తో హద్దులు నిర్ణయించాలని జిల్లా కలెక్టర్ దివాకర్ అన్నారు. సోమవారం మల్లంపల్లి మండలం రామచంద్రపూర్ రైతు వేదికలో జిల్లా కలెక్టర్ దివాకర సర్వేర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రామచంద్రపూర్ గ్రామంలో రీ సర్వే చేపడుతున్న 10580 ఎకరాల భూమిని క్షుణ్ణంగా సర్వే చేయాలని, ప్రతి రైతు భూములను సర్వే నిర్వహించి జియో కోఆర్డినేషన్ ద్వారా హద్దులు నిర్ణయించాలని తెలిపారు. సర్వేయర్లు రైతులతో సమన్వయం చేసుకుంటూ ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా సర్వే పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వెంకటేష్, తాసిల్దార్ విజయభాస్కర్ , సర్వే ఏడి కుసుమ కుమారి, డిప్యూటీ ఇన్స్పెక్టర్ సతీష్ చంద్ర,ఆర్ ఐ విజేందర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు



# మంచినీళ్లపల్లిలో తాగునీటి కోసం కొత్త బోర్ ప్రారంభించిన సర్పంచ్ ల్యాద శ్యాం రావు.



**మల్లంపల్లి ప్రభాతవార్త:** మల్లంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని మంచినీళ్లపల్లిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు సర్పంచ్ ల్యాద శ్యాం రావు గ్రామ చురుకుగా స్పందించి కొత్త బోరు వేయించి మోటర్ బిగించే కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామ ప్రజలకు నిరంతరంగా స్వచ్ఛమైన మంచినీరు అందించాలనే ఉద్దేశంతో ఈ చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లంపల్లి సర్పంచ్ ల్యాద శ్యాం రావుతో పాటు ఉపసర్పంచ్ అంకం సురేష్, వార్డ్ సభ్యులు పంజాల సప్నసురేష్, కూచిన సురేష్, సారంగ పాణి తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమానికి మద్దతు తెలిపారు. ఈ సంద ర్భంగా గ్రామస్తులు తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్న సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

**భీమదేవరపల్లి/ఎల్కతుర్తి: మార్చి 30 (ప్రభాతవార్త)**

హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి లోని అంబేద్కర్ సర్కిల్ వద్ద యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం కార్యకర్తలు రోడ్డు పై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ పరిస్థితిని ఉద్రిక్తంగా మార్చారు. వెంటనే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని ఆయనను పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఒక గుండా లాగా పాడి కౌశిక్ రెడ్డి వ్యవహరిస్తూ అసెంబ్లీలో మాట్లాడిన తీరు అసెంబ్లీ వ్యవహారాల హుందాతనానికి సిగ్గు చేటుగా ఉందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఇకనైనా పాడి కౌశిక్ రెడ్డి తన ఎమ్మెల్యే పదవికి తగినట్టు వ్యవహరించాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో మండల అబ్జర్వర్ పెద్ది వెంకట్ నారాయణ గౌడ్, అశోక్ ముఖర్జీ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్



సంతాజి, మాజీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి మాజీ సొసైటీ డైరెక్టర్ ముప్పు మహేందర్, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరమల్లు రంజిత్ రెడ్డి ,మాజీ మండల ప్రధాన కార్యదర్శి గూడెల్లి నవీన్ కుమార్, మాజీ యూత్ మండల అధ్యక్షులు హింగె శ్రీకాంత్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జోజి రెడ్డి రావుల రమేష్ ,ముప్పు శ్రీను , మాజీ వార్డ్ మెంబర్స్ వినయ్ గౌడ్ ,అంబాల యువరాజ్ ,కోరే పున్నాం, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## వేలేరు గ్రామపంచాయతీ సిబ్బందికి నూతన డ్రెస్ కోడ్ పంపిణీ



**ధర్మసాగర్ /వేలేరు, మార్చి 30 (ప్రభాతవార్త):**

వేలేరు మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం గ్రామపంచాయతీ సిబ్బందికి నూతన డ్రెస్ కోడ్ బట్టలను గ్రామ సర్పంచ్ మరియు వేలేరు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు బిల్లా యాదగిరి అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బిల్లా యాదగిరి మాట్లాడుతూ, గ్రామపంచాయతీ సిబ్బంది ఒకే విధమైన డ్రెస్ కోడ్‌లో ఉంటే ప్రజలకు సేవలు అందించే సమయంలో గుర్తింపు సులభమవుతుందని, అలాగే కార్యాలయానికి మరింత శ్రద్ధ, క్రమశిక్షణ పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ శ్రీకర్, జీపీ కార్యదర్శి సంపత్ కుమార్, వార్డు సభ్యులు చైతన్య, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఉక్కపోతతో ఉక్కిరి బిక్కిరి

### పెరిగిన కూలర్లు, ఏసీల వినియోగం

**ఆత్మకూరు, ప్రభాతవార్త మార్చి 30**

:వేసవి తీవ్రత రోజురోజుకు పెరుగుతుండడంతో ప్రజలు ఉక్కపోతతో ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. ఉదయం నుంచే ఎండ తీవ్రంగా ఉండటంతో మధ్యాహ్నం సమయంలో బయటకు రావడం కష్టసాధ్యంగా మారుతుంది. రాత్రి వేళల్లో కూడా ఉష్ణోగ్రతలు తగ్గకపోవడంతో ప్రజలు నిద్రలేమితో ఇబ్బందులు పడుతున్నారు. ఇళ్లలో గాలి సరిగా రాకపోవడంతో చిన్నపిల్లలు, వృద్ధులు ఎక్కువగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉక్క పోత ఎక్కువ ఉండటంతో ప్రజలు ఇళ్ల బయట మేడలపై, ఓపెన్ ప్రదేశాల్లో గడుపుతున్నారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో కూలర్లు, ఏసీల వినియోగం గణనీయంగా పెరిగింది. పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో కూడా కూలర్లకు భారీ డిమాండ్ నెలకొంది. గతంలో ఫ్యాన్లతోనే సరిపెట్టుకున్న ప్రజలు ఇప్పుడు కూలర్లు, ఏసీలను కొనుగోలు చేయడానికి ముందుకు వస్తున్నారు. కొత్త మోడళ్లతో పాటు తక్కువ ధరలో లభించే కూలర్లకు ఎక్కువ డిమాండ్ ఉన్నట్లు సమాచారం. దీంతో విద్యుత్ వినియోగం గణనీయంగా పెరిగి, కొన్ని ప్రాంతాల్లో లోడింగ్ సమస్యలు . విద్యుత్ అంతరాయాలు పెరగడంతో ప్రజలు మరింత ఇబ్బందులు పడుతున్నారు. విద్యుత్ సరఫరా నిలిచిన సమయంలో ఉక్కపోత మరింత ఎక్కువై ప్రజలు అసహనానికి గురవుతున్నారు

## ప్రజల దాహార్తిని తీర్చేందుకు వాటర్ కూలర్ చలి వేంద్రాల ఏర్పాటు

**భీమదేవరపల్లి: మార్చి 30(ప్రభాతవార్త)**


హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి, కొత్తకొండ ప్రసిద్ధ వీరభద్ర స్వామి ఆలయం ఆవరణలో రిళీళి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రిళీళి ఉచిత త్రాగునీటి కేంద్రాలను సోమవారం రోజున గ్రామస్థులు ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఒక ఆశయం..ఒక అడుగుసమాజంలో ఎంతోమంది సంపాదిస్తారు, కానీ సంపాదించిన దాంట్లో కొంత భాగాన్ని తిరిగి సమాజానికి ఇచ్చే గుణం కొందరికే ఉంటుంది అని, ఆ కోవకే చెందుతారని, కేవలం మాటలతో కాకుండా, చేతలతో సాయం చేయాలనే తపన ఆయనను ఈ సేవా కార్యక్రమం వైపు నడిపించిందని ఈ చలి




వేంద్రాల ద్వారా సామాన్య ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భీమదేవరపల్లి ఉప సర్పంచ్ ఐలయ్య, ఉప్పుల కుమార్, అనిల్, శివ, వినయ్, సాయి, సమ్మయ్య, తిరుపతి, రాజమొగిలి, రజనీకాంత్, సురేష్, శ్యామ్, సతీష్, దొడ్డి రాజు, బోనగిరి అనిల్ సన్నీ, కర్ణాకర్, తదితరులు పాల్గొన్నారు

## వరంగల్ రీజినల్ మేనేజర్ గా బాధ్యతలు స్వీకరించిన ఎస్ భవాని ప్రసాద్

**మార్చి 30, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**



తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టిజిఎస్ ఆర్ టి సి) వరంగల్ నూతన రీజినల్ మేనేజర్గా ఎస్. భవాని ప్రసాద్ సోమవారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఆదిలాబాద్ రీజినల్ మేనేజర్ గా పనిచేసి బదిలీపై వరంగల్ రీజినల్ మేనేజర్ గా వచ్చి అధికారికంగా సోమవారం సాయంత్రం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో వరంగల్ రీజియన్ సిటిఎం గా పని చేశానని అన్నారు. ముఖ్యంగా ప్రయాణికులకు నాణ్యమైన సేవలు అందించడం, సమయపాలనను కచ్చితంగా అమలు చేయడం, రహదారి భద్రతపై ప్రత్యేక దృష్టి సారించడం తన ప్రధాన లక్ష్యాలని తెలిపారు. సిబ్బంది సమన్వయంతో సంస్థ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఆదిలాబాద్ ప్రాంతంలో తన సేవల అనుభవాన్ని వినియోగించి వరంగల్ ప్రాంతంలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు కట్టుబడి ఉన్నానని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ (ఆపరేషన్) కేశరాజు భాను కిరణ్, డిప్యూటీ రీజినల్ మేనేజర్ (మెకానికల్) పి. మహేష్, పిఒ డి. సైదులు, ఏవో రవీందర్, ఏటీఎం మల్లేషయ్య లతోపాటు వరంగల్ రీజియన్ లోని తొమ్మిది డిపోల మేనేజర్లు, అసిస్టెంట్ మేనేజర్లు, ఎం ఎఫ్ లు, ఇతర సూపర్వైజర్లు, వివిధ కార్మిక సంఘాల నాయకులు సిబ్బంది ఆయనను కలిసి శాలువాలు పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు

## మహిళలని చూడకుండా అర్ధరాత్రి అరెస్టులా

### ఆశాల అక్రమ అరెస్టులకు నిరసనగా పరకాలలో రాస్తారోకో

**పరకాల మార్చి 30 (ప్రభాత వార్త )**

కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఆశా వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18 వేలు ఇవ్వాలని చలో అసెంబ్లీకి వెళ్తున్న ఆశలను అక్రమంగా అరెస్టు చేయడాన్ని బిఆర్టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారి మంజుల తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. సోమవారం బిఆర్టీయు ఆధ్వర్యంలో ఆశాలంతా అంబేద్కర్ విగ్రహం నుంచి బస్టాండ్ చౌరస్తా వరకు ర్యాలీ గా వచ్చి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బండారి మంజుల మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఆశ కార్యకర్తలకు పారితోషకాలు కాకుండా ఫిక్స్‌డ్ రూ.18 వేల వేతనం ఇస్తామని ప్రకటించిందని తెలిపారు. గెలిచి 27నెలలు అవుతున్నా హామీ అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా హామీ అమలు చేయాలని కోరుతూ చలో హైదరాబాద్ వెళ్తున్న ఆశా కార్యకర్తలను ముందు రోజు రాత్రి ఇండ్ల మీద పడి మహిళలని చూడకుండా అర్ధరాత్రి అరెస్టులు చేశారని, కొంతమంది ఏదో విధంగా హైదరాబాద్ వెళ్లిన తర్వాత ఆర్టీసీ క్రాస్ రోడ్ లో ర్యాలీగా వెళ్తున్న ఆశ కార్యకర్తలను, నాయకులు నిర్బంధించి పోలీసులు సూదులతో గుచ్చడం,




గిచ్చడం లాంటి దుర్మార్గకరమైన విధానాలను అవలంబిస్తూ అక్రమంగా అరెస్టులు చేశారని ఆరోపించారు. ప్రజా పాలన అని చెబుతూ ఉద్యమకారులపై నిర్బంధాన్ని ప్రయోగించడం సిగ్గుచేటు అన్నారు. ఇలాంటి నిర్బంధ చర్యలు మానుకోకపోతే ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఆశాలకు ఫిక్స్ వేతనం రూ.18 వేలు నిర్ణయించాలని లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె చేస్తామని ఆమెహెచ్చరించారు. ఈ కార్యక్రమంలోజిల్లా ప్రధాన కార్యదర్శి కొయ్యడా ప్రేమలత, ఆశ వర్కర్లు సునీత, రమాదేవి, లావణ్య శైలజ, రమాదేవి, సునీత, అనిత, స్వప్న, విజయ సుజాత, వనమాల, కవిత, స్వరూప, కవిత తదితరులు పాల్గొన్నారు

## గ్యాస్ మంట గ్రామాల్లోకి తాకింది

### సిలిండర్ల కొరతతో చిరువ్యాపారుల ఇబ్బందులుహోటళ్లు, టిఫిన్ సెంటర్ల మూసివేపనిలేక బజారున పడుతున్న దినసరి కూలీలు

**నడికూడ, మార్చి 30(ప్రభత వార్త):**

వంటగ్యాస్ మంట గ్రామాలకూ తాకింది. పశ్చిమాసియా వార్ ఎఫెక్ట్ మండలంతో పాటు గ్రామాలకు చేరింది. యుద్ధం కారణంగా ఏర్పడిన గ్యాస్ కొరతతో గ్రామాల్లో చిరువ్యాపారులు తీవ్ర ఇబ్బందిపడుతున్నారు. గ్యాస్ కొరత కారణంగా నిత్యం ఉదయం 5 గంటలపాటు నిర్వహించుకొనే టిఫిన్ సెంటర్లు, సాయంత్రం సమయంలో మిర్చి, బజ్జీలు అమ్ముకునే వ్యాపారులు హోటళ్లను మూసేస్తున్నారు. చికెన్ సెంటర్లలో బ్రాయిలర్‌కు ఇబ్బంది లేకపోయినా ఫా మ్, నాటుకోళ్ల వ్యాపారులకు గ్యాస్ అవసరం. వాటిని కూడా తెరవడం లేదు. దీంతో చిరు హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, చికెన్ సెంటర్లలో పనిచేసే దినసరి కూలీలకు ఉపాధి లభించకపోవడం తో ఆర్థికంగా ఇబ్బందిపడుతున్నారు. వారి కు టుంబాలు రోడ్డు పడే పరిస్థితి వచ్చింది. గ్రామాలు, మండల కేంద్రాల్లో యువకులు ఉపాధి కోసం రోడ్ల పక్కన ఏర్పాటు చేసుకొనే తినుబండారాలకు సంబంధించిన సెంటర్లు కూడా నడవడంలేదు. సాయంత్రం సమయంలో మద్యం దుకాణాలు, గ్రామాల్లోని ప్రధాన కూడళ్ల వద్ద చిరువ్యాపారులు, టిఫిన్ సెంటర్ల వద్ద సందడి ఉంటుంది. గ్యాస్ కొరత కారణంగా ఆయా గ్రామాల్లో నిర్మానుష్యంగా మారాయి. పలు టిఫిన్ సెంటర్లు, వంటగ్యాస్ సిలిండర్ల సరఫరా నిలిచిపోవడంతో ఆయా హోటళ్ల చిన్నచిన్న వ్యాపారులు సైతం టిఫిన్ సెంటర్లు, బజ్జీల కొట్లు తీయడంలేదు. అంతేకాక గ్రామాల ప్రజలు కూడా గ్యాస్ కొరత తీవ్రమవుతుందనే భావనతో పంపిణీ కేంద్రాల వద్దకు వెళ్లి సిలిండర్లు తెచ్చుకుంటున్నారు. కాగా, గ్యాస్ దొరకడం మరింత ఇబ్బంది మారుతుందని తెలుస్తుండడంతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు



# హిందూ సమ్మేళనంకు వేలాదిగా కదలి రండి

**ప్రతీ హిందూ బంధు**

**కుటుంబంకు స్వాగతం**

**ఉమ్మడి వరంగల్**

**జిల్లా సంఘ్ ప్రముఖ్ విగ్నేష్ జి**

వరంగల్ బ్యూరో మార్చి 30 ప్రభాతవార్త

హిందూ బంధువులు ఏకతాటిపైకి తీసుకు రావడానికి ఎప్రిల్ 17న వరంగల్ మహా నగరంలోని కరీమాబాద్ లో ఏర్పాటు చేయనున్న హిందూ సమ్మేళనంకు కుటుంబ సమేతంగా కదలి రావాలని ఉమ్మడి వరంగల్ జిల్లా సంఘ్ ప్రముఖ్ విగ్నేష్ జి పిలుపునిచ్చారు. సోమవారం ఉదయం ఉర్సు



రంగలీల మైదానంలో ప్రొఫెసర్ డా. కుసుమ దయాకర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రీయ స్వయం సేవక్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా దేశ స్థాయిలో హిందూ సమ్మేళనం ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో గల్లీనుండి బస్తీ వరకు హిందూ బంధువులే స్వయంగా వేడుకలు నిర్వహిస్తున్నారని తెలిపారు. అందులో భాగంగానే రంగశాయిపేట, కరీమాబాద్, శివరంగిరాజారాం తోట పరిధిలో హిందూ సమ్మేళనంకు హిందూ బంధువులు వేలాదిగా తరలి రావాలని అన్నారు. ఈ ఉత్సవాలకు బాధ్యతలు తీసుకున్న కార్యవర్గ సభ్యులు ప్రతీ ఒక్కరూ తమ తమ కాలనీలోని బస్తీల్లోని హిందువులను జాగృతం చేయాల్సిన భాద్యత మన అందరిపై ఉందని సూచించారు. ఇలాంటి కార్యక్రమాలే రేపటి హిందూ సమాజం పటిష్టంతో పాటు జాగృతం కాగలదని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హిందూ బంధువులు హిందూ సమ్మేళనం కార్యవర్గ సభ్యులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లాస్ వయోజన విద్య పరీక్షల నిర్వహణ

గీసుగొండ మార్చి 30 ప్రభాతవార్త



వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ రమేష్ రెడ్డి నేడు దేశవ్యాప్తంగా జరుగుతున్న ఉల్లాస్ వయోజనుల విద్యకు సంబంధించి తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) స్వచ్ఛంద సహకారంతో "అమ్మకు అక్షరమాల" కార్యక్రమం కింద నిరక్షరాస్యులైన మహిళా సంఘాల సభ్యులకు రాష్ట్ర సీఈవో దివ్యదేవరాజన్ పిలుపుమేరకు సెర్ప్ సిబ్బంది ఏపీఎంలు, సీసీలు, వివో ఏలు, మహిళా సంఘాలలో గుర్తించబడిన వాలంటీర్లు అధిక సంఖ్యలోపాల్గొని స్వచ్ఛందంగా మహిళలకు"బొమ్మల ద్వారా అక్షరాలను పరిచయం "చేస్తూ చదవడం రాయడం నేర్పించారు. నేర్పించిన మహిళలకు మన రాష్ట్రంలో సెర్ఫ్ ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించారు. నిరక్ష రాస్యులైన మహిళలకు అక్షర జ్ఞానం అందించి మహిళా విద్యాభివృద్ధికి పాటుపడ్డారు. అభ్యా సకులకు అక్షరాల ద్వారా ఆత్మవిశ్వాసాన్ని పెంచడంలోసెర్ప్ సిబ్బంది క్రియాశీలకమైన పాత్ర పోషించారని, డిప్యూటీ డైరెక్టర్ రమేష్ రెడ్డి తెలిపారు. మండల ప్రాజెక్టు మేనేజర్ ఖిముక్కెర ఈశ్వర్‌ఖి మాట్లాడుతూ.. ..గ్రామం లోని ప్రతి మహిళాసంఘానికి 60 మంది నిరక్షరాస్యులను గుర్తించి వారికి బొమ్మల ద్వారా విద్యను బోధించడం జరిగింది. సీఈఓ రామ్ రెడ్డి ఆదేశాలతో నేడు ఒక్కొక్క గ్రామ సంఘంలో30 మంది మహిళలకు మొదటి విడతగా పరీక్షలు నిర్వహించడం జరిగింది. మండలంలోని వివిధ గ్రామాలలో 900 మంది మహిళలు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షలు వ్రాశారు.గీసుకొండ మండలంలోని సర్పంచులు అందరూ పరీక్షలు రాస్తున్న మహిళలకు అభినందనలు తెలియజేశారు. కమ్యూనిటీ కోఆర్డినేటర్లు సురేష్ క్లస్టర్ లో 271, నరసయ్య క్లస్టర్ లో 305, శ్రీలత క్లస్టర్ లో 266 మంది మహిళలు పరీక్షలు వ్రాశారు. ఈ కార్యక్రమం స్వచ్ఛందంగా సేవాదృక్పథంతో ఎలాంటి పారితోషికాలు ఆశించకుండా నిర్వహించిన ప్రభుత్వ ,స్వచ్ఛంద సంస్థల సిబ్బందికి విద్యను అభ్యసించిన మహిళలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## ఇస్మాయిల్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

బయ్యారం,ప్రభాత వార్త,మార్చి 30.



బయ్యారం మండలం కొత్తపేట గ్రామపంచాయతీ పరిధిలో బిస్మిల్లా ట్రేడర్స్ ప్రోప్రైటర్ ఎస్ కే.ఇస్మాయిల్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కాంగ్రెస్ నాయకులకు, స్నేహితులకు, సిబ్బందికి తినిపించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకీ చెందిన వార్డు సభ్యులు చల్లా సురేష్,మూడు నాగమ్మ, మదన్, పసుపులేటి స్రవంతి,సతీష్,మాచర్ల లక్ష్మి ్మ,సుక్కయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు పెనుగొండ పుల్లయ్య,దనసరి భద్రయ్య,కొలిపాక రవి, జంపాల కుమార్(మాస్టర్)బానోతు రాజు,పుల్లూరి ప్రశాంత్, వెంకట్రావు, చల్లా రవి,పెనుగొండ నరేష్,అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

## జనగణన ను సమర్ధవంతంగా నిర్వహించాలి

**డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ భారతి హోళీకేరి**

**మే11 నుండి జూన్9 వరకు కార్యక్రమం నిర్వహన**

**మండలాల వారిగా ఎన్యుమలేటర్లు, సూపర్వైజర్ల నియామకం**

**దేశంలో తొలిసారిగా డిజిటల్ విధానం లో జనగణన**

**300ఇళ్ళకు లేదా 750800 జనాభాకు ఒక ఎన్యుమరేటర్**

వరంగల్ సిటి మార్చి30 ప్రభాతవార్త



జనగణన2027 మొదటి విడతలో భాగంగా చేపట్టనున్న ఇండ్ల గణన ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని జనగణన సంచాలకులు భారతి హోళీకేరి సూచించారు. సోమవారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు,జిల్లా జనగణన అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జనగణన, ఇండ్ల గణన,మ్యాప్ తయారీ,ఎన్యుమరేటర్లు మరియు సూపర్వైజర్ల నియామకంపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,ఇండ్ల గణన ప్రక్రియ పూర్తి అవగాహనతో పని చేయాలని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల తో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి గణన చేపట్టాలని సూచించారు.దేశంలో తొలిసారిగా జనగణనను పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహించనున్నట్లు తెలిపారు.మే 11 నుండి జూన్ 9 వరకు ఇండ్ల గణన కార్యక్రమం కొనసాగుతోంది అని వివరాలు పక్కగా నమోదు చేయాలని పేర్కొన్నారు.యాప్ నిర్వహణలో సాంకేతిక సమస్యలు తలెత్తినా వెంటనే పరిష్కరించాలని సూచించారు.మండలాల వారిగా ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల నియామకం చేపట్టాలని అన్నారు.ప్రతి 300 ఇళ్లకు లేదా 750-800 జనాభాకు ఒక ఎన్యుమరేటర్‌ను నియమించాలని తెలిపారు.హౌస్ లిస్టింగ్ బ్లాకులను సిద్ధం చేసి క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా విధులు నిర్వహించాలని సూచించారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ, జిల్లాలో జనగణన2027 మొదటి విడత ఇండ్ల గణన కార్యక్రమాన్ని సమన్వయంతో సక్రమంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, జెడ్పి సీఈవో రామ్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సాంబశివరావు, డిఆర్ఓ విజయలక్ష్మి ్మ, వరంగల్ నర్సంపేట ఆర్డీవోలు సుమ ఉమారాణి, ముఖ్య ప్రణాళిక అధికారి చంద్రకళ, నర్సంపేట మున్సిపల్ కమిషనర్ భాస్కర్, వర్ధన్నపేట మున్సిపల్ కమిషనర్ సుధీర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



వరంగల్ వార్త

## విధులు నిర్వహిస్తూ ప్రభుత్వ ఉపాధ్యాయుడు మృతి

ప్రభాతవార్త పర్వతగిరి :



వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం సోమవారం రోజున టూక్యా నగర్ ప్రాథమిక పాఠశాలలో టీచర్ గా పనిచేస్తున్న చంద్రశేఖర్ (46) ఉదయంపాఠశాలకుహాజరయ్యాడు. ఈ క్రమంలో తరగతి గదిలో విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధిస్తుండగా ఒకసారిగా గుండెపోటుతో కుప్పకూలాడు . ఇది గమనించిన స్థానికులు నెక్కొండలోని ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు.

## ప్రభుత్వ బోరును సొంత అవసరాలకు వాడుతున్నారని గ్రీవెన్స్ సెల్ లో ఫిర్యాదు

ప్రభాతవార్త పర్వతగిరి:



వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం చెరువు కొమ్ము తండాలో తండాకు చెందిన ముగ్గురు వ్యక్తులు బానోతు దస్రు, భాను ఇరుకు, బానోతు వినోద్ తండాలోని గవర్నమెంట్ మంచినీటి బోరును పైపులతో సహా తీసేసి వాళ్ల సొంత అవసరాల కోసం వాడుకుంటున్నారని సోమవారం తండావాసులు గ్రీవెన్స్ సెల్ లో జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. మండల అధికారులకు చెప్పిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఫిర్యాదులో ఆరోపించారు.

## వీడ్కోలు పలుకుతూ,స్వాగతం పలికిన రావూరు గ్రామ ప్రజలు

ప్రభాతవార్త పర్వతగిరి:



వరంగల్ జిల్లా, పర్వతగిరి మండలం ,రావూరు గ్రామంలో ఏడు సంవత్సరాలు గా పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొంది గ్రామంలోని అనేక అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలందరికీ చేరవేయడంలో కార్యదర్శి పాత్ర ఎనలేనిదని గ్రామస్తులందరూ తెలియజేయడం జరిగింది, కావున బదిలీపై వెళుతున్న గట్టి కొప్పుల రాజు కార్యదర్శిని గ్రామస్తులు అందరూ ఘనంగా సన్మానిం చడం జరిగింది, నూతనంగా రావూరు గ్రామానికి బదిలీపై వచ్చిన కార్యదర్శి స్వరాజ్యం కు స్వాగతం పలకడం జరిగింది, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, మాజీ సర్పంచ్, ఉపసర్పంచ్ మరియు మాజీ వార్డు సభ్యులు, సొసైటీ డైరెక్టర్, గ్రామ పెద్దలు గ్రామస్థాయి ఉద్యోగులు, గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు

ప్రభాతవార్త పర్వతగిరి:

వరంగల్ జిల్లా , పర్వతగిరి మండలం సోమవారం రోజున పర్వతగిరి సర్కిల్ ఆఫీస్ పరిధిలోని మూడు పోలీస్ స్టేషన్లోని హెవీ మరియు ట్రాన్స్పోర్ట్ వెహికల్ డ్రైవర్లకు డాక్టర్ అగర్వాల్ ఐ హాస్పిటల్ ద్వారా ఉచిత ఐ చెకప్ చేపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పర్వతగిరి సీఐ బి రాజగోపాల్ గారు మరియు పర్వతగిరి ఎస్సై బి ప్రవీణ్ పాల్గొని డ్రైవర్లకు arrive aliv ప్రోగ్రాం లో భాగంగా రోడ్ సేఫ్టీ మరియు సేఫ్ డ్రైవింగ్ మీద కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది.

# అనుమతి ఒకటి... క్షేత్రస్థాయిలో మరొకటి..!



**- నిబంధనలకు విరుద్ధంగా లోటస్ హాస్పటల్ నిర్వహణ..!!**
**- ప్రభుత్వ వైద్యులు.. ప్రైవేటు ప్రాక్టీస్..**
**- విచారణ జరపాలని డీఎంహెచ్ఓకు కౌన్సిలర్ ఫిర్యాదు**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జనగామ జిల్లాకేంద్రంలోని హన్మకొండ రహదారిలోని లోటస్ హాస్పటల్ కు సంబంధించి అనుమతి ఒకటితీసుకొని క్షేత్రస్థాయిలో మాత్రం అధికారులను తప్పుదోవ పట్టించిందని, అలాగే హాస్పటల్‌లో యాజమాన్యం తీవ్రంగా అక్రమాలకు పాల్పడుతుందని తక్షణమే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరుతూ జనగామ పట్టణ 15వ వార్డు కౌన్సిలర్ మారబోయిన పాండు జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారికి ఫిర్యాదు చేశారు. కౌన్సిలర్ చేసిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి... లోటస్ హాస్పటల్‌కు సంబంధించి మున్సిపల్ నుంచి అనుమతులు, ఫైర్ సేఫ్టీ సర్టిఫికెట్లు లేకుండానే హాస్పటల్‌ను నడుపుతున్నారని ఆరోపించారు. కేవలం జీ+2 అనుమతి ఉండగా క్షేత్రస్థాయిలో మాత్రం జీ+4 అంతస్తుల భవనాన్ని నిర్మిచారని, అధికారులను తప్పుదోవ పట్టించి అనుమతులు పొందినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా హాస్పటల్‌లో గైనకాలజిస్ట్ లేకపోయినా ఆపరేషన్లు చేస్తున్నారని, దీనివల్ల శిశువులకు ఇన్ఫెక్షన్లు సోకుతున్నాయని ఆరోపించారు. లేజర్ చికిత్స పేరుతో రేడియేషన్ ప్రభావానికి గురిచేస్తున్నారని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేసే కొందరు వైద్యులు బయోమెట్రిక్ వేసి వచ్చి సదరు ఆస్పత్రిలో ప్రాక్టీస్ చేస్తున్నారని, ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. అలాగే దళారీ వ్యవస్థను ఏర్పాటుచేసి ప్రభుత్వ ఆస్పత్రినుంచి డెలివరీ అయిన శిశువులను ఇక్కడికి తరలించడానికి వారికి కనీసం ఐదువేలు ఇస్తున్నారని ఆరోపించారు. వీరి వద్దకు వచ్చిన చిన్నపిల్లలకు స్టెరాయిడ్స్ ఇస్తూ రోగి భవిష్యత్‌లో కిడ్నీలు, ఊపిరితిత్తులకు ఇబ్బంది కలిగే వింగా చికిత్స అందిస్తున్నారని, వీరిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. హాస్పటల్‌లో ఏదైనా ప్రమాదం సంభవించినా ఎమర్జెన్సీ ఎగ్జిట్‌కూడా లేదని, జిల్లా వైద్యాధికారులు హాస్పటల్‌పై పూర్తి విచారణ జరిపి అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్ పాండు ఫిర్యాదు ద్వారా డిమాండ్ చేశారు.

# నాడు పుణ్యతీర్థం.. నేడు శిథిలావస్థ దశలో..!



**- కేశవనాథ్ దేవాలయం భూమి ఆక్రమణ..!!**
**- ఈ దేవాలయాన్ని దేవాదాయశాఖ ఎందుకు గుర్తించలేదు..!?**

బచ్చన్నపేట, మార్చి 30 ప్రభాతవార్త :

కేశవనాథ్, లక్ష్మీచెన్నకేశవస్వామి వంటి దేవాలయాల భూములు పెద్ద ఎత్తున ఆక్రమణ అవుతున్నాయి.... నిజాం కాలంనాటి మాన్యాలు, క్షేత్రాలు అధికారిక నిర్లక్ష్యం, రాజకీయ ఒత్తిళ్ల వల్ల ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్తున్నాయి... అధికారులు సర్వేలు చేపట్టినా, హద్దురాళ్ల పాతి భూములను రక్షించడంలో విఫలమవుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి. బచ్చన్నపేట మండలంలోని గంగాపురం గ్రామశివారు ఆలయం పురాతన కేశవనాథ్‌స్వామి దేవాలయం సుమారు మూడు ఎకరాలకుపైగా భక్తులు స్నానం ఆచరించేందుకు కుంట ఉన్న ఆలయ భూమి ఆక్రమణలకు గురైయ్యిందని గంగాపురం గ్రామస్థులు ఆరోపణలు చేసున్నారు. భూములను కాపాడటంలో దేవదాయశాఖ అధికారులు పూర్తిగా విఫలమయ్యారనే ఆరోపణలు కూడా వెల్లువెత్తుతున్నాయి. వివరాల్లోకి వెళ్తే గంగాపురం గ్రామ శివారులో ఉన్న కేశవనాథ్‌స్వామికి పూర్వీకులు అందచేసిన భూమిని ధూపదీప నైవేద్యాల కోసం కేటాయించారు. అయితే, ప్రస్తుతం ఈ భూమి రికార్డుల్లో లేదని,



క్షేత్రస్థాయిలో మాత్రం అన్యాక్రాంతం అవుతోందని గ్రామస్థులు ఆరోపణలు చేశారు. కొందరు వ్యక్తులు ఈ భూములను తమ స్వంత ప్రయోజనాలకు వాడుకుంటున్నా, దేవదాయ శాఖ అధికారులు కనీసం అటువైపు కన్నెత్తి చూడకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి, సర్వే నిర్వహించి ఆలయ భూములను స్వాధీనం చేసుకోవాలని, సరిహద్దులు ఏర్పాటుచేసి స్వామివారి ఆస్తులను కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

– దేవాదాయశాఖ ఈ దేవలయాన్నీ ఎందుకు గుర్తించలేదు..:

గంగాపురం గ్రామంలో ఉన్న కేశవనాథ్ దేవలయం అతిపురాతన మైనది, పూర్వపులో ఈ గుడి వద్ద తీర్థంజరిగేదని, అట్టి గుడి ఇప్పుడు ధూప దీప నైవేద్యానికి కూడా నోచుకోలేని పరిస్థితి ఏర్పడిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా దేవదాయ శాఖ గుర్తించి ధూప దీప నైవేద్యానికి ఏర్పాటు చేయాలని కోరారు.

# జాతీయ శక్తి వందేమాతర గేయం

జనగామ టౌన్, మార్చి 30 ప్రభాతవార్త :

జాతీయ శక్తిని తెలియజేసిన గేయం వందేమాతరం అని ఎబివిపి ఆల్‌స్టేట్ యూనివర్సిటీస్ ప్రముఖ్ అంబాల కిరణ్ అన్నారు. సోమవారం జనగామ జిల్లా కేంద్రంలోని ఏకశిల డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో వందేమాతరం 150వ వార్షికోత్సవాలను పురస్కరించుకొని ఏబీవీపీ జనగామ జిల్లాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సామూహిక వందేమాతర గేయాలాపన



కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన కల్నల్ డాక్టర్ బిక్షపతి, ఎబివిపి ఆల్‌స్టేట్ యూనివర్సిటీస్ ప్రముఖ్ అంబాల కిరణ్ మాట్లాడుతూ వందేమాతరం 150వ చారిత్రక ఘట్టానికి మనం సాక్షులుగా నిలిచామన్నారు. ఈ కార్యక్రమం విద్యార్థుల నిబద్ధతను తెలియజేయడంతోపాటు భావితరాలకు కూడా ఉపయోగపడుతుందన్నారు. దేశం సర్దార్ పటేల్, బిర్సా ముండా 150వ జయంతి ఉత్సవాలను జరుపుకొంటోందన్నారు. వందేమాతరం కేవలం రాజకీయ స్వేచ్ఛా మంత్రం కాదన్నారు. వేదకాలం నుంచి ఈ భూమి నా తల్లి, నేను భూమి పుత్రుడను అని చెబుతుందన్నారు. బ్రిటిష్ వారు భారతీయుల్లో ఆత్మన్యూనత నింపేశారన్నారు. ఆ సమయంలో బంకించంద్ర ఛటర్జీ భారతీయుల శక్తిని తెలియజేసేలా ఈ గీతాన్ని రచించారన్నారు. కార్యక్రమంలో ఏబీవీపీ వరంగల్ విభాగ్ సంఘటన కార్యదర్శి పృధ్వీరాజ్, కళాశాల ప్రిన్సిపల్ మల్లికార్జున్, ఎబివిపి లా సెల్ రాష్ట్ర కో కన్వీనర్ తోట హృతిక్ సాయి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గణేష్, జనగామ నగర కార్యదర్శిసాయి, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# వడదెబ్బతో వ్యక్తి మృతి

తరిగొప్పుల, మార్చి 30 ప్రభాతవార్త :

వడదెబ్బతో వ్యక్తి మృతిచెందిన ఘటన సోమవారం తరిగొప్పుల మండలపరిధిలోని నర్సాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలోని పేద కుటుంబానికి చెందిన శెట్టె కొండయ్య (60) ఆదివారం వ్యక్తిగత అవసరాలకోసం మండలకేంద్రానికి వచ్చి తిరుగు ప్రయాణంలో ఒకచెట్టు క్రింద సేద తీరుతుండగా ఉన్నఫలంగా మృతి చెందాడు. కొండయ్యకోసం కుటుంబ సభ్యులు రాత్రి ఎంత వెతికినా ప్రయోజనం లేకుండా పోయింది. సోమవారం రోడ్డుపై వెళ్తున్న బాటసారులు గమనించి మృతిపై స్థానిక పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించగా ఎస్ఐ జి.శ్రీదేవి కొండయ్య మృతదేహానికి పంచనామా నిర్వహించి, సోమవారం పోస్టుమార్టం నిమిత్తం జనగామ ఏరియా హాస్పిటల్ కి తరలించారు. మృతుడికి భార్య, కుమారుడు ఉన్నారు.

# ఘనంగా రక్తదాన శిబిరం

జనగామ టౌన్, వర్చి 30 ప్రభాతవార్త :

జనగామ పట్టణంలోని బాణాపురం హనుమాన్ దేవాలయంలో అఖిల భారతీయ మార్వాడి యువ మంచ్ జనగామ శాఖ ఆధ్వర్యంలో సోమవారం రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జనగామ డీసీపీ రాజమహేంద్రనాయక్, సీఐ సత్యనారాయణ పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. వారు రక్తదానం ప్రాముఖ్యతను వివరించి యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. శిబిరంలో మార్వాడి యువమంచ్ సభ్యులు, ఆలయ కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్ బజాజ్ జనగామ, పరిసర ప్రాంతాల ప్రజలు ఉత్సాహంగాపాల్గొని రక్తదానం చేశారు. సమాజసేవలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమం విజయవంతంగా సాగించారు.

## జనగామ వార్త



# మత్తు పదార్థాల నియంత్రణకు కఠినచర్యలు చేపట్టాలి



జనగామ టౌన్, మార్చి 30 ప్రభాతవార్త :

మత్తు పదార్థాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు.సోమవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో డీసీపీ బి.రాజమహేంద్ర నాయక్, అదనపు కలెక్టర్ బెన్షాలోమ్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మత్తు పదార్థాల నియంత్రణపై విద్యా, వ్యవసాయ, ఎక్సైజ్, పోలీసు, వైద్యశాఖ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలు/కళాశాలల్లో మత్తు పదార్థాల నివారణపై పెయింటింగ్, వ్యాస రచన పోటీలు నిర్వహించి, విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. రైల్వే స్టేషన్, ఆర్టీసీ బస్టాండ్ పరిధిలో మత్తు పదార్థాల నియంత్రణపై విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని, ఇలాంటి అవగాహన కార్యక్రమాల ఏర్పాటుతో సమాజంలో మార్పు తీసుకురావచ్చన్నారు. మత్తు పదార్థాల రవాణాపై ప్రత్యేక నిఘాపెట్టాలని, దాబాల వద్ద ప్రత్యేక దృష్టి సారించాలని, ఎప్పటికప్పుడు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలన్నారు.యువత మత్తుకు బానిస కావొద్దని, ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని తెలిపారు.ఈ సమీక్ష సమావేశంలో డీఏఓ అంబికా సోనీ, ఎక్సైజ్ ఎస్పీ అనిత, ఆర్టీఓ శ్రీనివాస్ గౌడ్ ల, డీఎంహెచ్ఓ మల్లిఖార్జున రావు, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల అర్జీలు సత్వరం పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ప్రజావాణిలో వివిధ సమస్యలతో వచ్చే ప్రజల అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్‌హాల్లో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ బెన్షాలోమ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా ఫిర్యాదులను స్వీకరించి, పరిశీలించారు. ఈ సందర్భంగా 232 ఆర్జీలను కలెక్టర్ స్వీకరించారు. వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు కేటాయిస్తూ, ప్రజా సమస్యలపై తగిన చర్యలు తీసుకొని, త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో ఆర్డీవోలు గోపిరాం, వెంకన్న, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అరుణోదయ మహాసభలను జయప్రదం చేయండి



నర్సంపేట, మార్చి 30, ప్రభాతవార్త

అరుణోదయ సాంస్కృతిక సమైక్యా హైదరాబాద్‌లో ఏప్రిల్ 10 11న నిర్వహించతలపెట్టిన మహాసభలను జయప్రదం చేయాలని అరుణోదయ సహాయ కార్యదర్శి చిరంజీవి, ఇడంపాక శ్రీశైలం అన్నారు. సోమవారం అరుణోదయ సాంస్కృతిక సమైక్యా ఉమ్మడి వరంగల్ జిల్లా 7వ మహాసభను సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయంలో అరుణోదయ మహాసభ నిర్వహించారు. ఈ సభకు ముందు ఇట్టబోయిన రవి అరుణోదయ జెండా ఆవిష్కరించారు. అనంతరం వారు.మాట్లాడుతూ హైదరాబాద్‌లో ఏప్రిల్ 10 11న నిర్వహిస్తున్నమని, ఈ మహాసభ లను జయప్రదం చేయాలనీ కోరారు. దోపిడీ రాజ్యం పై ఎక్కుపెట్టిన గలమై, శ్రామిక వర్గాల వెన్నుతట్టే బలమై ఉదయించిన స్వర ప్రభాతమే అరుణోదయ సంస్క ృతిక సమైక్య. తెలంగాణ రైతాంగా సాయుధ పోరాటంలో గర్జించిన బండి యాదగిరి వారసత్వాన్ని ఒడిసి పట్టుకున్నది అని, శ్రీకాకుళం జమిడికా మోత పాణిగ్రహి పాటల స్ఫూర్తితో, గోదావరిలోయ ప్రతిఘటన ప్రేరణ తో అరుణోదయ 1974 లో ఆవిర్భావించిందన్నారు. 52 సంవత్సరాల ఈ సుదీర్ఘ ప్రయాణం లో దోపిడీ, పీడన, అణిచివేతలకు వ్యతిరేకంగా డప్పుల దరువుల మొగుస్తు ఉప్పెన తీరుగా ఉరికోస్తున్న జానపదాలతో జైత్రయాత్ర సాగిస్తుంది. పల్లె ప్రజల జీవితం నుండి జాలువారిన ఒగ్గ కథ, బుర్ర కథ, హరికథ, నృత్యం లాంటి అనేక కళారూపాలతో ప్రజలని చైతన్య చేసిందన్నారు. తెలంగాణలో జరిగిన సారా, కరువు, డ్రగ్స్, గంజాయి, వరకట్నం వేధింపులు, మూఢ నమ్మకాలపై పాటలతో ఉద్యమం చేసి ప్రజలని చైతన్య చేసిందన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పాటతో ఆంధ్ర పాలకుల దోపిడీని, మోసాన్ని కళా రూపాలతో తూట లాంటి పాటతో ప్రజలను ఉద్యమం వైపు నడిపించిందన్నారు. తెలంగాణ రాష్ట్ర 7వ మహాసభ లను హైదరాబాద్ లో ఏప్రిల్ 10,11 తేదీ లలో జరుపుకుం టుందని, ఈ మహాసభ లను జయప్రదం చేయాలనీ కోరారు.ఈ కార్యక్రమంలో నూతన కమిటీని ఎన్నుకారు. జిల్లా అధ్యక్షులుగా ఇట్టబోయిన రవి, జిల్లా ప్రధాన కార్యదర్శిగా గొంర్రెం అజయ్ , సభ్యులుగా జన్ను కార్తీక్, మల్లయ్య చారి, సౌందర్య, గద్దల వసంత, గద్దల శ్యాంసుందర్, నంబియార్, కో ఆప్షన్ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్, జిల్లా నాయకులు బండి కోటేశ్వర్లు, గట్టి కృష్ణ, గంగుల దయాకర్, జక్కుల తిరుపతి, పులక్క, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ నాయకులు, మల్లన్న, పాణి, ఆకుల వెంకటస్వామి, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# సామ్రాజ్యవాద యుద్ధాలను ఖండిద్దాం



నర్సంపేట, మార్చి 30, ప్రభాతవార్త

వీరులు భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల స్ఫూర్తితో సామ్రాజ్యవాద యుద్దాలను ఖండిద్దామని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు కొమ్ముక రవి డివిజన్ నాయకులు నవీన్ అన్నారు. సోమవారం 95వ వర్ధంతి సందర్భంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో కమ్మపల్లి భారత మాతృదేశ ముద్దుబిడ్డలు షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ దేవ్ ల 95 వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామ్రాజ్యవాదాన్ని గడగడలాడించిన భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌లు దేశ స్వాతంత్రం కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన మహనీయులని కొనియాడారు. 1931 మార్చి 23న బ్రిటిష్ ప్రభుత్వం ఈ ముగ్గురు విప్లవకారులను ఉరితీయడం భారత ప్రజ స్వరాన్ని అణచివేయాలనే సామ్రాజ్యవాద కుట్రగా పేర్కొన్నారు. అయితే వారి త్యాగం ఆగిపోలేదని, అది కోట్లాది ప్రజల్లో తిరుగుబాటు జ్వాలను రగిలించిందని తెలిపారు. "ఇంక్విలాబ్ జిందాబాద్ సామ్రాజ్యవాదం నశించాలి వంటి నినాదాలు నేటికీ పోరాట పిలుపులుగా నిలిచాయని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా అమెరికా ఆధ్వర్యంలోని సామ్రాజ్యవాద శక్తులు, ఇజ్రాయిల్ దాడులతో మధ్యప్రాచ్య దేశాల్లో జరుగుతున్న యుద్ధాలు మానవత్వాన్ని మట్టుబెడుతున్నాయని తీవ్రంగా ఖండించారు. ముఖ్యంగా ఇరాన్, పాలస్తీనా దేశాలపై జరుగుతున్న దాడులు అమానుషమని, యుద్ధాల పేరుతో అమాయక ప్రజలపై జరుగుతున్న రక్తపాతం తక్షణమే ఆగాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు డివిజన్ నాయకుడు మెట్ల గడపల నవీన్ , రూపపాల్ చాహల్, అనీష్ ఏసు దీపక్ సామి, శ్రీ ఆచార్య లక్కీ సోనీ, అద్వైత తదితరులు పాల్గొన్నారు.

# పోటీ ప్రపంచానికి అనుగుణంగా విద్యార్థులు ముందుకు సాగాలి




నర్సంపేట, మార్చి 30, ప్రభాతవార్త

విద్యార్థులు ప్రస్తుత సమాజంలో పోటీ ప్రపంచానికి అనుగుణంగా ప్రణాళిక సిద్ధం చేసుకొని విజయాన్ని సాధించాలని సుశ్రుత ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ మాలోతు రవీందర్ చౌకీదార్ అన్నారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్), నర్సంపేటలో కాంపిటీటివ్ ఎగ్జామ్స్ సెల్ ప్రారంభోత్సవం రూ.50 వేల విలువైన పుస్తకాలను సుశ్రుత ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ మాలోతు రవీందర్ చౌకీదార్ అందించారు. అనంతరం విద్యార్థుల భవిష్యత్ పోటీ పరీక్షల సాధనకు తోడ్పడే ఉద్దేశంతో కాంపిటీటివ్ ఎగ్జామ్స్ సెల్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కళాశాల వైస్ ప్రిన్సిపల్, ఐక్యుఏసి కోఆర్డినేటర్ డాక్టర్ బైరి సత్యనారాయణ అధ్యక్షత వహించగా, కాంపిటీటివ్ ఎగ్జామ్స్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం. సోమయ్య ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రభుత్వ ఉద్యోగాలు, బ్యాంకింగ్, రైల్వే, గ్రూప్స్, సివిల్స్, స్టాఫ్ సెలక్షన్ కమిషన్, పోలీస్ తదితర పోటీ పరీక్షలలో విజయం సాధించాలంటే సమయపాలన, క్రమశిక్షణ, పటిష్టమైన పాఠ్య ప్రణాళిక, నిరంతర సాధన చాలా అవసరమని పేర్కొన్నారు. కళాశాల విద్యార్థులు గ్రామీణ నేపథ్యం నుంచే ఉన్నప్పటికీ, సరైన మార్గదర్శకత్వం, వనరులు లభిస్తే ఉన్నత స్థానాలను అధిరోహించగలరని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. తను కూడా ఇలాంటి నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తిని అందుకోసమే తన స్వచ్ఛంద సంస్థ ద్వారా విద్యా, వైద్యానికి తన వంతు సహాయంగా తోడ్పాటు అందిస్తూ ముందుకు సాగుతున్నానని తెలిపారు. విద్యార్థి జీవితంలో పోటీ పరీక్షలు ఒక మలుపు. వాటిలో విజయం సాధించాలంటే కేవలం చదవడం సరిపోదన్నారు. పట్టుదల, సమయపాలన, ఆత్మవిశ్వాసం, నిరంతర సాధన కూడా అవసరం.నాకు సాధ్యమైనంత మేరకు విద్యార్థుల భవిష్యత్ కోసం చేయూతనందించడం నా బాధ్యతగా భావిస్తున్నాను. ఈ పుస్తకాలు చదివే ప్రతి విద్యార్థి ఒక మంచి ఉద్యోగం సాధించి, కుటుంబానికి, సమాజానికి, దేశానికి సేవ చేయాలని నేను ఆశిస్తున్నాన్నామన్నారు. 50 వేల విలువైన పుస్తకాలను అందజేసి విద్యార్థుల విద్యాభివృద్ధికి చేయూతనందించినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వనమాలకుంటను అభివృద్ధి చేసుకుందాం

కొడకండ్ల, మార్చి 30 ప్రభాతవార్త :

వనమాలకుంటను బతుకమ్మ కుంటగా, మినీ స్టేడియంగా అభివృద్ధి చేసుకుందామని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్‌గౌడ్ అన్నారు. మండలకేంద్రంలో సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయంవద్ద ఏర్పాటు చేసిన గ్రామసభలో ఆమె మాట్లాడుతూ గ్రామంలో ఎంతో వైభవోపేతంగా బతుకమ్మ వేడుకలు జరుపుకునేందుకు గాను అందరికీ అందుబాటులో ఉన్న వనమాలకుంటను బతుకమ్మ కుంటగా, మినీస్టేడియంగా అభివృద్ధి చేసుకోవడంకోసం గ్రామసభ ఏకగ్రీవ తీర్మానం చేసినట్లు వివరించారు. గ్రామంలో ప్రధాన సమస్యగా ఉన్న వీధికుక్కలు, కోతులను పట్టించేందుకు గ్రామప్రజలు విరాళాలు ఇవ్వాలని కోరారు.




## మృతుల కుటుంబానికి పరామర్శ



నర్సంపేట, మార్చి 30, ప్రభాతవార్త

మండలంలోని ఇటుకాలపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉండే నర్సింగాపురం గ్రామానికి చెందిన నిరుపేదరికంతో బాధపడుతూ అనాలోచిత నిర్ణయంతో విషం తీసుకొని ఇప్ప రాజు గత కొన్ని రోజుల క్రితం మృతిచెందిన విషయం తెలుసుకొని రాజు సతీమణి ముగ్గురు పిల్లలను, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఓదార్చారు. అనంతరం జంగాలపల్లితండాకి చెందిన భూక్య కిషన్ గత కొన్ని రోజుల క్రితం మృతిచెందిన విషయం తెలుసుకొని కిషన్ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బానోతు సురేష్, సర్పంచ్ అభ్యర్థి భుక్య సురేష్, సంతోష్, జీవన్‌లాలు, సందీప్,అభిరామ్, యూత్ అధ్యక్షుడు బానోతు సురేష్ ,అనిల్ నాయక్ యువసేన సభ్యుడు మహేందర్, కిరణ్,గ్రామపంచాయతీ పెద్ద మనుషులు, నర్సింగాపురం గ్రామ వార్డు మెంబర్ అనిల్, యూత్ అధ్యక్షుడు బాలాజీ నాయక్, సందీప్, అనిల్ నాయక్, యువసేన సభ్యులు గ్రామ పెద్ద మనుషులు పాల్గొన్నారు.

## వేద స్కానింగ్ సెంటర్ను సీజ్ చేయాలి

**-మానవ హక్కుల కమిషన్‌కు బాధిత తండ్రి ఫిర్యాదు**



నర్సంపేట, మార్చి 30, ప్రభాతవార్త

నర్సంపేట మైనర్ బాలికకు తప్పుడు ప్రెగ్నెన్సీ రిపోర్టు ఇచ్చిన నర్సంపేటలోని వేద స్కానింగ్ సెంటర్ రేడియాలజిస్ట్ డాక్టర్ పై చర్యలు తీసుకోవాలని బాధితురాలి తండ్రి జి. భాస్కర్ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌కు సోమవారం ఫిర్యాదు చేశారు. బాధితురాలి తండ్రి తెలిపిన వివరాల ప్రకారం నర్సంపేట సబ్ డివిజన్‌పరిధిలోని ఓ గ్రామానికి చెందిన 17 ఏళ్ల మైనర్‌యువతి కడుపునొప్పితో బాధపడుతూ నర్సంపేటలోని ఓ ప్రైవేట్ నర్సింగ్ హోంకు వెళ్లింది. స్కానింగ్ కోసం వేద స్కానింగ్ సెంటర్‌కు పంపించాడు. స్కానింగ్ సెంటర్‌లో పరీక్షలు చేసిన రేడియాలజిస్టు డాక్టర్ రావిరాల సతీష్ ప్రెగ్నెంట్‌అని కన్‌ఫం చేసి రిపోర్టుపై సంతకాలు చేసి ఇచ్చాడు. దీంతో తీవ్రంగా కుంగిపోయిన బాధితురాలి తండ్రి తమ కూతురిని హన్మకొండకు తీసుకెళ్లి వెళ్లి వైద్యపరీక్షలు చేయగా కడుపులో బ్యాడ్ టిష్యూ అని తేలిపోయింది. అక్కడ ఆపరేషన్ చేసి తొలగించాక నర్సంపేటకు వచ్చి సదరు రేడియాలజిస్ట్ డాక్టర్ నిలదీయగా తమ తప్పేమి లేదని బుకాయించారని బాధిత తండ్రి వాపోయారు. నర్సంపేట పోలీసులకు ఫిర్యాదు చేశామని, మానసికంగా తమను కుంగిపోయేలా చేసి, తప్పుడు రిపోర్టులు ఇచ్చిన డాక్టర్ పై చర్యలు తీసుకోవాలని మానవ హక్కుల కమిషన్‌ను కోరారు.

## అంబేద్కర్ విగ్రహానికి భూమిపూజ

ఖానాపురం, మార్చి 30,ప్రభాతవార్త

మండల కేంద్రంలో డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి సర్పంచ్ దాసరి రమేష్, ఎస్ఐ రఘుపతితో సోమవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఖానాపురం మండల కేంద్రంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. అంబేద్కర్ సాధించిన ఆశయ ఫలాలే నేడు ఎస్సీ ఎస్టీ బీసీ అణగారిన వర్గాలకు రాజ్యాధికారం దక్కిందని, ఆ మహనుడి విగ్రహంతోనే తనకు సరైన నివాళులు అర్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, మాజీ ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, మాజీ జడ్పిటిసి ఎల్ల జనగ్నోహన్‌రెడ్డి,అంబేద్కర్ విగ్రహ నిర్మాణ కమిటీ బాధ్యులు ముదుసు రమేష్, మర్రి శివరాజ్, రెంటాల రాజు, మర్రి రామస్వామి, మర్రి వంశీ, వల్లెపు శ్రీనివాస్, ఉప సర్పంచ్ ఉప్పు రాజు వార్డు సభ్యులు పల్నాటి నిర్మల, కందుల రమ, కామిశెట్టి లక్ష్మిశఖమూరి ముఖేష్, గుండ్లపల్లి విజయ్, వేములపల్లి వెంకటప్రసాద్ రావు, చలికంటి మల్లికార్జున్, భూక్య ప్రవతి, ఈలపోంగు కొమరమ్మ, తోటకూరి సంధ్య, ఎండి ఆజహార్, గుండ్లపల్లి మంజుల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బావులు, పైపులైన్ లు కోల్పోతున్న రైతులను ఆదుకుంటాం

**బావులు, పైపులైన్ లు కోల్పోతున్న రైతులను ఆదుకుంటాం**

**రైతులకు హామీ ఇచ్చిన జిల్లా కలెక్టర్**

**చిట్యాల, మార్చి 30 ప్రభాతవార్త:**

గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవేలో మండలంలోని నవాబుపేట గ్రామానికి చెందిన రైతుల బావులు, పైపులైన్ లు కోల్పోతున్న రైతులను ఆదుకుంటామని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హామీ ఇచ్చినట్లు రైతులు తెలిపారు. ఈ మేరకు సోమవారం జరిగిన గ్రీవెన్స్ సెల్ లో రైతులు కసిరెడ్డి రత్నాకర్ రెడ్డి, పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ కసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పింగిలి శ్రీనివాస్ రెడ్డి,



బిళ్ళ సరోత్తం రెడ్డి, నరసింహారెడ్డి, దువ్వల లక్ష్మ లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ను కలిసి వినతి పత్రం అందజేశారు. గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవేలో తమ భూములలోని పైపులైన్ లు, బావులు, విలువైన చెట్లు కోల్పోతున్నామని వినతి పత్రంలో ఏకరవు పెట్టారు. స్పందించిన జిల్లా కలెక్టర్ భూ నిర్వాసితులకు పది రోజుల్లో నష్టపరిహారం అందేలా చూస్తామని హామీ ఇచ్చినట్లు రైతులు తెలిపారు. జిల్లా కలెక్టర్ హామీతో రైతులు కృతజ్ఞతలు తెలిపారు.




## నాలుగు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

**రేగొండ మార్చి 30 ప్రభాతవార్త :**



అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న నాలుగు ట్రాక్టర్ల పై కేసు నమోదు చేసినట్లు రేగొండ ఎస్సై డి. సుధాకర్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రేగొండ మండలానికి చెందిన ట్రాక్టర్ యజమానులు కుమార్, మహేందర్, రాజేందర్, శ్రీనివాస రావులు, ట్రాక్టర్ డ్రైవర్లు నగేష్ నితిన్, రాజులు ఎలాంటి చెల్లి బాటు అయ్యే అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న సమయంలో పోలీసులు పట్టుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు సంబంధిత ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్ల పై చట్టపరమైన చర్యలు తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. అనుమతి పత్రాలు లేకుండా ఇసుక రవాణా చేసే వారిపై కఠినర్ చర్యలు తీసుకుంటామని ఎస్సై సుధాకర్ హెచ్చరించారు.

## చిదినేపల్లిలో వైభవంగా భక్త ఆంజనేయ స్వామి ద్వితీయ వార్షిక మహోత్సవం

**కాటారం, మార్చి 30, ప్రభాతవార్త**

చిదినేపల్లి గ్రామంలో వెలసిన భక్త ఆంజనేయ స్వామివారి ఆలయ ద్వితీయ వార్షిక మహోత్సవం సోమవారం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది. గ్రామ సర్పంచ్ బాల్నే జగదీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో, ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామ భక్తుల సమన్వయంతో ఈ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.

**వైభవంగా ప్రత్యేక పూజలు...:** ఈ ఉత్సవాల సందర్భంగా ఆలయంలో స్వామివారికి తెల్లవారుజాము నుంచే ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు అరవింద్ ఆచార్యుల నేతృత్వంలో శాస్త్రోక్తంగా హోమాలు, శాంతి పూజలు నిర్వహించారు. భక్తుల భజన కీర్తనలతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. స్వామివారిని దర్శించుకునేందుకు గ్రామస్తులతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు.

**అన్నదాన కార్యక్రమం:** పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామస్తులందరూ సుఖసంతోషాలతో ఉండాలని, స్వామివారి కృపాకటాక్షాలు అందరిపై ఉండాలని ఆకాంక్షి ంచారు. కార్యక్రమం దిగ్విజయంగా పూర్తయిన అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు అరవింద్ ఆచార్యులు మాట్లాడుతూ.. ఈ మహోత్సవాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన గ్రామ కమిటీకి, భక్తులకు మరియు యువతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ వేడుకలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రముఖులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## పీఏఓపై బదిలీ వేటు

**కాంట్రాక్టర్ తో గొడవలో పీఏఓ**

**ఫణి భూషణ్ కశ్యప్ పై ప్రభుత్వం చర్యలు**

**జిల్లాలో చర్చనీయాంశం అవుతున్న పీఏఓ బదిలీ**

**జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త, మార్చి 30:**

జయశంకర్ భూపాలపల్లి పే అండ్ అకౌంట్ అధికారి (పీఏఓ) ఫణి భూషణ్ కశ్యప్‌పై ప్రభుత్వం బదిలీ వేటు వేసింది. జీవో నెం. 87(5) కింది బదిలీ చేస్తూ ఫైనాన్స్ ప్రిన్సిపాల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానీయ ఉత్తర్వులు వెలువరించారు. ఈనెల 28వ తేదీన బదిలీ చేసిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సాధారణ బదిలీ అని చెబుతున్నప్పటికి కాంట్రాక్టర్ తో గొడవ జరగడం పీఏఓ ఫణి భూషణ్ కశ్యప్ బదిలీకి ప్రాధాన్యత సంతరించుకుంది. ఈనెల 25వ తేదీన కార్యాలయంలోనే పీఏఓపై కాంట్రాక్టర్ వీరేందర్ దాడిచేసిన విషయం తెలిసిందే.

## చిల్డ్రన్స్ గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం నిర్వహించిన సంకల్ప్ ప్రైమ్ స్కూల్

**భూపాలపల్లి రూరల్, మార్చి 30, ప్రభాతవార్త:**



చిల్డ్రన్స్ గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం స్థానిక సంకల్ప్ ప్రైమ్ స్కూల్లో సోమవారం స్కూల్ యాజమాన్యం కరస్పాండెంట్స్ ఎమ్ ఎస్ మూర్తి, శివ నారాయణ, ప్రిన్సిపల్ భవిత ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి భూపాలపల్లి విద్యాపిత కే సంజీవరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో విద్యార్థుల స్థితి భవిష్యత్తు పరిణామాల గురించి విద్యార్థులు నేడు వారు మొబైల్ కి అంకితమైన రోజులలో వారి దృష్టి మళ్లించి సృజనాత్మక శక్తికి ఎడ్యుకేషన్ ప్రమాణాలు పెంచుటకు కృషి చేయాలన్నారు తల్లిదండ్రుల పాత్ర విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో కీలకమని ఈ సందర్భంగా డైరెక్టర్ మూర్తి మాట్లాడారు.. బాల్య దశలో విద్యపై ఆసక్తి పెంచి గుణాత్మకమైన విద్య వినయం విధేయత నేర్పాలని ఈ సందర్భంగా మాట్లాడారు.. విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

## బెట్టింగులకు పాల్పడితే చర్యలు తప్పవు

**ఎస్ ఐ సతీష్.**



**చిట్యాల, మార్చి 30 ప్రభాతవార్త :**

యువత బెట్టింగులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై పోచంపల్లి సతీష్ హెచ్చరించారు. ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ లు ప్రారంభమైన నేపథ్యంలో ఎస్సై పోచంపల్లి సతీష్ యువత కోసం పలు రకాల సూచనలు చేశారు. ఎలాంటి వ్యయ ప్రయాసలు లేకుండా డబ్బులు సంపాదించాలనే దురాశకు పోయి జేబులు ఖాళీ చేసుకోరాదని హితవు పలికారు. బెట్టింగ్లతో పాటు ఆన్లైన్ పేకాట లకు దూరంగా ఉండాలని తెలిపారు. బెట్టింగ్లకు పాల్పడే వారిపై ప్రతి గ్రామంలో ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఉత్తమ లక్ష్యాలను ఎంచుకొని భవిష్యత్తుకు దారులు వేసుకోవాలని, తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని కోరారు. తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని అన్నారు. యువత పోలీస్ కేసుల్లో నమోదైతే ఉద్యోగాలకు, పాస్పోర్ట్ లకు అనర్హులుగా గుర్తించబడతారని అన్నారు. అసాంఘిక కార్యక లాపాలకు పాల్పడే వ్యక్తుల సమాచారం ఇవ్వాలని ఎస్సై పోచంపల్లి సతీష్ అన్నారు.

## ఉప సర్పంచ్ ల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి గా మామిడి కవిత

**రేగొండ మార్చి 30 ప్రభాతవార్త :**



ఉప సర్పంచ్ ల సంఘం రాష్ట్ర అధికారణ ప్రతినిధిగా గోరికొత్తపల్లి మండలం రామగుండాలపల్లి గ్రామ ఉప సర్పంచ్ మామిడి కవితను నియమించినట్లు ఉప సర్పంచ్ల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు రాములు, ఉపాధ్యక్షుడు బోట్ల కార్తీక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ లో జరిగిన సమావేశంలో కవితకు నియామక పత్రం అందజేశారు. తనపై నమ్మకంతో రాష్ట్ర పదవి ఇచ్చిన రాష్ట్ర కమిటీకి కవిత కృతజ్ఞతలు తెలిపారు.

## గర్భాశయ క్యాన్సర్ నివారణకే హెచ్‌పివి టికా

**14 సంవత్సరాలు నిండిన బాలికలందరూ టీకాలు తీసుకోవాలి**

**పీ.హెచ్.సి వైద్యాధికారిని డాక్టర్ హిమబిందు**

**రేగొండ మార్చి 30 ప్రభాతవార్త :**



గర్భాశయ క్యాన్సర్ నివారణకు హెచ్ పి వి టీకా పనిచేస్తుందని రేగొండ పీ. హెచ్. సి వైద్యాధికారిని డాక్టర్ హిమాబిందు అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం హ్యూమన్ పాపిలోమా వైరస్ టీకా కార్యక్రమాన్ని రేగొండ సర్పంచ్ వారణాసి మోనిక ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిని డాక్టర్ హిమాబిందు మాట్లాడారు. ప్రభుత్వం చేపట్టిన ముఖ్య ఆరోగ్య కార్యక్రమాలలో ఒకటి హెచ్ పి వి కార్యక్రమం అని అన్నారు. హెచ్పీవీ వైరస్ వల్ల కలిగే గర్భాశయ క్యాన్సర్ ను నివారించేందుకు ఇ టిక చాలా ప్రభావంతంగా పనిచేస్తుందని తెలిపారు. భవిష్యత్తులో మహిళల ఆరోగ్యాన్ని కాపాడడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హులైన వారికి ఇటీక ఉచితంగా అందించబడుతుందని అన్నారు. హెచ్ పి వి టీకా ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు అందుబాటులో ఉంటుందని అన్నారు. 14 సంవత్సరాలు నిండిన బాలికలు ఈ టీకాను తీసుకోవాలని తెలిపారు. టీకా కోసం వచ్చేముందు తప్పనిసరిగా అల్పాహారం తీసుకోవాలని అన్నారు. టీకా తీసుకునే సమయంలో బాలికలు తప్పనిసరిగా తల్లిదండ్రులతో పాటు రావాలని, ఐడి ప్రూఫ్ తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వేం నరేందర్ రెడ్డి ని కలిసిన జిల్లా కాంగ్రెస్ నాయకులు

**భూపాలపల్లి రూరల్, మార్చి 30, ప్రభాతవార్త :**

తెలంగాణ నుండి ఇటీవలే నూతనంగా రాజ్యసభ ఎంపీగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డిని వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చాడ రఘునాథ్ రెడ్డి సోమవారం హైదరాబాద్ తన నివాసంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తో కలిసి ఎంపీ వేం నరేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రామ్ నరసింహారెడ్డి, గణపురం మాజీ ఎంపీపీ రామేశ్వరరావు తదితరులు ఉన్నారు.



# రెండవ రోజుకు చేరిన ఆర్టిజన్,ఆన్‌మ్యాన్ కార్మికుల ధర్నా

మహబూబాబాద్ టౌన్,మార్చి30,ప్రభాతవార్త:

సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆర్టిజన్, ఆన్‌మ్యాన్ కార్మికులు మహబూబాబాద్ విద్యుత్ డివిజన్ కార్యాలయం వద్ద చేపట్టిన ధర్నా సోమవారానికి రెండవ రోజుకు చేరుకుంది. ధర్నాకు హాజరైన టివిఏఈ, టిజిఎన్‌పిడిసిఎల్ జెఎసి చైర్మన్ ధరావత్ సికిందర్ మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో ఒకే సర్వీస్ రూల్స్ ఎపిఎస్ఈబి ఉండాలని తెలిపారు. ఆర్టిజన్ కార్మికులకు ఒక సర్వీస్ రూల్స్, ఓఎన్‌ఎం కార్మికులకు ఒక సర్వీస్ రూల్స్ అమలు చేసి కార్మికులకు తీరని అన్యాయం చేసి వారితో



వెట్టిచాకిరి చేయించుకుంటూ రావాల్సిన ప్రమోషన్లు ఇవ్వకుండా వారిని రెగ్యులర్ చేయకుండా గత 20సంవత్సరాల నుండి చాలీచాలని వేతనాలతో ప్రతి సబ్‌స్టేషన్‌లో నలుగురు చేయాల్సిన పనిని ఇద్దరితో చేయిస్తూ మానసికంగా వేదిస్తున్నారన్నారు. ఇప్పటికైనా రెగ్యులర్ చేసి చనిపోయినటువంటి కార్మికుల కుటుంబాలకు ఉద్యోగ భద్రత కల్పించి కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ, స్పాట్ బిల్లర్లు పీస్ రేట్ కార్మికులందరిని జీవో నెంబర్ 11ప్రకారంగా కనీస వేతనం చెల్లించి వారికి కూడా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైర్మన్ అశోక్, భాస్కర్, మసూద్‌పాషా, వెంకటేశ్వర్లు, దయాకర్, శ్రీనివాస్, సారంగపాణి, హరి, శంకర్, రాణి, విజయ, గంగరాజు, ఆదిల్‌పాషా, కార్మికులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న పంట పరిశీలన

**-వ్యవసాయ అధికారి నారెడ్డి తిరుపతిరెడ్డి**

మహబూబాబాద్ అగ్రికల్చర్,మార్చి30,ప్రభాతవార్త:



మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌కు వచ్చిన మొక్కజొన్న, ధాన్యాన్ని మండల వ్యవసాయ అధికారి ఎన్.తిరుపతి రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ మొక్కజొన్న, ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయడం జరుగుతుందని రైతులు పండించిన ధాన్యాన్ని వ్యవసాయ పంట నమోదు యాప్‌లో నమోదు చేసుకొని 14శాతం తేమ కలిగిన ఆరబెట్టిన ధాన్యాన్ని ప్రభుత్వ నిబంధనల మేరకు కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులు పట్టాపాస్ పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్‌బుక్ లను కొనుగోలు సమయంలో అందజేయాలని తెలిపారు. ఈ సదవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏవో వెంట ఏఈవో పూజిత, పిఏసిఏస్ సెక్రటరీ కొక్కు ప్రమోద్, సిబ్బంది పరిశీలించారు.

## సమీకృత కూరగాయాల మార్కెట్‌ను వినియోగంలోకి తేవాలి

**-33వ వార్డు కౌన్సిలర్ అజయ్‌సారథిరెడ్డి**

మహబూబాబాద్ అగ్రికల్చర్,మార్చి30,ప్రభాతవార్త:



మున్సిపాలిటి పరిధి లో గాంధీపార్కు లో ఉన్న తాత్కాలిక కూర గాయాల మార్కెట్‌ను ఖాళీ చేయించి నూతన కూర గాయాల మార్కెట్‌ను తక్ష ణమే వినియోగంలోకి తీసుకరావాలని 33వ వార్డు కౌన్సిలర్ అజయ్ సారథిరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం గాంధీపార్కు వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటి పరిధిలోని గాంధీపార్కు లో గత ఐదు సంవత్సరాలుగా కూరగాయాల మార్కెట్‌ను కొనసాగిస్తున్నారని కోర్టు ఉత్తర్వులు ఉన్నా ఖాళీ చేయించడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు మీన మేషాలు లెక్కా ఎడుతున్నారని అన్నారు. గత 2023లో ప్రారంభి ంచిన ఇంటిగ్రేటేడ్ సమీకృత కూరగాయాల మార్కెట్‌ను తక్షణమే ప్రారంభించి ప్రస్తుతం ఉన్న కూరగాయాల మార్కెట్‌ను అక్కడకు మార్చి వ్యాపా రులకు అద్దె బారం లేకుండా చూడాలన్నారు. గాంధీ పార్కులోని అంబేద్కర్ భవనాన్ని అభివృద్ధి చేయాలన్నారు. తక్షణమే గాంధీ పార్కుకు విముక్తి కలిగించకపోతే ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పెరుగు కుమార్, కౌన్సిలర్‌లు రేషపల్లి నవీన్, నర్ర సంధ్యాశ్రావణ్, వెలుగు శ్రావణ్, అశక్, రమేష్, లింగనాయక్, వేణు, శంకర్, నాగార్జున, పాల్, కవిత, సునిత, వెంకటేశ్వర్లు, వెంకటరమణ, వెంకటేష్, రమేష్, రవి, యూసుఫ్, రవిచంద్రబోస్, నాగేంద్రబాబు, ఉస్మాన్, అనిల్ పాల్గొన్నారు.

## ప్రజాపాలన ప్రగతిపై పల్లెల్లో సమీక్ష

**విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపు**

**లబ్ధిదారుల జాబితాలను పారదర్శకంగా ప్రదర్శించాలి**

**గ్రామసభలకు పక్కాగా షెడ్యూల్ రూపొందించండి**

**అధికారులకు కలెక్టర్ సూచన**



ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 2వ తేదీన అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించేందుకు సమగ్ర ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామసభలను సమర్థవంతంగా నిర్వహించి, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల పురోగతిని ప్రజలకు తెలియజేయాలని పేర్కొన్నారు. గ్రామసభల్లో ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారుల వివరాలను పారదర్శకంగా ప్రదర్శించాలని అధికారులకు సూచించారు. గ్రామ సభలు నిర్వహణకు ముందస్తుగానే షెడ్యూల్ తయారు చేసి పంచాయతి కార్యదర్శులకు సమాచారం ఇవ్వాలని స్పష్టం చేశారు. నిర్దేశించిన ప్రాంతంలో గ్రామసభలు నిర్వహణతో పాటు గ్రామంలో ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారుల జాభితా చదివి వినిపించాలని ఆదేశించారు. కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్‌అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి ్రి, ఆర్డిఓ హరికృష్ణ, పంచాయతీ అధికారి శ్రీలత పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు చర్యలు చేపట్టాలి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**జిల్లా ప్రజావాణిలో 70 దరఖాస్తుల స్వీకరణ**

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

ప్రజావాణిలో సమస్య పరిష్కారానికి ప్రజలు అందచేసిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు నుండి మొత్తం 70 దరఖాస్తులు స్వీకరించి సంబంధిత శాఖల అధికారులకు 3ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. అందిన ప్రతి దరఖాస్తును నిశితంగా పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని పరిష్కార స్వభావం దరఖాస్తు దారునికి తెలియచేయాలని ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు వచ్చే సోమవారం నిర్వహించనున్న ప్రజావాణి నాటికి పూర్తిగా పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం సుదూర ప్రాంతాల నుంచి కార్యాలయానికి వస్తున్నారని, వారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అధికారులు ప్రాధాన్యతతో స్పందించాలని ఆయన సూచించారు.దరఖాస్తుల పరిష్కారంలో ఎటువంటి పర్యవేక్షణ లోపం ఉన్నా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి ్రి, ఆర్డీఓ హరికృష్ణ, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## మాజీ సర్పంచ్‌ల అక్రమ అరెస్ట్‌లను ఖండించాలి

గార్ల,మార్చి30,ప్రభాతవార్త:




గత ప్రభుత్వ హయాంలో సర్పంచ్‌లకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని కోరుతూ ఛలో అసెంబ్లీకి వెళ్తున్న మాజీ సర్పంచ్‌ల అక్రమ అరెస్ట్‌లను ఖండించాలని మాజీ సర్పంచ్‌లు బాలునాయక్, సక్రు, జ్యోతినర్సింహ కోరారు. సోమవారం వారు మాట్లాడుతూ అప్పులు చేసి గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం పనులు చేశామని, ప్రస్తుత ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చి నేటి వరకు అమలు చేయలేదని, తెచ్చిన అప్పులకు వడ్డీలు పెరిగి చెల్లించే స్తోమత లేక ఆర్థిక ఇబ్బందులతో కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే పెండింగ్ బిల్లులు చెల్లించి మాజీ సర్పంచ్‌లను ఆదుకోవాలని కోరారు. అక్రమ అరెస్ట్‌లను తీవ్రంగా ఖండిస్తున్నట్లు మాజీ సర్పంచ్ కుసిని బాబురావు తెలిపారు. అరెస్ట్ అయిన మాజీ సర్పంచ్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## జనగణనను సమర్ధవంతంగా నిర్వహించాలి

**-డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ భారతి హోళీకేరి**

మహబూబాబాద్ టౌన్,మార్చి30,ప్రభాతవార్త:

జనగణను సమర్ధవంతంగా నిర్వహించాలని రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ భారతి హోళీకేరి అన్నారు. సోమవారం హైద్రాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల కలెక్టర్‌లతో మాట్లాడుతూ జిల్లాస్థాయిలో చేపట్టాల్సిన ముందస్తు ఏర్పాట్లు, సిబ్బంది శిక్షణ, డేటా సేకరణ విధానాలు వంటి అంశాలపై కలెక్టర్లకు సూచనలు అందించారు. ప్రభుత్వ మార్గదర్శకత్వాలకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి గణన చేపట్టాలన్నారు. యాప్ నిర్వహణలో ఎటువంటి సాంకేతిక సమస్యలు తలెత్తినా వెంటనే పరిష్కరించి ప్రక్రియ సజావుగా సాగేలా అధికారులు కృషిచేయాలన్నారు. మండలాల వారిగా ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్ల నియామకం చేపట్టాలని అన్నారు. ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్‌లో మహబూబాబాద్ నుండి కలెక్టర్ స్నేహాశబరీష్ పాల్గొని జిల్లా పరిధిలో సెన్సస్ కార్యక్రమం విజయవంతం అయ్యేలా అన్ని చర్యలు తీసుకుంటామని ఇప్పటికే శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జెసి అనిల్‌కుమార్, సిపిఓ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# వార్త పడింది.. పేరు మారింది

## వార్త దినపత్రిక ఎఫెక్ట్

### గేటుపై ఇనుగుర్తి స్పెల్లింగ్ సవరింపు

### వార్తా కథనంతో స్పందించిన ప్రిన్సిపాల్, అధ్యాపకులు వార్త కు కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు

*ఇనుగుర్తి, మార్చి 30, ప్రభాతవార్త:*

అక్షర దోషాలతో దర్శనమిస్తూ విమర్శల పాలైన ఇనుగుర్తి సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ప్రవేశ ద్వారం ఎట్టకేలకు సరిదిద్దబడింది. గురుకులం సిబ్బంది నిరక్ష్యాన్ని ఎండగడుతూ వార్త దినపత్రికలో ప్రచురితమైన కథనానికి పాఠశాల యాజమాన్యం తక్షణమే స్పందించింది. మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రంలోని బాలికల గురుకుల పాఠశాల/కళాశాల ప్రధాన గేటుపై ఇనుగుర్తి స్పెల్లింగ్ ఇంగ్లీష్ లో తప్పుగా రాయించడం, దానిని రోజూ చూస్తున్నా అధ్యాపకులు, ప్రిన్సిపాల్ పట్టించుకోకపోవడంపై వార్త దినపత్రికలో మార్చి 29వ తేదీన ప్రత్యేక వార్త ప్రచురితమైన విషయం తెలిసిందే. ఈ కథనం చూసిన వెంటనే అప్రమత్తమైన ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తమ తప్పును గుర్తించారు. తక్షణమే స్పందించి సోమవారం నాడు గేటుపై ఉన్న అక్షర దోషాన్ని సరిచేయించారు. విద్యార్థులకు ఆదర్శంగా నిలవాల్సిన ఆంగ్ల మాధ్యమ విద్యాసంస్థలోనే ఇలాంటి నిరక్ష్యం తగదని, పత్రిక బాధ్యతాయుతంగా ప్రచురించిన "వార్త" కథనం వల్లే ఈ సత్వర మార్పు సాధ్యమైందని గ్రామ ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సమస్యను వెలుగులోకి తెచ్చి, గురుకుల అధికారుల కళ్లు తెరిపించి ఇనుగుర్తి స్పెల్లింగ్ సరిచేసేందుకు దోహదపడిన వార్త దినపత్రికకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గురుకులం సిబ్బంది ఇకముందు కూడా ఎలాంటి నిరక్ష్యాల్లకు తావివ్వకుండా, పాఠశాల నిర్వహణపై, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంపై పూర్తి దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.



# నాణ్యత లేని కోడిగుడ్ల వాహనం పట్టివేత

### వాహనాన్ని పోలీస్ స్టేషన్ కు తరలించిన ఎమ్మార్వో

*ఇనుగుర్తి, మార్చి 30, ప్రభాతవార్త:*

అంగన్ వాడీ కేంద్రాలలో పంపిణీ చేయడానికి పనికిరాని, నాణ్యత లేని కోడిగుడ్లను అక్రమంగా తీసుకువచ్చి ప్రజలకు తక్కువ ధరకు విక్రయిస్తున్న వ్యక్తిని రెవెన్యూ అధికారులు పట్టుకున్న ఘటన ఇనుగుర్తి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మండలంలోని చిన్న నాగారం గ్రామంలో సోమవారం నాడు "కిషోర్ ఎగ్ సప్లయర్స్" పేరుతో ఉన్న టాటా ఏసీ వాహనంలో ఇద్దరు వ్యక్తులు గ్రామ ప్రజలకు గుడ్లను విక్రయిస్తున్నారు. కొనడానికి వచ్చిన గ్రామ ప్రజలు గుడ్ల పరిమాణం చిన్నగా ఉండటం, తక్కువ ధరకు విక్రయిస్తుండటం, అంతేగాక గుడ్లపై అంగన్ వాడీ డిపార్ట్ మెంట్ సరఫరా చేసే ముద్రలు ఉండటం పట్ల అనుమానం వ్యక్తం చేసి స్థానిక రెవెన్యూ అధికారులకు సమాచారం ఇవ్వగా అధికారులు వాహనంలో గుడ్లను విక్రయిస్తున్న వ్యక్తులను విచారించి వెంటనే ఇనుగుర్తి ఎమ్మార్వో కార్యాలయానికి తరలించారు. ఎమ్మార్వో శ్రీనివాసులు గుడ్లను అమ్మే వ్యక్తిని విచారించగా.. రంగారెడ్డి జిల్లాకు చెందిన ఓ కోళ్ళ ఫామ్ నుండి గుడ్లను తీసుకువచ్చినట్లు సదరు వ్యక్తి స్పష్టం చేశారు. అంతేగాక అంగన్ వాడీ కేంద్రాలకు సరఫరా చేయడానికి వీలుకాకుండా తక్కువ బరువు ఉన్నందున ఆ గుడ్లను రిజెక్ట్ చేసినందునే ఫామ్ వారి అనుమతితో గ్రామాలల్లో తక్కువ ధరకు (ఒక కేస్ 60 నుండి 70 రూపాయలకు) విక్రయిస్తున్నట్లు అమ్మే వ్యక్తి అధికారులతో తెలుపగా.. అంగన్ వాడీ ముద్రలున్న గుడ్లను పంపిణీ చేయడమేంటని, నాణ్యత లేని గుడ్లను ప్రజలకు అమ్మడం వల్ల అనారోగ్యానికి గురయ్యే ప్రమాదముందని, కోళ్ళ ఫామ్ నుండి అనుమతి పత్రాలను చూపించాలని, వాటిని పరిశీలించాకే వాహనాన్ని విడుదల చేస్తామని ఎమ్మార్వో స్పష్టం చేసి స్థానిక పోలీస్ స్టేషన్ కు వాహనాన్ని తరలించారు.







# కేయూ 2026-27 వార్షిక బడ్జెట్ 331.99 కోట్లు

*ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 30 ప్రభాతవార్త :*

కాకతీయ విశ్వవిద్యాలయం 2026 - 27ఆర్థిక సంవత్సరానికి రూ.331.99 కోట్లతో అంచనా బడ్జెట్‌ను ప్రతిపాదించింది. సోమవారం వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి అధ్యక్షతన విశ్వవిద్యాలయ సెనెట్‌హాల్‌లో జరిగిన 41వ అకాడమిక్ సెనెట్ సమావేశంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం, అకాడమిక్ సెనెట్ సభ్యుల సమక్షంలో విశ్వవిద్యాలయ అర్థశాస్త్ర విభాగ ఆచార్యులు, సోషల్ సైన్సెస్, ఆర్ట్స్ విభాగాల డీన్, దూర విద్యాకేంద్ర సంచాలకులు, పాలకమండలి సభ్యులు ఆచార్య బి.సురేష్ లాల్ బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. సంవత్సరంపాటు ఉద్యోగుల వేతనాలు, విశ్రాంత ఉద్యోగుల పెన్షన్‌లు, ఉద్యోగ విరమణ భత్యాలు, నిర్వహణ ఖర్చులు, పరిక్షలు, అభివృద్ధి కార్యక్రమాలకు, ఇతర ఖర్చులుకు రూ.355.90కోట్లు కేటాయించారు. మొత్తం బడ్జెట్‌లో రాష్ట్ర ప్రభుత్వ నుంచి గ్రాంట్ ఇన్ ఎయిడ్ రూపంలో రూ.205.47 కోట్లు కాగ, ఇతర వనరులు నుంచి రూ.126.52కోట్లు రాబడి వస్తుందని అంచనా వేశారు. వీటిలో ఉన్నత విద్యా మండలి నుంచి సెమినార్‌ల నిమిత్తం 10లక్షలు, ఇతరాల నుంచి 15.50లక్షలు, అకాడమిక్ ట్యుషన్ ఫీజుల రూపంలో రూ.8.33 కోట్లు, అంతర్గత వనురులు ద్వార రూ.41.41కోట్లు, ఇతర పద్దులద్వార 21.56కోట్లు, పరిక్షల విభాగం నుంచి 49.64కోట్లు ముఖ్యంగా ఉన్నాయి. ఖర్చులను, రాబడులను ఆచార్య సురేష్ లాల్8 అంశాల్లో చూపించారు. అదే సమయంలో రూ.2.16 కోట్లు లోటు ఉంటుంది అని వెల్లడించారు. ఉద్యోగుల జీతాలకు, పెన్షన్‌లకు రూ.169.96 కోట్లు, నిర్వహణకు కార్యక్రమాలకు 10.34కోట్లు, పరిక్షలకు 54.88కోట్లు, అకాడమిక్ కార్యక్రమాలకు 13.68కోట్లు, అబివృద్ధి కార్యక్రమాలకు 97.44 కోట్లు, అప్పులు ఇతరాలకు 1.75కోట్లు, కరువు బత్యనికి 8.40కోట్లు వెచ్చిస్తున్నట్టు తెలిపారు. వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి తనరిపోర్ట్‌లో విశ్వవిద్యాలయ అబివృద్ధి లో అందరి కృషి ఉందన్నారు. బాధ్యతతో విశ్వవిద్యాలయాని ముందుకు తీసుకోని వేల్లుతున్నామని, 2026లో విశ్వవిద్యాలయం స్వర్ణోత్సవ సంవత్సరంలోనికి అడుగు పెట్టిందని, ఆ సందర్భంగా అకాడమిక్ కార్యక్రమాలు (గోల్డెన్ జూబిలీ లో భాగంగా) జరుగుతున్నాయన్నారు. ఈ సమావేశంలో పాలకమండలి సభ్యులు డాక్టర్ బి.రమ, డాక్టర్ ఎన్.సుదర్శన్, డాక్టర్ చిర్రారాజు, ఆచార్య ఎం.నవీన్, డాక్టర్ బి. సుకుమారితో పాటు డీన్‌లు ఆచార్య రాజేందర్ కట్ల, ఆచార్య ఎన్. ప్రసాద్, ఆచార్య ఎం.సదానందం, ప్రిన్సిపాల్ ఆచార్య టి. మనోహర్, ఆచార్య కృష్ణ వేణి, ఆచార్య ఎన్ రమణ, ఆచార్య కే. భిక్షాలు, ఆచార్య ఎస్. జ్యోతి, డాక్టర్ భాస్కర్, డాక్టర్ నల్లాని శ్రీనివాస్, డాక్టర్ గోపి, డాక్టర్ బి.ఎస్.ఎల్. సోజన్య, అకాడమిక్ సెనెట్ సభ్యులు గొల్లపూడి జగదీశ్, మాణిక్యం పాల్గొన్నారు.









## ప్రజా సమస్యల తక్షణ పరిష్కారమే లక్ష్యం...

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్‌బాధితుల ఫిర్యాదులపై ఎస్పీ స్పాట్ రియాక్షన్...

### నిర్భయంగా పోలీసు సేవలను వినియోగించుకోండి.. జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ పిలుపు..

### ప్రజాదివాస్ లో 20 ఫిర్యాదులు స్వీకరణ

*ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ప్రజాదివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వచ్చిన పిర్యాదుదారుల నుండి మొత్తం 20 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజల సమస్యలను శ్రద్ధగా విని, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు తక్షణ సూచనలు జారీ చేశారు. ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తూ, సంబంధిత పోలీస్ స్టేషన్ల సిఐలు, ఎస్ఐలతో నేరుగా మాట్లాడి సమస్యల పరిష్కారానికి అవసరమైన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... ప్రజలు ఎలాంటి పైరవీలు లేకుండా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా నిర్భయంగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. చట్టబద్ధమైన విధానంలోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని, శాంతి భద్రతలను కాపాడుతూ ప్రజలకు మరింత చేరువగా ఉండడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజాదివాస్ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి, సంబంధిత అధికారుల సహకారంతో వాటిని త్వరితగతిన పరిష్కరిస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు.



## నేడు వరంగల్ I డిపోలో డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం

*మార్చి 30, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

నేడు మంగళవారం 31032026 న టిజిఎస్ ఆర్టిసి వరంగల్ 1 డిపోలో ప్రయాణికుల సౌకర్యార్థం డయల్ యువర్ డి ఎం ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ పుప్పాల అర్పిత ఒక ప్రకటనలో తెలియజేశారు. మంగళవారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు 9959226047 ఫోన్ నెంబర్ కు సంప్రదించాలని కోరారు. ముఖ్యంగా హైదరాబాద్, నిజామాబాద్, సిద్దిపేట, పాలకుర్తి, తరిగొప్పుల తదితర రూట్లలో ప్రయాణించే ప్రయాణికులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ సలహాలు, సూచనలు తెలియజేసి డిపో అభివృద్ధికి తోడ్పవలసిందిగా డిపో మేనేజర్ పుప్పాల అర్పిత ఒక ప్రకటనలో కోరారు.

## క్రీడా మైదానం లేదు ... ఇండోర్ స్టేడియం లేదు

**కేసముద్రం, మార్చి 30, ప్రభాతవార్త**

ఇటీవలే మున్సిపాలిటీగా నిలిచిన కేసముద్రం మండలం అన్ని హంగులతో మండల అభివృద్ధి లక్ష్యంగా రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి నేతృత్వంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు. కేసముద్రంలో ఆసియా ఖండంలోనే పేరుగాంచిన వ్యవసాయ మార్కెట్ ఉంది. దీనికి తోడుగా సెంట్రల్ లైటింగ్. డిగ్రీ కాలేజ్.. పాలిటెక్నిక్ కాలేజ్.. 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి.. జూనియర్ కాలేజ్ గురుకులాలు... ఇలాంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. కానీ క్రీడాకారులకు క్రీడ మైదానం లేక క్రీడాకారులు నిరుత్సాహానికి గురవుతున్నారు. క్రీడలకు పుట్టినిల్లుగా ఉన్న మండలంలో అనేకమంది క్రీడాకారులు బాస్కెట్బాల్, నెట్ బాల్, హాకీ, కోకో,కబడ్డీ క్రీడలలో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో అనేకమంది క్రీడాకారులు రాణిస్తూ ప్రభుత్వ ఉద్యోగాలలో పనిచేస్తున్నారు. మండలంలో ఆణిముత్యం లాంటి క్రీడాకారులు అనేకమంది ఉన్నప్పటికీ క్రీడా మైదానం లేక క్రీడలు ఆడలేక పోతున్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని కేసముద్రంలోఇండోర్ స్టేడియం ఏర్పాటు చేయాలని క్రీడాకారులు కోరుతున్నారు. ప్రతి సంవత్సరం హాకీ రాష్ట్రస్థాయిలో క్రీడలకు పెద్దపీట వేస్తున్న క్రమంలో క్రీడా మైదానం లేకపోయేసరికి క్రీడలు తమదైన శైలిలో నిర్వహించలేకపోతున్నారు. ఇటీవలే కేలో ఇండియా కోచింగ్ క్యాంప్ మండలానికి వచ్చినప్పటికీ కార్యరూపం మాత్రం దాల్చలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం క్రీడాకారులకు మినీ స్టేడియాన్ని, ఇండోర్ స్టేడియాన్ని నిర్మించి క్రీడాకారులకు పెద్దపీటవేయాలని ప్రజలు, క్రీడాకారులు కోరుకుంటున్నారు. ప్రజలకు వాకింగ్, వ్యాయామం, ఓపెన్ జిమ్ లు ఏర్పాటు చేయాలి. మైదానం లేకపోయేసరికి రోడ్ల వెంట వాకింగ్ చేస్తుంటే అనేక సందర్భాల్లో రోడ్డు ప్రమాదాలు జరిగ సంఘటనలు ఉన్నాయి. ఇదిలా ఉండగా సరైన క్రీడామైదానం లేని కారణంగా క్రీడాకారులకు శిక్షణ ఇవ్వలేకపోతున్నామని దీనిని దృష్టిలో ఉంచుకొని కేసముద్రం హై స్కూల్ మైదానాన్ని చదనుచేసి క్రీడాకారులకు అందుబాటులోకి తెచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని పిడి కొమ్ము రాజేందర్ విజ్ఞప్తి చేశారు.

## కాళేశ్వర దేవస్థాన డైరెక్టర్‌గా బీసుల నర్సయ్య నియామకం..

### మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపిన గారెపల్లి గ్రామస్తులు..దేవస్థాన అభివృద్ధికి కృషి చేస్తా...

### నూతన డైరెక్టర్ బీసుల నర్సయ్య

**కాటారం, మార్చి 30, ప్రభాతవార్త**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థాన నూతన పాలకమండలి డైరెక్టర్‌గా గారెపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు బీసుల నర్సయ్య నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో గారెపల్లి గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. తమ గ్రామ వ్యక్తికి ఈ గౌరవప్రదమైన పదవి దక్కడం పట్ల గారెపల్లి గ్రామ ప్రజలు మరియు కాంగ్రెస్ కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. బీసుల నర్సయ్య నియామకానికి సహకరించిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకి, అలాగే టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీను బాబుకి గారెపల్లి గ్రామ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులు మాట్లాడుతూ... పార్టీ కోసం కష్టపడి పనిచేసే కార్యకర్తలకు తగిన గుర్తింపు లభిస్తుందని అనడానికి నర్సయ్య నియామకమే నిదర్శనమని పేర్కొన్నారు. మంత్రి శ్రీధర్ బాబు ఆశీస్సులతో కాళేశ్వర క్షేత్ర అభివృద్ధిలో నర్సయ్య చురుకైన పాత్ర పోషిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన మంత్రి శ్రీధర్ బాబుకి, శ్రీను బాబుకి బీసుల నర్సయ్య కృతజ్ఞతలు తెలుపుతూ, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంలో తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.



## ఏఐకేఎంఎస్ సభకు తరలి రావాలి

**గూడూరు, మార్చి 30, ప్రభాతవార్త**

వచ్చేనెల 4 నుండి రెండు రోజులపాటు గుంటూరులో నిర్వహించనున్న అఖిల భారత రైతు కూలి సంఘం (ఏఐకెఎంఎస్) జాతీయ జనరల్ కౌన్సిల్ ను జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొగిలి ప్రతాపరెడ్డి కోరారు. ఈ మేరకు స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు



చేసిన కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడుతూఈ జనరల్ కౌన్సిల్ లో దేశ వ్యాప్తంగా వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సంక్షోభం పరిస్థితులు పై చర్చించి భవిష్యత్ కార్యాచరణను రూపొందించుకోవడం జరుగుతుందన్నారు. దేశంలో రైతులు, కూలీలు, పీడిత ప్రజానీకం ఎదుర్కొంటున్న సమస్యల పై, రైతాంగ పంటలకు గిట్టుబాటు ధరలకై ఏఐకేఎంఎస్ నిరంతరం ఉద్యమిస్తుందని అన్నారు. ప్రభుత్వాలు ఎన్ని మారిన పేదల బ్రతుకులు బాగుపడడం లేదని, వ్యవసాయక విప్లవ సాధనకై రైతులు, కూలీలు, పీడిత ప్రజలు ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం ఎల్ ) న్యూడెమోక్రసీ పార్టీ దాని అనుబంధ సంఘాల నాయకులు జోగ రణధీర్ , సాంబరాజు, పడిగే శ్రీను, భూక్యా వాగ్య, పర్శా , జే మధు, ఎస్ కే బాబన్న, సాజిద్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ళను ప్రారంభించిన డిసిసి అధ్యక్షురాలు

**గూడూరు, మార్చి 30, ప్రభాతవార్త**

మండలంలోని గాజులగట్టు గ్రామంలో సోమవారం నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో మానుకోట డిసిసి అధ్యక్షురాలు



భూక్య ఉమా మురళినాయక్ పాల్గొని రిబ్బన్ కట్ చేసి లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాతూ కాంగ్రెస్ ప్రభుత్వ ఆరు గ్యారంటీలలో భాగంగా పేదలకు సొంత ఇంటి కల నెరవేరాలనే దృఢ సంకల్పంతో సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే మురళినాయక్ అండదండలతో నియోజకవర్గంలో మొదటి విడతలో అనేక మంది పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు మాధవపెద్ది రమేష్ చందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు చిట్టే వెంకటేశ్వర్లు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొల్లికొండ మధు, డిసిసి కార్యదర్శి కొమ్మాలు నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీపాల్ రెడ్డ, ఏఎంసి వైస్ చైర్మన్ నరేష్ రెడ్డి, సర్పంచ్ బట్టు మోనికసుదీర్, ఉప సర్పంచ్ బోడ రవి, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఏలికట్టే వెంకన్న, మాజీ సర్పంచ్ పడిగే వసంత రమేష్, ఏలికట్టే కార్తీక్, చంద్రమోళి, డి ఎస్ బాలు, గుర్రం సుదర్శన్, వార్డు మెంబర్ కామగాని లతా శ్రీనివాస్, శ్రీనివాస్ చారి, సుభాష్, నాగరాజు, ప్రభాకర్, సాయి, ఏకాంబరం, జావిద్ పాషా పాల్గొన్నారు.

## అడిషనల్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేత....

**కేసముద్రం మార్చి 30 ప్రభాతవార్త.....**

. మండలంలోని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం, ఉప్పరపల్లి పర్సన్ ఇంచార్జ్ జెనిగల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా మహబూబాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ అనిల్ కుమార్ ని కలిసి ఉప్పరపల్లి గ్రామ పరిధిలోని వడ్డెర కుంట ఆక్రమణకు గురి అయిందని వారికి వివరించి మరియు మా మత్స్యకారులు జీవనోపాధిని కోల్పోయామని తెలియజేసి, ఆక్రమణకు గురైన వడ్డెర కుంటను కబ్జాదారుల కోరల నుంచి విడిపించి, మా మత్స్యకారులకు జీవనోపాధిని కలిగించాలని వినతిపత్రం అందజేశారు. అడిషనల్ కలెక్టర్ వెంటనే స్పందించి వారం రోజులలో సమస్యకు పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు భువనగిరి ఉప్పలయ్య, అంకిరెడ్డి యాకయ్య, శాగంటి రాములు, జెనిగల చంద్రయ్య, వెంకటేశ్వర్లు, వీరయ్య, సురేష్, వెంకన్న, లక్ష్మయ్య, రాజుకుమార్, రాజు, శ్రీనివాస్, ఉపేందర్






## గూడూరు సిఐగా వినయ్ కుమార్

**గూడూరు, మార్చి 30, ప్రభాతవార్త**



గూడూరు సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా వర్స వినయ్ కుమార్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ సిఐ గా పనిచేసిన సూర్య ప్రకాష్ వేరే ప్రాంతానికి బదిలీ కాగా వినయ్ కుమార్ విధుల్లో చేరారు. ఈ సందర్భంగా సర్కిల్ ఎస్సైలు, సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు.

## తీగలవేణి పీ హెచ్ సి లో మెగా హెల్త్ క్యాంప్

**గూడూరు, మార్చి 30, ప్రభాతవార్త**

మండలంలోని తీగలవేణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం మెగా స్పెషల్ హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ప్రజా పాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ సారంగం



పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన ఈ మెగా ప్రత్యేక వైద్య శిబిరాన్ని సర్పంచ్ దారావత్ రాజు, ఉప సర్పంచ్ జాటోత్ శోభ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ ప్రాధాన్యతని, నిపుణులైన వైద్యులతో స్థానికంగానే ఉచిత వైద్య సేవలు అందించడం శుభపరిణా మమని కొనియాడారు. కాగా ఈ శిబిరంలో, జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, స్త్రీ వైద్య నిపుణులు, కంటి, దంత, శిశు వైద్య నిపుణులు పాల్గొని 132 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ రాంబాబు, ప్రత్యేక వైద్య నిపుణులు అపూర్వ, పూజిత, కార్తీక్, శ్రీవల్లి, రాజ్ కుమార్, ఓం ప్రకాష్, సిబ్బంది కె.వి.రాజు, లోక్య, రమేష్, శానుబేగం, ఉమామణి, ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పితృ వియోగానికి గురైన మిత్రుడికి సాయం

**గూడూరు, మార్చి 30, ప్రభాతవార్త**

గూడూరు మేజర్ పంచాయతీలో ఎంపీడబ్ల్యూగా విధులు నిర్వహిస్తున్న కసరబోయిన వీరమల్లు తండ్రి కొమరయ్య ఇటీవల మృతి చెందగా వీరమల్లు అయ్యప్ప మాల ధారణ మిత్రులు సోమవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కొమరయ్య చిత్రపటం వద్ద నివాళులర్పించి తమ వంతుగా రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో సమ్మెట స్వామి, దారం శ్రీను, కల్వల రంజిత్, కందికొండ శ్రీను, పానుగంటి అజయ్, రాసమల్ల వెంకన్న, యోగి పాల్గొన్నారు.



# ఎమ్మారై ఏర్పాటులో జాప్యంపై కలెక్టర్ సీరియస్

**ఏప్రిల్ 8 లోపు పూర్తికావాలని ఆదేశం**

**ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్‌పై కలెక్టర్ రాహుల్ శర్మ ఆగ్రహం**

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఎమ్మారై యంత్రం ఏర్పాటు పనుల్లో ఆలస్యం జరుగుతున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకునిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో ఎమ్మారై యంత్రం ఏర్పాటు పురోగతిపై రెవెన్యూ, ప్రణాళిక, వైద్య మరియు టిజిఎంఐడిసి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అవసరమైన పరికరాల కొనుగోలుకు అడ్వాన్స్ మంజూరు చేశామని, పనుల్లో జాప్యం జరిగితే సహించమని హెచ్చరించారు. ఎమ్మారై యంత్రం ఏర్పాటు పనులను వేగవంతం చేసి, ఏప్రిల్ 8వ తేదీ నాటికి పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అలాగే, పనుల పురోగతిని ఆర్డీఓ క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని సూచించారు. సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్దేశిత గడువులోపు పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డిఓ హరికృష్ణ, సీపీఓ జవహర్, ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు డా రాజేంద్ర ప్రసాద్, టిజిఎంఐడిసి ఏఈ రవి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మిర్చి రైతులకు దక్కని ధరలు

**మిర్చి ధరల వ్యత్యాసం పై రైతుల ఆగ్రహం**

**సిండికేట్ గా మారారంటూ రైతుల ఆరోపణలు**

వరంగల్ సిటి మార్చి30 ప్రభాతవార్త







వరంగల్ మార్కెట్ లో మిర్చి రైతులకు అనుకున్న మేరకు ధరలు పలకకపోవడం తో ఇబ్బందులు పడ్డారు. నిలకడలేని ధరలతో మిర్చి రైతులు నష్టపోతున్నారు. వివిధ ప్రాంతాల నుంచి ఏనుమాముల మార్కెట్ కు తీసుకొచ్చిన మిర్చికి సరైన ధర లభించడంలేదు. మిర్చి కొనుగోళ్లలో వ్యాపారులు, అడ్తి దారులు కలిసి ధరల్లో వ్యత్యాసం సృష్టించారని రైతులు ఆరోపిస్తున్నారు. మార్కెట్ అధికారులు నిర్ణయించిన ధరలు పేరుకు మాత్రమే తప్ప నిర్ణయించిన ధరలకు కచ్చిత ధరలు పలకడంలేదని రైతులు అంటున్నారు. ఇక కౌలు రైతులు ఒక ఎకరానికి కౌలు కింద రూ.40వేలు చెల్లించాల్సి వస్తోందని పలువురు కౌలు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక్కో రకం మిర్చికి ఎకరానికి పెట్టుబడి కోసం రూ.70 వేల నుంచి రూ.1.50 లక్షల వరకు ఖర్చు వస్తోందని, కానీ రైతుల పెట్టుబడి, కష్టానికి తగ్గట్లుగా సరుకు అమ్మితే ఆదాయం రావడం లేదని వాపోతున్నారు. సోమవారం 341 రకం మిర్చికి ధర గరిష్టంగా రూ. 20600 ధర పలకగా ఉండగా రూ. 21000వేలు మాత్రమే ధర పలికిందని రేగొండ మండలం బాగిర్దిపేటకు చెందిన మేరుగు కొమురయ్య అనే రైతు తెలిపారు. అదే 341 రకం మిర్చికి క్వింటాల్ కు ధర 20,600 పలుకగా తనకు రూ. 18వేలు మాత్రమే పలికిందని బెగుళూర్ కు చెందిన సుమన్ కర్నె అనే రైతు పేర్కొన్నారు. ఈ నెల 2న వండర్ హాట్ మిర్చికి రూ.34వేలు, 341రకం మిర్చికి రూ. 21వేలు, దీపిక మిర్చికి రూ.29,500, దేశి మిర్చికి రూ.41వేలు, తేజ మిర్చికి రూ. 19,050 పలుకడం గమనార్హం. కాగా సోమవారం వండర్ హాట్ మిర్చికి రూ.30వేలు, 341రకం మిర్చికి రూ. 20,600 వేలు, దీపిక మిర్చికి రూ.26,500, దేశి మిర్చికి రూ.37వేలు, తేజ మిర్చికి రూ. 19,250 పలికాయి. ఏనుమాముల మార్కెట్ కు సోమవారం 50వేల మిర్చి బస్తాలు వచ్చాయి. అయితే బస్తాలు భారీ సంఖ్యలో వచ్చినప్పుడల్లా వ్యాపారులు, అడ్తిదారులు సిండికేట్ అవుతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. కాగా వ్యాపారులు అడిగిన ధరకు మిర్చి అమ్మడం తప్పడంలేదని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. కొనుగోలు దారులు మార్కెట్ నిర్ణయించిన ధర కంటే రూ. 3 నుంచి రూ.5 వేలు తక్కువకు అడుగుతున్నారని ఆరోపిస్తున్నారు. అధికారులు, వ్యాపారులు, అడ్తిదారులు ,హమాలీల మధ్య రైతులే నలిగిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్ లో తప్పనిసరి పరిస్థితుల్లో అమ్ముకోవాల్సి వస్తోందని రైతులు చెబుతున్నారు.

# ప్రజావాణి ధరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి

**-జిల్లా కలెక్టర్ స్నేహాశబరీష్**

మహబూబాబాద్ టౌన్, మార్చి30, ప్రభాతవార్త:



ప్రజావాణిలో వచ్చిన ప్రతి ధరఖాస్తును సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ స్నేహాశబరీష్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో జిల్లా అధనపు కలెక్టర్ అనిల్‌కుమార్, ఆర్డివో కృష్ణవేణిలతో కలసి ధరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఇనుగుర్తి మండలం చిన్నముప్పారం గ్రామానికి చెందిన గుండ్ల ఉపేందర్ తాను అనేక సంవత్సరాలుగా సాగు చేస్తున్న భూమి ఇతరుల పేరు మీద పట్టా మార్పు జరిగిందని తక్షణమే తన భూమి తనపేరు మీద మార్పు చేసి పట్టా ఇవ్వాలని కోరారు. గంగారం మండలం దుబ్బగూడెం గ్రామానికి చెందిన వారు తమ గ్రామంలో ఉన్న ఫర్టిలైజర్ దుకాణ యాజమానులు అధిక ధరలకు మందులను విక్రయిస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజవాణిలో మొత్తంగా 168ధరఖాస్తులు రాగా పరిష్కార నిమిత్తం ఆయా శాఖల అధికారులకు అందజేసినట్లు తెలిపారు. ఈ ప్రజావాణిలో డిఆర్డివో ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదనరాజు, జెడ్పిసీఈవో పురుషోత్తం, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా రక్షణలో పోలీసుల చూపు

**వర్ధన్నపేటలో అరైవ్ అలైవ్ కంటి వైద్య శిబిరం**

వర్ధన్నపేట/మార్చి 30 ప్రభాత వార్త



శాంతిభద్రతల పరిరక్షణే కాకుండా, సామాజిక బాధ్యతలోనూ తాము ముందుంటామని పోలీస్ శాఖ మరోసారి నిరూపించింది. రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించే లక్ష్యంతో చేపట్టిన అర్రివ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా, వర్దన్నపేట పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.

**అధికారుల పర్యవేక్షణ వైద్య బృందం సేవలు**

వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు, డీసీపీ రాజమహేంద్రనాయక్ సూచనలతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. వర్దన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య పర్యవేక్షణలో, ఎస్.ఐ ఎన్. సాయిబాబు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. వరంగల్‌కు చెందిన ప్రముఖ కాకతీయ సూపర్ స్పెషాలిటీ కంటి హాస్పిటల్ వైద్య నిపుణులు ఈ శిబిరంలో పాల్గొని ప్రజలకు పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ అంబటి నర్సయ్య మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణలో కంటి చూపు పాత్ర అత్యంత కీలకమని స్పష్టం చేశారు. వాహన చోదకులకు దృష్టి లోపాలు ఉంటే అది వారి ప్రాణాలకే కాకుండా, ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పుగా మారుతుందని అన్నారు. ఈ శిబిరానికి స్థానిక డ్రైవర్లు, వాహన యజమానులతో పాటు యువత, వృద్ధులు, పోలీసు సిబ్బంది వైద్య బృందం సమన్వయంతో సేవలందించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కేవలం వైద్య పరీక్షలకే పరిమితం కాకుండా, రోడ్డు నిబంధనలు పాటించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీఐ శ్రీనివాస్, రాయపర్తి ఎస్.ఐ రాజేందర్, జఫర్గడ్డ ఎస్.ఐ రామారావు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తులు తీసుకొని పట్టించుకోవడం లేదు

**నా భూమి నాకు కావలంటు గ్రీవెన్స్ లో ఫిర్యాదు**

**కొడుకు నుండి కాపాడాలని కలెక్టర్ ను వేడుకున్న వృద్ధుడు**

వరంగల్ సిటి మార్చి30 ప్రభాతవార్త





ఆస్తులు తీసుకొని మమ్మల్ని పట్టించుకోవడం లేదని కన్న కొడుకు పై గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేసిన తండ్రి. సంగెం మండలం నల్లబెల్లి గ్రామానికి చెందిన కూస కొంరయ్య వయస్సు 73 సంవత్సరాలు. సోమవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ లో జరిగిన ప్రజావాణి లో కూస కొంరయ్య తన కొడుకు కూస రవి పై ఫిర్యాదు చేశారు. కష్టార్జితం తో సంపాదించిన 8 ఎకరాల భూమి లో 7 ఎకరాలు తీసుకొని నన్ను నా భార్య ను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని కొంరయ్య ఫిర్యాదు లో పేర్కొన్నారు. దానితో పాటు వృద్ధాప్యం లో ఉన్న మాకు బుక్కెడు బువ్వ పెట్టలేని వారు నా కష్టం తో సంపాదించిన ఆస్తులు ఏలా అనుభవిస్తారని అంటున్నారు. పైగా వృద్ధాప్యం లో ఉన్న తల్లి తండ్రులను పట్టించుకోకుండా, దాడులకు పాల్పడుతున్నారని వాపోయారు. అలాగే నా భార్య సుభద్ర కు ఆరోగ్యం సరిగా లేదని, వయస్సు మీద పడ్డా మాకు పూట పూట కు ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. నా కొడుకు నుండి కాపాడి, నా భూమి నాకు ఇప్పించాలని ఫిర్యాదు అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ను కూస కొంరయ్య వేడుకున్నాడు.




# ప్రతి కేసులో చట్టపరమైన విధానాలను పాటించాలి

**-జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్**

మహబూబాబాద్ క్రైమ్, మార్చి30, ప్రభాతవార్త:

పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రతి కేసులో చట్టపరమైన విధానాలను పాటించాలని జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ అన్నారు. సోమవారం స్థానిక టౌన్ పోలీస్ స్టేషన్ కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన నేర సమీక్ష సమావేశంలో ఎస్పీ పాల్గొని పెండింగ్ కేసులు, గ్రేవ్‌నేచర్ కేసులు, మహిళలు, బాలల కేసులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కేసుల్లో చార్జీషీట్‌ను పూర్తిస్థాయిలో లోపాలు లేకుండా సమయపాలనతో కోర్టులో దాఖలు చేయాలని వివరంగా తెలిపారు. దర్యాప్తు నాణ్యతను మరింత మెరుగుపరుచడానికి అవసరమైన సూచనలు చేస్తూ, చార్జీషీట్ తయారీలో ప్రతి అంశం స్పష్టంగా ఉండేలా సాక్ష్యాదారాలు బలంగా ప్రతిపాదించేలా కోర్టులో కేసు నిలబడే విధంగా రూపొందించాలన్నారు. జిల్లాలో గ్రామస్థాయి నుండి హెల్మెట్ వాడకంపై అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో గంజాయి వాడకం, యువతపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రాత్రి పెట్రోలింగ్‌ను మరింత బలోపేతం చేస్తూ ప్రతి సర్కిల్‌లో సీఐలు, ఎస్సైలు స్వయంగా రాత్రి సమయాల్లో గ్రామాలను సందర్శిస్తూ పరిస్థితులను పర్యవేక్షించాలన్నారు. డిఎస్పీలు కూడా తరుచూ రాత్రి పర్యటనలు నిర్వహించి పోలీస్ వ్యవస్థ పనితీరును సమీక్షించాలన్నారు. కేసులు విచారణ వేగవంతం చేయడం, పెండింగ్ కేసులను పూర్తిచేయడం, సాక్ష్యాధారాలను సమగ్రంగా సేకరించడం ద్వారా కోర్టులో శిక్షల శాతం పెంచే దిశగా కృషిచేయాలని ఆదేశించారు. సమావేశం అనంతరం ఇటీవల మూడు కేసుల్లో నిందితులకు శిక్షలు విదించేలా కృషిచేసిన సీడీఓలు, సంబందిత పోలీస్ అధికారులను ఎస్పీ అభినందించి ప్రశంసా పత్రాలను అందజేశారు.



# దళిత గిరిజనుల అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం



**జనగామ టౌన్, వర్చి 30 ప్రభాతవార్త :**

దళిత గిరిజనుల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలను రూపొందించాయని, వారి రక్షణకోసం ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ రక్షణ చట్టాన్ని తీసుకురావడం జరిగిందని ఆచట్టం ఫలితంగా ఈరోజు సమాజంలో అట్టడుగు వర్గాలుగా ఉన్న దళిత గిరిజనులు సామాజికంగా గౌరవంగా జీవించడానికి అవకాశాలు ఏర్పడినాయని జనగామ తహసిల్దార్ యం.మైపాల్ రెడ్డి అన్నారు. సోమవారం నిర్వహించిన సివిల్ రైట్స్‌డే కార్యక్రమంలో తహసిల్దార్ మైపాల్‌రెడ్డి, జనగామ ఎస్ఐ భరత్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీలను అవమానపరిచిన ఆర్థికంగా నష్టపరిచిన వారిని చిన్న చూపు చుసిన శిక్షారులు అవుతారని అలాగే వారేమైనా ఇబ్బందులు ఎదుర్కొంటే నిర్భయంగా పోలీసుల దృష్టికి తీసుకురావచ్చునని పోలీసుశాఖ పరంగా అన్ని విధాల రక్షణ కలిగించబడుతుందని తెలిపారు. సామాజిక వివక్ష రూపుమాపాలంటే ఎస్సీ, ఎస్టీ కులాల వారు వారి పిల్లలకు మంచి చదువు చదివించడం కోసం కృషి చేయాలని ప్రభుత్వ పరమైన పథకాలను ఉపయోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మోటే శ్రీనివాస్, గుంటుక దామోదర్ రెడ్డి, భూక్య జానకి, కెవిపిఎస్ జిల్లా నాయకురాలు పల్లెర్ల లలిత, బూడిది రవీందర్, గుండె మల్లేష్, రాగల్ల అంజయ్య, తోకల మార్తా, జేరిపోతుల యాకయ్య, ధరావత్ సోమ్లా నాయక్, గుగులోతు లక్ష్మణ్ నాయక్, లకావత్ శ్రీను, బానోతు పాండు, కళ్యాణం రామస్వామి, లక్ష్మీ, ఏదునూరి బిక్షపతి, ధరావత్ కవిత, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# పాడి కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం



**రఘునాథపల్లి, మార్చి 30 ప్రభాతవార్త :**

రఘునాథపల్లి మండలకేంద్రంలో సోమవారం కాంగ్రెస్‌పార్టీ మండలకాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్లరవి గౌడ్ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించి హుజురాబాద్ ఎమ్మెల్యే పాడికౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారజోడు రాంబాబు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ అసెంబ్లీలో స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మీద అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు తక్షణమే పాడి కౌశిక్‌రెడ్డి శాసన సభ సభ్యత్వాన్ని స్పీకర్ రద్దు చేయాలని కోరారు. జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి మాట్లాడుతూ దళితులపట్ల దొరల అహంకారాన్ని శాసనసభ సాక్షిగా విషం చిమ్మిన పాడికౌశిక్ రెడ్డిని వెంటనే ఎమ్మెల్యే పదవి నుండి తక్షణమే తొలగించి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాసంపల్లి లింగాజి, గాదె మహేందర్‌రెడ్డి, మహమ్మద్ ఇబ్రహీం పాష, నామాల బుచ్చయ్య, గొరిగే రవి, కావటి భాస్కర్, గ్రామపార్టీ అధ్యక్షుడు కడారి రవి, లోనే రవీందర్, మార్కెట్ డైరెక్టర్‌లు సిద్ధేశ్వర్, తోటకూర రమేష్, బాషుమియా, పోకల శివకుమార్, గడ్డమీది కిరణ్ గౌడ్, సర్పంచ్‌లు బొమ్మ వీరస్వామి, అబ్రహం, వల్లాల అశోక్, డ్యాగల రాజశేఖర్, ఈర్యనాయక్, లోకుంట్ల క్రాంతి, సింగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, వాకిటి చంద్రారెడ్డి, మోతిలాల్, రామచందర్, కొంకీస్ ప్రకాష్ రెడ్డి, బాల్రెడ్డి, జిల్లా నాయకులు, మండల నాయకులు, సర్పంచులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, పాల్గొన్నారు.

# ఏప్రిల్ 7న టీబీఎన్‌ఆర్‌కెఎస్ మహాసభ

**బచ్చన్నపేట, మార్చి 30 ప్రభాతవార్త :**

ఏప్రిల్ 7న జనగామ జిల్లా భ్రమరాంబ ఫంక్షన్‌హాల్లో జరిగే భవన నిర్మాణ కార్మిక సంఘం మహాసభ గోడ పత్రికను జిల్లా కన్వీనర్ తూడి అంజయ్య ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా కార్మికశాఖ మంత్రి వివేక్ హాజరవుతారని ఆయన తెలిపారు. ఈ మహాసభకు కార్మికులు భారీగా తరలిరావాలని అల్వాల ఎల్లయ్య, జెరిపోతుల రాజు తదితరులు పిలుపునిచ్చారు.

# వెల్ది ఆదర్శ పాఠశాలలో ఉత్సాహంగా మాక్ ఎన్నికలు



**రఘునాథపల్లి, మార్చి 30 ప్రభాతవార్త :**

రఘునాథపల్లి మండలం వెల్ది ఆదర్శ పాఠశాలలో సోమవారం నిర్వహించిన పాఠశాల నాయకత్వ మాక్‌ఎన్నికలు ఎంతో ఉత్సాహంగా, ప్రజాస్వామ్య వాతావరణంలో విజయవంతంగా పూర్తయ్యాయి. ఈ ఎన్నికల్లో విద్యార్థుల విశ్వాసాన్ని గెలుచుకున్న మొగిలి నవ్యశ్రీ ఘనవిజయం సాధించి నాయకత్వ బాధ్యతలను అందుకున్నారు. పాఠశాల ప్రిన్సిపల్, చీఫ్ ఎలక్షన్ కమిషనర్ పాలకుర్తి శ్రీధర్ పర్యవేక్షణలో ఎన్నికల ప్రక్రియ క్రమబద్ధంగా జరిగింది. రిటర్నింగ్ అధికారులుగా జి.జయశ్రీ, ఎం.శ్రీధర్ తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించగా, సహాయ రిటర్నింగ్ అధికారులుగా గాజర్ల రుద్రమదేవి, కందగట్ల గణేష్‌లకు బాధ్యతలు అప్పగించారు. ఓట్ల లెక్కింపులో పి.వినీల, సౌజన్య ప్రియ, కె.రాజు, డి.శ్రీను, శశికుమారి కౌంటింగ్ అధికారులుగా సేవలందించి పారదర్శకతను నిలబెట్టారు. ఎ.బాలరాజు, ఎం.రాజయ్య, వెనిల్ కుమార్‌లతో కూడిన సూపర్వైజర్లు, ఇతర సిబ్బంది అబ్జర్వర్లుగా వ్యవహరించి ఎన్నికలు శాంతియుతంగా, నిష్పక్షపాతంగా జరిగేలా కృషి చేశారు. ఈ సందర్భంగా విజేత నవ్యశ్రీకి పాఠశాల యాజమాన్యం హృదయపూర్వక అభినందనలు తెలియజేసింది. అలాగే ఎన్నికల నిర్వహణలో కీలకపాత్ర పోషించిన బాలరాజు, సోషల్ టీచర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు వ్యక్తం చేసింది. ఈ మాక్ ఎన్నికలు విద్యార్థుల్లో ప్రజాస్వామ్య విలువలను పెంపొందించడమే కాకుండా నాయకత్వ లక్షణాలను వెలికితీసే వేదికగా నిలిచాయి.

# వనమాలకుంటను అభివృద్ధి చేసుకుందాం



**కొడకండ్ల, మార్చి 30 ప్రభాతవార్త :**

కొడకండ్ల మండలకేంద్రంలోని వనమాలకుంటను బతుకమ్మ కుంటగా, మినీ స్టేడియంగా అభివృద్ధి చేసుకుందామని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్‌గౌడ్ అన్నారు. మండలకేంద్రంలో సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయంవద్ద ఏర్పాటు చేసిన గ్రామసభలో ఆమె మాట్లాడుతూ గ్రామంలో ఎంతో వైభవోపేతంగా బతుకమ్మ వేడుకలు జరుపుకునేందుకు గాను అందరికీ అందుబాటులో ఉన్న వనమాలకుంటను బతుకమ్మ కుంటగా, మినీస్టేడియంగా అభివృద్ధి చేసుకోవడంకోసం గ్రామసభ ఏకగ్రీవ తీర్మానం చేసినట్లు వివరించారు. గ్రామంలో ప్రధాన సమస్యగా ఉన్న వీధికుక్కలు, కోతులను పట్టించేందుకు గ్రామప్రజలు విరాళాలు ఇవ్వాలని కోరారు. త్వరలోనే ఈ సమస్యకు పరిష్కారం చూపించాలని భావిస్తున్నట్లు తెలిపారు. అలాగే పారిశుధ్య పనులు, డ్రైనేజీ సమస్యలు, తాగునీరు, గ్రామంలో సులభ్‌కాంప్లెక్ ఏర్పాటు, అంగడిలో కనీస వసతులు, అదనపు విద్యుత్ స్థంభాలు, ఇతర పనులను గ్రామసభ దృష్టికి తెచ్చిన అంశాలను ప్రత్యేక దృష్టిలోఉంచుకొని స్థానిక ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి సహకారంతో, గ్రామపంచాయతీ నిధులద్వారా చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎండీ.షన్న, వార్డు మెంబర్లు, కార్యదర్శి ఆంజనేయులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# బట్టబయలైన అధికారుల నిర్లక్ష్యం..! -మాజీ కౌన్సిలర్ వాంకుడోత్ అనిత

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**



ఎస్సీ,ఎస్టీ వర్గాల పట్ల అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా బయటపడిందని జనగామ మాజీ కౌన్సిలర్ వాంకుడోత్ అనిత సోమవారం ఒక ప్రకటనద్వారా ఖండించారు. మూడవ వార్డులోజరిగిన సివిల్ రైట్స్ డే కార్యక్రమం కేవలం పేరుకోసం మాత్రమే నిర్వహించబడిందని, ఈసందర్భంగా ఎస్సీ, ఎస్టీ వర్గాల పట్ల అధికారుల నిర్లక్ష్య వైఖరి స్పష్టంగా బయటపడిందని, వారి హక్కులను పరిరక్షించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ వెల్ఫేర్ కానీ, ఎస్టీ వెల్ఫేర్ అధికారులు ఎవరూ కూడా పాల్గొనలేదని, ఈవిషయమై పూర్తిగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు.

# మహిళా సంఘం భవనానికి భూమిపూజ

**బచ్చన్నపేట, వర్చి 30 ప్రభాతవార్త :**



కొన్నె గ్రామంలో మహిళా సంఘం భవనం నిర్మాణంకోసం గ్రామసర్పంచ్ కోడూరు స్వర్ణలత శివకుమార్ గౌడ్ సోమవారం భూమిపూజ చేశారు. తమ్మడిపల్లి గ్రామంలో సర్పంచ్ బేజాడి సిద్దులు, నారాయణపురం గ్రామంలో సర్పంచ్ స్వప్న మహిళ భవనం నిర్మాణానికి భూమి పూజ చేశారు. మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని, ఆర్థికంగా వారు బాగుపడితేనే గ్రామం బాగుపడుతుందని, ఈ సందర్భంగా సర్పంచ్ స్వర్ణలత తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ చల్ల కమలాకర్, వార్డుమెంబర్లు ప్రదీప్, సందీప్, నరేష్, శ్రీనివాస్, రేణుక, మధుసూదన్, కమల, కల్పన, వివోసంఘ అధ్యక్షులు గ్రామ కార్యదర్శి భాగ్యరాజ్, పాల్గొన్నారు.

# ఇంటింటికి సీపీఐ విజయవంతం చేయాలి

**రఘునాథపల్లి, మార్చి 30 ప్రభాతవార్త :**



పోరాటాల సిపిఐ పార్టీ భారత గడ్డపై వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏప్రిల్ 1 నుండి 10వ తేదీవరకు ఇంటింటికి సిపిఐ పార్టీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం రఘునాథపల్లిలో జెనిగల అంజయ్య అధ్యక్షతన జరిగిన సమావేశానికిమాజీ ఎమ్మెల్యే సిహెచ్.రాజారెడ్డి హాజరై మాట్లాడుతూ సమ సమాజ నిర్మాణంకొరకు రాజీలేని పోరాటాలు చేస్తున్న ఏకైకపార్టీ భారత కమ్యూనిస్టు పార్టీయేనని అన్నారు. ఇంటింటికి సిపిఐలో భాగంగా పార్టీకార్యకర్తలు మీ సహాయం కోరుతూ వస్తున్నారని, పార్టీ శ్రేయోభిలాషులు, వ్యాపారస్తులు, కార్మికులు, ఉద్యోగస్తులు, రైతులు అన్నివర్గాల ప్రజలు తమ మద్దతు ప్రకటించి ఆర్థిక చేయూతనందించాలని కోరారు. కార్యక్రమంలో ఆది సాయన్న, కావటి యాదగిరి, కందుకూరి మల్లేశం, మడికంటి సోమన్న, దామెర అబ్బయ్య, ముప్పిడి ఎల్లయ్య, గుండ్ల మురళి లక్ష్మీనరసయ్య, పండుగ మల్లేష్, తుడి శ్రీనివాస్, తోడి బిక్షపతి, తూడి రేణుబాబు, పసుల దానియేల్, నాగేష్, సాదం అశోక్ పాల్గొన్నారు.

# జిల్లాలో ఫోటోగ్రాఫర్ల కుటుంబాలకు భరోసా సాయం



**జనగామ కల్చరల్, మార్చి 30 ప్రభాతవార్త :**

జనగామ జిల్లాలో ఫోటోగ్రాఫర్ల కుటుంబాలకు భరోసా సహాయం అందచేసినట్లు జిల్లా శాశ్వత కమిటీ సభ్యులు తెలిపారు. సోమవారం ఫోటోగ్రాఫర్ మశురం ప్రకాష్ భార్య పద్మ కుటుంబ సభ్యులకు రాష్ట్ర కుటుంబ భరోసా పథకం ద్వారా రాష్ట్ర ఉపాధ్యక్షులు వలబోజు శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు కాముని రాము ఆధ్వర్యంలో 163ఆర్థిక సాయం అందచేశారు. పద్మ కుటుంబానకి రూ.4.10లక్షల చెక్కును జిల్లా అసోసియేషన్‌నుంచి అదనంగా రూ.10వేలు ఆర్థికసాయం అందచేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వలబోజు శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు కాముని రాము, గౌరవ అధ్యక్షులు గోలి చంద్రప్రకాష్, ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు విజయ్‌కుమార్, వ్యవస్థపక అధ్యక్షులు వాడ్నాల లింగ మూర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొంపెల్లి భాస్కర్, క్రమశిక్షణ కమిటీ అధ్యక్షు లు జి.దేవేందర్, కోశాధికారి కృష్ణ, టౌన్ అధ్యక్షులు అబ్దుల్లా, సీనియర్ ఫోటోగ్రాఫర్లు ప్రకాష్, చంద్రమౌళి, ఫారూక్, జనార్దన్, సిగ్మా ప్రకాష్, శేఖర్, రేవంత్ ఉమేష్, రాజు, భాస్కర్, సాయి, పరుశరామ్ పాల్గొన్నారు.

# మొదటి తీర్మానం ప్రకారమే మహిళ భవనం నిర్మించాలి

**బచ్చన్నపేట, మార్చి 30 ప్రభాతవార్త :**

మొదటి తీర్మానం ప్రకారం మహిళ భవనం నిర్మించాలని నారాయణపురం ఉపసర్పంచ్ పోన్నబోయిన క్రాంతికుమార్ బిఆర్ఎస్ వార్డు సభ్యులు ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళాసంఘం భవనం నిర్మాణంప్రకారం సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు అందరుకలిసి గ్రామసభ నిర్వహించి అదేరోజున తీర్మానం చేశామని, కానీ అక్కడ నిర్మించకుండా వేరేవద్ద నిర్మించడం ఎంతవరకు సమంజసం మన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఎం.కనకలక్ష్మీ, బి.మంజుల, ఎల్లమ్మ, ఎం.హరినాథ్‌రెడ్డి, రంగ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**– ప్రజల అభిప్రాయాలమేరకు మహిళ భవన నిర్మాణం..: సర్పంచ్ స్వప్న**

ప్రజల అభిప్రాయం మేరకు మహిళ భవనం నిర్మాణం నిర్ణయం తిసుకున్నామని నారాయణపురం సర్పంచ్ పరిదె స్వప్న అన్నారు. నారాయణపురం గ్రామఅభివృద్ధి చూడలేక లేనిపోని ఆరోపణలు చేసున్నారని, ప్రజల అభీష్టం మేరకు గ్రామంలో అభివృద్ధి పనులు నిర్వహిస్తామని తెలిపారు.

## ఎస్సీ, ఎస్టీ కేసులను సత్వరం పరిష్కరించాలి

**బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చూడాలి**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**

**జిల్లాస్థాయి ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం**

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



ఎస్సీ, ఎస్టీ కేసులను సమీక్షి స్తూ సత్వర పరిష్కారానికి కృషి చేయాలని ఎస్పి సిరిశెట్టి సంకీర్త్ అన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో ఎస్సీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలోఎస్సి, ఎస్టి అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఎస్సీ, ఎస్టీ కేసులను ఎప్పటికప్పుడు సమీక్షి స్తూ త్వరితగతిన పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు. నమోదైన అట్రాసిటీ కేసులు, పరిష్కరించిన కేసులు, బాధితులకు అందిన పరిహారం గురించి అధికారులు వివరించారు. జిల్లా స్థాయి ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు అందించిన వివరాలు పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సభ్యులు తెలిపిన సమస్యల్లో జిల్లా స్థాయిలో ఉన్న సమస్యలు త్వరగా పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. క్షేత్రస్థాయిలో కేసు పూర్వాపరాలను పరిశీలించి బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగే విధంగా అధికారులు చర్య తీసుకోవాలని సూచించారు. ఎస్సీ యాక్షన్ ప్లాన్ ప్రభుత్వం అందించిన విధివిధానాల మేరకు అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే పలు ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాలలో ఎస్సీ, ఎస్టీలు లబ్దిదారులకు ప్రాధాన్యత లభించే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మానిటరింగ్ కమిటీ సభ్యులు పలు సమస్యలను ఎస్పి దృష్టికి తీసుకువచ్చారు. అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ.. అట్రాసిటీ కేసుల విషయంలో త్వరిత గతిన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఎఫ్ఐఆర్, చార్జిషీట్, పరిష్కారం అయిన కేసులు, విచారణలో ఉన్న కేసులకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈ సమావేశంలో ఎస్సీ అభివృద్ధి అధికారి ఇందిర, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులు సదరం శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా ఆసుపత్రిలో నూతన సదరం/యూడీఐడీ కార్యాలయం ప్రారంభం..**

**అర్హులైన ప్రతి ఒక్కరికీ సదరం సర్టిఫికెట్లు అందాలి...**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

జిల్లాలోని దివ్యాంగులు సదరం శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రధాన ఆసుపత్రి నూతన సదరం /యుడిఐడి కార్యాలయాన్ని జిల్లా అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ... సదరం శిబిరాలకు వచ్చే దివ్యాంగుల కోసం ఆసుపత్రిలో మెరుగైన సేవలను ఏర్పాటు చేశామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరు సులభంగా సదరం/ యుడిఐడి సర్టిఫికెట్లను పొంది వాటి ద్వారా వచ్చే ప్రయోజనాలను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీఆర్డిఓ బాలకృష్ణ, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ , డిపిఎం రవి, సదరం ఆపరేటర్ తదితరులు పాల్గొన్నారు.



## కాళేశ్వరం ఆలయానికి పాలకవర్గం నియామకం

**చైర్మన్‌గా అవధాని మోహన్ శర్మ**

మహాదేవపూర్, మార్చి 30, ప్రభాత వార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానానికి ప్రభుత్వం పాలకవర్గం నియామకానికి ఉత్తర్వులు జారీ చేసింది. రాబోయే సరస్వతి అంత్య పుష్కరాలు, గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. మంథని గ్రామానికి చెందిన అవధాని మోహన్ శర్మను చైర్మన్‌గా, ధర్మకర్తలుగా కాళేశ్వరం గ్రామానికి చెందిన గంధసిరి సత్యనారాయణ, సుంకరి సీతయ్య, మంచినీళ్ల దుర్గయ్య (అన్నారం), దొడ్డ అశోక్, కుదురుపల్లి కుంభం పద్మ, బీసుల నరసయ్య (కాటారం), శ్యాంసుందర్‌లను నియమించారు. ఎక్స్ అఫీషియల్ సభ్యుడిగా పనకంటి పనింద్ర శర్మను నియమించినట్లు తెలిసింది. ఈ నియామకాలతో ఆలయ అభివృద్ధి, పుష్కరాల సందర్భంగా ఏర్పాట్లు మరింత సమర్థవంతంగా జరగనున్నాయని ఆశాభావం వ్యక్తమవుతోంది.

## గంగారం అంబేడ్కర్ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక

కాటారం, మార్చి 30, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం గంగారం గ్రామంలో అంబేడ్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అడ్ హాక్ కమిటీ అధ్యక్షుడు ఐసునం మహేందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో గ్రామ కమిటీని ప్రకటించారు. గౌరవ అధ్యక్షులుగా నీలాల సమ్మయ్య, చిట్యాల సమ్మయ్య, అధ్యక్షుడిగా గద్దల మహేష్, ఉపాధ్యక్షులుగా రాగుల లక్ష్మణ్, షారుక్ ఖాన్, రాజకుమార్ ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా దామెర వేణు, సహాయ కార్యదర్శులుగా నీలాల రాజు, రామయ్య, కోశాధికారిగా నగేష్, పోచయ్య బాధ్యతలు చేపట్టారు. అధికార ప్రతినిధులుగా కుమార్, చరణ్, కార్యదర్శిగా గుర్రాల రమేష్, ఒడెలు నియమితులయ్యారు. కార్యవర్గ సభ్యులుగా వినోద్ నాయక్, రవీందర్, చంద్రమౌళి, ప్రవీణ్, అభిలాష్, నయీమ్ పాషా, రమేష్, కుమార్ చారి, రవీందర్, నరేష్, శ్రవణ్ తదితరులు ఎంపికయ్యారు. రాజ్యాంగ పరిరక్షణే ధ్యేయం.. ఐసునం మహేందర్ఈ సందర్భంగా ఐసునం మహేందర్ మాట్లాడుతూ.. బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ ఆశయ సాధన కోసం, రాజ్యాంగ పరిరక్షణ కోసం యువత నడుం బిగించాలని పిలుపునిచ్చారు. మహనీయుల ఆలోచన విధానాలను గ్రామగ్రామాన ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. రానున్న అంబేడ్కర్ జయంతి వేడుకలను పండుగలా నిర్వహించాలని, ప్రతి గ్రామంలో అంబేడ్కర్, పూలే విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాలకు నేడు జిల్లా స్థాయి ఎంపికలు

**జగిత్యాల జిల్లా క్రీడా శాఖాధికారి డా. కె. రవికుమార్ ప్రకటన**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ అనుమతితో 202627 విద్యా సంవత్సరానికి గానూ హాకీంపేట, కరీంనగర్, ఆదిలాబాద్ స్పోర్ట్స్ స్కూళ్లలో 4వ తరగతి ప్రవేశాల కోసం జిల్లా స్థాయి ఎంపికలు నిర్వహించనున్నట్లు జిల్లా యువజన,క్రీడల శాఖ అధికారి డాక్టర్ కె. రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపికలు 2026 మార్చి 31 మంగళవారం ఉదయం 9 గంటల నుండి జగిత్యాల పట్టణంలోని!!స్వామి వివేకానంద మినీ స్టేడియంలో ప్రారంభం కానున్నాయి. కేవలం ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు మాత్రమే ఈ ఎంపికలకు హాజరు కావాల్సి ఉంటుందని. ఎంపికలకు వచ్చే విద్యార్థులుఆధార్ కార్డు, 3వ తరగతి స్టడీ సర్టిఫికేట్జనన ధృవీకరణ పత్రం, 3వ తరగతి ప్రోగ్రెస్ రిపోర్ట్, 5 పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, కుల ధృవీకరణ పత్రం, ఆన్‌లైన్ దరఖాస్తు ప్రతి ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో పాటుగా జిరాక్స్ కాపీలను వెంట తీసుకురావాలని తెలిపారు. జగిత్యాల జిల్లాలోని అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మరిన్ని వివరాలకు సంబంధిత మండల విద్యాశాఖ అధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లేదా వ్యాయామ ఉపాధ్యాయులను సంప్రదించాలని ఆయన కోరారు.

## రేగులగూడెం, గోపాలపూర్‌లో గాలికుంటు టీకాల కార్యక్రమం

**సర్పంచ్ పాగే ఆమని సురేష్‌ల సహకారంతో విజయవంతం**

కాటారం, మార్చి 30, ప్రభాతవార్త



కాటారం మండలంలోని రేగులగూడెం, గోపాలపూర్ గ్రామాల్లో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు, పశుపోషకులకు టీకాల ప్రాముఖ్యతను వివరించారు. దేవరాంపల్లి సర్పంచ్ పాగే ఆమనిసురేష్ పశువులను తరలించడానికి, సమాచారం అందించడానికి, పశువులను త్వరగా విడవకుండా ఉండేందుకు సహకరించారు. అందరూ తప్పక టీకాలు వేయించుకోవాలని రైతులకు సూచించారు. గాలికుంటు వైరస్ గురించిఈ సందర్భంగా పశువైద్యాధికారి డాక్టర్ రమేష్ మాట్లాడుతూ... గాలికుంటు వ్యాధి అంటువ్యాధి కాగా, పికార్నో వైరస్ వల్ల సోకుతుందని తెలిపారు. తెలంగాణలో ప్రధానంగా ఓ , ఏ , ఏఎస్ఐఏ 1 రకాలు వ్యాపిస్తాయన్నారు. సోకిన పశువుల్లో మరణాల శాతం తక్కువగా ఉన్నప్పటికీ, పాలు దిగుబడి తగ్గడం, పునరుత్పత్తి సామర్థ్యం పడిపోవడం వంటి సమస్యలు తలెత్తుతాయని వివరించారు. ముఖ్యంగా సంకరజాతి పశువుల్లో తీవ్రత ఎక్కువగా ఉంటుందని చెప్పారు. వ్యాధి లక్షణాలు, ప్రమాదాలుపశువులకు అధిక జ్వరం (104!!ఎఫ్ 106!!ఎఫ్ ), నోరు, కాళ్ల గిట్టల మధ్య బొబ్బలు, నోటి నుంచి చొంగ కారడం, పాలు తగ్గిపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. పశువులు మేత, నీరు తీసుకోక నీరసించి మరణించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. నివారణ చర్యలు, టీకా షెడ్యూల్వ్యాధి నివారణకు పశువుల పాకలను శుభ్రంగా ఉంచడం, 4 నెలల వయస్సు దాటిన దూడలు, పెద్ద పశువులకు ఏడాదికి రెండుసార్లు (ప్రతి 6 నెలలకు ఒకసారి) టీకాలు వేయించడం అత్యంత ముఖ్యమని సూచించారు. సోకిన పశువులను వెంటనే వేరుచేసి, పుండ్లను పొటాషియం పర్మాంగనేట్ ద్రావణంతో శుభ్రపరచి, నోటి పుండ్లకు బోరోగ్లిసరిన్ ఉపయోగించాలి. ఈ సంవత్సరం ఉచిత టీకాల కార్యక్రమంలో పశువైద్య బృందాలు ప్రతి గ్రామాన్ని సందర్శించి, 3 నెలల వయస్సు దాటిన గేదె, ఆవు జాతి పశువులకు టీకాలు వేస్తాయని తెలిపారు. రైతులు తప్పనిసరిగా టీకాలు వేయించి, చెవిపోగు వేయించుకొని, వివరాలను భారత్ పశుదాన్ అప్ లో నమోదు చేయాలని కోరారు. 40 గేదెలు, 30 గోజాతి పశువులకు టీకాలు వేశారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి డాక్టర్ జి. రమేష్, డాక్టర్ ధీరజ్, పశువైద్య సహాయకులు తుంగల రాజశేఖర్, సుల్తానాబేగం, పశుమిత్రలు నజీమా, గోపాలమిత్ర చిట్యాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పదోన్నతి పొందిన సిబ్బందికి ఎస్పీ సంకీర్త్ అభినందనలు

**క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని పిలుపు**

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



ఇటీవల పదోన్నతి శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న పోలీస్ సిబ్బంది జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. కానిస్టేబుల్ నుండి హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందిన వారు మరియు ఏఆర్ఎస్ఐ నుండి ఆర్ఎస్ఐ శిక్షణలను ముగించుకున్న సిబ్బంది ఎస్పీ కార్యాలయంలో ఆయనను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ పదోన్నతి పొందిన ప్రతి ఒక్కరిని పేరుపేరునా అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పదోన్నతి అనేది బాధ్యతను మరింత పెంచుతుందని, పెరిగిన హోదాతో పాటు విధుల్లో మరింత క్రమశిక్షణ, నిబద్ధత ప్రదర్శించాలని సూచించారు. పోలీస్ శాఖలో క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది ప్రజలతో మమేకమై ఉంటారని, ప్రజలకు మరింత సమర్థవంతమైన మరియు నాణ్యమైన సేవలు అందించడం ద్వారా శాఖ ప్రతిష్ఠను పెంపొందించాలని ఎస్పీ తెలిపారు. సాంకేతికతను అందిపుచ్చుకుంటూ, వృత్తిపరమైన నైపుణ్యంతో బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని కోరారు. భవిష్యత్తులో కూడా ఇదే ఉత్సాహంతో కృషి చేస్తూ, సమాజ సేవలో పోలీస్ విభాగం ముందంజలో ఉండేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆయన ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో పదోన్నతి పొందిన సిబ్బందితో పాటు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## వంగర ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ నిర్మాణంపై ప్రభుత్వ నిరక్ష్యం ఎందుకు

**.?బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కండె సుధాకర్ ధ్వజం**

**భీమదేవరపల్లి:మార్చి 30(ప్రభాత వార్త**



హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు స్వగ్రామమైన వంగరలో ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన 'స్పెషల్ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్' పట్ల ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న నిరక్ష య్ వైఖరిని బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కండె సుధాకర్ తీవ్రంగా ఖండించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రాజెక్టు ప్రస్తుత దుస్థితిపై పలు ప్రశ్నలు సంధించారు. నిలిచిపోయిన అభివృద్ధి: గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే లక్ష య్ంతో 242.71 ఎకరాల్లో, సుమారు ..47.5 కోట్ల అంచనా వ్యయంతో ఈ యూనిట్‌ను ప్రారంభించారు. అయితే ప్రభుత్వం మారి కాలం గడుస్తున్నా, ఈ ప్రాజెక్టు అడుగు ముందుకు పడకపోవడం శోచనీయం. పర్యావరణ అనుమతులున్నా జాప్యం: 2025 ప్రారంభంలోనే పర్యావరణ అనుమతులు వచ్చినప్పటికీ, మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వం విఫలమైందని సుధాకర్ విమర్శించారు. నేడు ప్రాజెక్టు స్థలమంతా పిచ్చిమొక్కలు, చెట్లతో నిండి అడవిని తలపిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. దేవాలయ భూముల నిధులపై స్పష్టత కరువు: వంగర దేవాలయానికి సంబంధించిన సుమారు 4 ఎకరాల భూమిని సేకరించిన ప్రభుత్వం, దానికి సంబంధించిన నిధుల విషయంలో పారదర్శకత పాటించడం లేదని ఆరోపించారు. పరిహారం చెల్లించినా సాగు ఎలా?: గత ప్రభుత్వ హయాంలోనే బోర్లకు, బావులకు, మామిడి తోటలకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం చెల్లించడం జరిగింది. అయినప్పటికీ, ఇంకా కొంతమంది రైతులు అక్కడ మామిడి తోటల సాగు చేసుకుంటూ లబ్ధి పొందుతున్నారని, దీని వెనుక అధికారులు లేదా ప్రభుత్వ పెద్దల వాటా ఏమైనా ఉందా అని ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు

**ప్రభుత్వానికి డిమాండ్లు:**

పీవీ జ్ఞాపకార్థం నిర్మిస్తున్న విజ్ఞాన వేదిక మరియు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ పనులను యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించాలి. స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి అవసరమైన నిధులు విడుదల చేయాలి. వందలాది మంది యువతకు ఉపాధి, రైతులకు గిట్టుబాటు ధర కల్పించే ఈ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయాలి. ఖిఖిభారతరత్న పీవీ నరసింహారావు జన్మభూమిపై కాంగ్రెస్ ప్రభుత్వానికి కనీస గౌరవం లేదని ఈ జాప్యం చూస్తుంటే అర్థమవుతోంది. వెంటనే పనులు ప్రారంభించకపోతే ప్రజల పక్షాన ఉద్యమిస్తామని సుధాకర్ హెచ్చరించారు.

## వందేమాతరం 150వ వార్షికోత్సవాల పోటీలలో మేధా ఉన్నత పాఠశాల విద్యార్థులు

**మార్చి30(ప్రభాతవార్త)కాజిపేట్**



మండల్‌వందేమాతరం150వ, వార్షికోత్స వాన్ని పురస్కరించుకుని భారత వికాస్ పరిషత్ తరపున, కాజీపేట రహమత్ నగర్ మేధా ఉన్నత పాఠశాల విద్యార్థులు వక్తృత్వం, వ్యాసరచన, చిత్రలేఖనం వంటి వివిధ విభాగాల పోటీలునిర్వహించగా. వీరిలో, మొదటి, రెండవ స్థానాలు సాధించిన విద్యార్థులను, అలాగే కన్సొలేషన్ బహుమతులు, గెలుచుకున్నందుకు విద్యార్థులను మేధా ఉన్నత పాఠశాల ఛైర్మన్, డా. వి. మధుకర్ రెడ్డి అభినందించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయురాలు రుక్మిణి, ఇంగ్లీష్‌ఉపాధ్యాయుడు, మహేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## హన్మకొండ కలెక్టర్ కార్యాలయం పాత బాకీ తీర్చిన కలెక్టర్ మేడం

**ఆశ్చర్యపోయిన మున్సిపాలిటీ అధికారులు**

**.మిగిలిన ప్రభుత్వ కార్యాలకు ఇది మేలుకోలుపూ**

**.మున్సిపాలిటీ చరిత్రలోఇదే మొదటిసారి.**

హన్మకొండ బ్యూరో.మార్చి 30, ప్రభాత వార్త.

కని విని ఎరుగని సంఘటన గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీలో చోటు చేసుకుంది. ఒకే ఒక చెక్కు ఇంటి పన్ను కింద 85 లక్షల పైన తీసుకొని చరిత్ర సృష్టించారు. కేవలం మూడు ప్రభుత్వ కార్యాలయాల బిల్లు ఏకంగా 85 లక్షలు ఒకేసారి మున్సిపాలిటీకి చెల్లించడం నగరంలో చర్చనీయాంశమైంది. అది ఎక్కడో కాదు మన హనుమకొండ నగరం నడిబడ్డులోని హనుమకొండ కలెక్టర్ కార్యాలయం ఇంటి పన్ను 85 లక్షల 61,000 రాగా హనుమకొండ కలెక్టర్ పాత బాకీ మొత్తం ఒకే చెక్కుతో చెల్లింపు చేశారు. ఐడీఓసీ భవన సముదాయాల పన్ను బకాయిల చెక్ అందజేసిన కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ తీరు ప్రశంసనీయం అయింది. రూ.85.61 లక్షలు బల్దియాకు చెల్లింపు మున్సిపాలిటీ చరిత్రలో ఇదే మొదటి సారి. హన్మకొండలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సముదాయాలకు (ఐడీఓసీ) సంబంధించిన పన్ను బకాయిలుగా రూ. 85,61,262 మొత్తానికి చెక్‌ను జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్



సోమవారం హన్మకొండ కలెక్టరేట్ కార్యాలయంలో జీడబ్ల్యూఎంసీ (బల్దియా) అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నగర పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలు తమకు ఉన్న పన్ను బకాయిలను వెంటనే చెల్లించి బల్దియాకు సహకరించాలని సూచించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సర ముగింపుకు కేవలం ఒక రోజు మాత్రమే గడువు మిగిలి ఉన్న నేపథ్యంలో, మార్చి 31 అర్ధరాత్రి వరకు బల్దియా సేవా కేంద్రాలు నగరవ్యాప్తంగా పనిచేస్తాయని తెలిపారు. నగరవాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆస్తి పన్ను, నీటి పన్నుతో పాటు ఇతర బకాయిలను సమయానికి చెల్లించాలని కోరారు. పన్నుల చెల్లింపులో ప్రజల భాగస్వామ్యం నగర అభివృద్ధికి కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఎంహెచ్ఓ డా. రాజారెడ్డి, డిప్యూటీ కమిషనర్లు (అడ్మిన్) సమ్మయ్య, బిర్రు శ్రీనివాస్, ఆర్ఐ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన రీజినల్ మేనేజర్ ని ఘనంగా సన్మానించిన టీఎంయూ రీజినల్ కమిటీ

**మార్చి 30, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**



:ఆర్టీసీ వరంగల్ రీజియన్ కు అదిలాబాద్ రీజినల్ మేనేజర్ గా పనిచేసి వరంగల్ రీజనల్ మేనేజర్ గా బదిలీపై సోమవారం సాయంత్రం పదవీ బాధ్యతలు చేపట్టిన ఎస్. భవాని ప్రసాద్ ను తెలంగాణ మజ్దూర్ యూనియన్ రీజినల్ కమిటీ శాలువాలు, పుష్పగుచ్చాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రీజినల్ మేనేజర్ ఎస్. భవాని ప్రసాద్ మాట్లాడుతూ రీజియన్ అభివృద్ధికి, ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడానికి అందరూ కలిసి పనిచేయాలని, వరంగల్ రీజియన్ కు ఆర్టీసీకి మంచి పేరు తీసుకురావాలని కార్మిక సంఘాల నాయకులతో అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎంయూ రీజినల్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్ కే వై పాషా, జితేందర్ రెడ్డి లతోపాటు రీజనల్ ముఖ్య నాయకులు రవీందర్, చొల్లేటి కిరణ్, ఆర్ వి గోపాల్, సాంబయ్య, సత్తయ్య, ఎస్ వై రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గద్దర్ వేషధారణలో మెరిసిన వర్ధన్నపేట్,ఎమ్మెల్యే

**మార్చి30(ప్రభాతవార్త)కాజిపేట్**

మండల్‌లెజిస్లేటర్స్ స్పోర్ట్స్ కల్చరల్ మీట్‌లో మెరిసిన ఎమ్మెల్యే నాగరాజు తొలి బహుమతి గెలిచిన టీంకు అభినందనల వెలువ. హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో, నిర్వహించిన, కార్యక్రమంలో భాగంగా జరిగిన క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాల్లో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి, కేఆర్. నాగరాజు చురుకుగా పాల్గొన్నారు. మొదటి రోజు నిర్వహించిన తాడు ఆట, కబడ్డీ పోటీలతో పాటు రెండో రోజు జరిగిన వాలీబాల్, క్రికెట్ పోటీలలో కూడా ఆయన ఉత్సాహంగా పాల్గొని అద్భుత ప్రదర్శన కనబరిచారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో గద్దర్ వేషధారణలో ప్రత్యేక ప్రదర్శన చేసి అందరినీ ఆకట్టుకున్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం అసువులు బాసిన అమరులుశ్రీకాంతాచారి, పోలీస్ కిష్టయ్య త్యాగాలను స్మరించుకుంటూ, ప్రజా యుద్ధనౌక గద్దర్ పాత్రను ప్రతిబింబిస్తూ అద్భుతంగా ప్రదర్శన చేశారు. అలాగే తెలంగాణ రాష్ట్రాన్ని



సాధించడంలో కీలక పాత్ర పోషించిన సోనియా గాంధీ పాత్రను ప్రత్యేక స్కిట్ రూపంలో ప్రదర్శించారు. ఈ ప్రదర్శనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, అభినందనలు తెలియజేస్తూ ఎమ్మెల్యే నాగరాజు టీం సభ్యులకు మొదటి బహుమతిని అందజేశారు

## హనుమకొండ ఏసిపి నరసింహారావు ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**ప్రభాతవార్త సుబేదారి**



:హనుమకొండ సబ్ డివిజన్ పరిధిలో సోమవారం రోజు ఏసిపి పి. నరసింహారావు గారి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షల వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఈస్ట్ జోన్ డిసిపి శ్రీమతి ధార కవిత గారు ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో సుమారు 200 మంది వివిధ రకాల వాహనాల డ్రైవర్లు పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న డ్రైవర్లకు అవసరమైన వారికి కంటి అద్దాలు కూడా ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డిసిపి ధార కవిత గారు మాట్లాడుతూ, వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలను పాటించాలని, ముఖ్యంగా డ్రైవర్లు తమ కంటి ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తూ సకాలంలో కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. రహదారి భద్రతలో డ్రైవర్ల కంటి చూపు ఎంతో కీలకమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సుబేదారి, హనుమకొండ, కేయూ పోలీస్ ఇన్స్పెక్టర్లు మరియు సబ్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు

## ప్రైవేటు ఎలక్ట్రికల్ బస్సులను వెంటనే రద్దు చేయాలి

**మార్చి 30, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:టిఎస్ఆర్టిసి జేఏసీ పిలుపుమేరకు ఆదివారం ఉదయం 11 గంటలకు వరంగల్ 2 డిపో ముందు ఎలక్ట్రికల్ బస్సులను ప్రభుత్వం కొనుగోలు చేసి ఆర్టీసీ కి కేటాయించాలని, జేబీఎం అద్దె బస్సులను వెంటనే రద్దు చేయాలని అర్ధనగ్న ప్రదర్శన, ధర్నా జరిగినది. ఈ ధర్నాను ఉద్దేశించి జేఏసీ చైర్మన్ ఈదురు వెంకన్న మాట్లాడుతూ ఎలక్ట్రికల్ బస్సుల పేరుతో డిపోలను ప్రైవేటు పరం చేసే ఆలోచనలో ఈ ప్రభుత్వం ఉన్నదని, కాబట్టి ప్రభుత్వం ఎలక్ట్రికల్ బస్సులను కొనుగోలు చేసి ఆర్టీసీ కి కేటాయించిన పక్షంలో ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని, ఎలక్ట్రికల్ బస్సులు ఉన్న డిపోలలో ఒక్క ఆర్టీసీ బస్సు కూడా ఉండనీయకుండా, డ్రైవర్ కండక్టర్లను ఆర్టీసీ డిపోలలో ఆర్టీసీకి సంబంధించిన బస్సులే ఉండాలని, జేఏసీ ఆధ్వర్యంలో 13 ఫిబ్రవరి సమ్మె నోటీసు ఇచ్చి ఉన్నామని, రాష్ట్ర ప్రభుత్వం మా డిమాండ్లను పరిష్కరించని ఎడల సమ్మెకు వెళ్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రీజియన్ జేఏసీ నాయకులు ఏం. శ్రీనివాస్, సిహెచ్ యాకస్వామి, జీఎస్ పాణి, తోట శ్రీనివాస్, రంగు శ్రీధర్, సుధాకర్, మంద. రాజు, పోతరాజు రమేష్, ఏం రవీందర్, పి రాజయ్య, రంజిత్, అన్ని, విజయ, రోజా, సుమలత, సులోచన, సుల్తానా, దయాకర్, బుచ్చయ్య, బి. యన్ రాములు తదితరులు పాల్గొన్నారు. తదనంతరం వరంగల్ 2 డిపో నుండి ఆర్ఎం ఆఫీస్ వరకు ర్యాలీగా వెళ్లి రీజినల్ మేనేజర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఆర్టీసీ అధికారులకు వినతిపత్రం సమర్పించారు

## పోచమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి.

**పోచమ్మ తల్లి దేవాలయం ముఖద్వార ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ కోంగంటి తిరుపతి.**

**.నడికూడ, మార్చి 30(ప్రభత వార్త)**

:మండల పరిధిలోని కంటాత్మకూర్ గ్రామం లో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ తల్లి దేవాలయ నూతన దర్వాజ ప్రతిష్టపన కార్యక్రమం లో పాల్గొన్న సర్పంచ్ కోంగంటి తిరుపతి పోచమ్మ తల్లి దేవాలయం దర్వాజా ప్రతిష్టపాణ పూజా కార్యక్రమం ఆచార్యలు అఖిల్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి,రాతి దర్వాజ దాత పల్లబోయిన మహేందర్ దంపతులు,మరియు గ్రామ ప్రజా ప్రతినిధులు,గ్రామస్తులు ప్రత్యేక పూజలు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు.ఈ సందర్బంగా సర్పంచ్ మాట్లాడుతూ.గ్రామ పెద్దల ఆధ్వర్యంలో పోచమ్మ తల్లి దేవాలయం నిర్మించడం పట్ల వారికీ ప్రత్యేక ధన్యవాదములు తెలుపుకుంటూ,తప్పకుండా దేవాలయం నిర్మాణానికి మరిన్ని సహాయ సహకారాలు అందిస్తాం అని అన్నారుగ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఈరోజు దేవాలయం ముఖ ద్వారా ప్రతిష్టాపన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో జరిగాయి అని పోచమ్మ తల్లి గ్రామానికి రక్షణగా ఉంటుందని, గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఈ సందర్బంగా వారు



కోరుకున్నారు,దేవాలయం నిర్మాణానికి దాతలు మరింతమంది ముందుకు వచ్చి భాగ్య సామ్యం కావాల్సిందిగా వారు కోరారు.ఈ కార్యక్రమం లో పోచమ్మ తల్లి దేవాలయం చైర్మన్ లు చింతి రెడ్డి రాజిరెడ్డి,ఊట్ల మల్లారెడ్డి,వైస్ చైర్మన్ బండ్ల వేణు,మాదాసు శ్రీనివాస్,గ్రామ ఉపసర్పంచ్ కంటాత్మకూర్ కుమారస్వామి,గ్రామ పంచాయతీ సెక్రటరీ లావణ్య,హనుమాన్ దేవాలయం చైర్మన్ మండ సురేష్, సమ్మక్కసారాలమ్మ జాతర కమిటీ చైర్మన్ మండ ధనంజయ,కమిటీ సభ్యులు ముద్రబోయిన రమేష్,సామజీ సురేష్,వలస రాజమోళి,దేవులపల్లి బద్రి,వీరాటి వెంకటేశ్వర్లు,దేవులపల్లి ప్రకాష్,రాజోజు సుదర్శన్,మాజీ ఉపసర్పంచ్, హోమ్ గార్డ్ బుస్స బాబు,బుస్స రమేష్,రాజు,మహిళలు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## అల్టిట్యూడ్ పాఠశాలలో పది సంవత్సరాల వేడుకలు

**భీమదేవరపల్లి/ఎల్కతుర్తి:మార్చి 30( ప్రభాత వార్త)**

సెంట్ థామస్ అల్టిట్యూడ్ పాఠశాల పది సంవత్సరాల విజయవంతమైన ప్రయాణాన్ని పూర్తి చేసుకుని కొత్త దశలోకి అడుగుపెట్టిన సందర్భంగా నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలు "అభివ్యక్తి 2026" పేరుతో అంగరంగ వైభవంగా జరిగాయి. పాఠశాల ప్రాంగణం కళాత్మక అలంకరణలతో, విద్యార్థుల సందడితో ఉత్సవ వాతావరణాన్ని తలపించింది.విద్యార్థుల ప్రతిభ ఈ వేడుకల్లో పరాకాష్టకు చేరింది. నృత్యాలు, పాటలు, నాటకాల ద్వారా చిన్నారులు తమ సృజనాత్మకతను చాటుకున్నారు. ముఖ్యంగా వ్యవసాయం గొప్పతనం, దేశభక్తి భావనలు, సమాజపట్ల బాధ్యత వంటి అంశాలను ప్రతిబింబించే నాటికలు ప్రేక్షకులను ఆకట్టుకోవడంతో పాటు ఆలోచింపజేశాయి. సాంప్రదాయ నృత్యాల నుండి ఆధునిక డ్యాన్సుల వరకు ప్రతి ప్రదర్శన ప్రత్యేకంగా నిలిచింది. పాఠశాల కరస్పాండెంట్ పుష్కారి కార్తీక్ రావు మాట్లాడుతూ విద్యార్థులలోని ప్రతిభను వెలికితీసే వేదికగా ఈ కార్యక్రమం నిలుస్తుందని అన్నారు. పాఠశాల పదేళ్ల ప్రస్థానంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల సహకారం అపారమని, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు.పాఠశాల ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రదర్శనలను అభినందిస్తూ, చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు



వ్యక్తిత్వ వికాసానికి ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ వేడుకలకు హాజరైన తల్లిదండ్రులు తమ పిల్లల ప్రతిభను చూసి ఆనందం వ్యక్తం చేశారు.చివరగా విద్య, క్రీడలు, సాంస్కృతిక రంగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేసారు.ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి ఎస్ఐ ప్రవీణ్, లక్ష్మణ్ చార్యులు (సోషియల్ వర్కర్, ట్యాక్స్ ప్రాక్టిషనర్, స్కూల్ అడ్వైజర్), సునీల్ కుమార్ (సీడీఆర్, స్టేట్ జనరల్ సెక్రటరీ !! కోఆర్డినేటర్, స్కూల్ లీగల్ అడ్వైజర్), జ్ఞానేశ్వర్, రాంబాబు, హసన్పర్తి జోన్ ప్రెసిడెంట్, పాఠశాల ప్రిన్సిపాల్ నవీన్, వైస్ ప్రిన్సిపాల్ మొగిలి, వ్యాయామ ఉపాధ్యాయుడు కర్రె తిరుపతి, సరిత, ఆశా బేగం, సురేష్, రమేష్, సరిత, కృష్ణ, కవిత, మమత, శ్వేత, గీత, శ్రావణి, కావ్య, అనుష, స్వప్న, అంబాల లావణ్య, రమ్య, మోనిక, భవాని, దివ్య, రచన తదితరులు పాల్గొన్నారు

## కౌన్సిలర్ ను సన్మానించిన వెలుమ సంఘ నాయకులు



**పరకాల మార్చి 30 (ప్రభాత వార్త )**

ఆల్ ఇండియా పద్మ నాయక వెలుమ అసోసియేషన్ ఆధ్వర్యంలో 14 వ వార్డు లో ఇటీవల గెలుపొందిన పడిదెల దీప్తి రాకేష్ రావు లను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వెలుమ సామాజిక వర్గం నుంచి దీప్తి గెలవడం సంతోషకరమని,రాబోయే రోజుల్లో ఇంకా పెద్ద ఎత్తున అవకాశాలు రావాలని కోరుతున్నామని తెలిపారు.అనంతరం దీప్తి రాకేష్ రావు మాట్లాడుతూ ప్రజల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించేందుకు కట్టుబడి ఉంటానని ఆమె తెలిపారు. 14వ వార్డులో తాగునీరు, డ్రైనేజ్, రహదారులు, పారిశుధ్యం వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని హామీ ఇచ్చారు. ప్రజలతో నిరంతరం అందుబాటులో ఉంటూ సేవలందిస్తానన్నారు.ఈ కార్యక్రమంలో వెలుమ సంఘం నాయకులు దగ్గు విజేందర్ రావు,కొలుగూరి రాజేశ్వర్ రావు,దగ్గు తిరుపతిరావు,భాస్కర్ రావు, శ్యాం రావు,బాబురావు,శ్రీనివాసరావు, కాంతారావు,సాయి చరణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ రక్తదానం చేయండి



**పరకాల మార్చి 30 (ప్రభాత వార్త )**

మానవ సేవే మాధవ సేవగా ప్రతి ఒక్కరూ రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని బిజెపి పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో బీజేపీ నాయకులు రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ప్రస్తుతం వరంగల్ ఎంజీఎం హాస్పిటల్‌లో రక్త యూనిట్ల నిల్వలు 100 కంటే తక్కువగా ఉండటంతో వెంటనే స్పందించారు.భారతీయ జనతా పార్టీ పరకాల పట్టణ శాఖ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో, పరకాల ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ విభాగంలో సూపరిండెంట్ డాక్టర్ గౌతమ్ చౌహాన్ సహకారంతో బీజేపీ కార్యకర్తలు రక్తదానం చేశారు. గాజుల నిరంజన్ మాట్లాడుతూ మాట్లాడుతూ రక్తదానం ఎంతో గొప్పదని, ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ప్రమాదాలు, అనారోగ్య పరిస్థితులు, శస్త్ర చికిత్సలు, దీర్ఘకాలిక రోగాలతో ఇబ్బందులు పడుతున్న వారికి రక్తం అధికంగా అవసరమవు తుందన్నారు. తలసేమియా వంటి వ్యాధులతో బాధపడుతున్న వారికి జీవితాంతం రక్తం ఎక్కించాల్సిందేనన్నారు. రక్తదానంపై కొంతమం దిలో అపోహల వల్ల అవసరమైన స్థాయిలో రక్తదాతలు ముందుకు రావడం లేదని 18ఏళ్లు నిండి 12.5హిమోగ్లోబిన్ స్థాయితో 45 నుంచి 50కిలోల బరువున్న ప్రతీ ఆరోగ్యకరమైన వ్యక్తి రక్తదానానికి అర్హులన్నారు.షుగరు, హెచ్ఐవీ, హెపటైటీస్, క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులు లేని వారు స్వచ్ఛందంగా రక్తదానానికి ముందుకురావాలన్నారు.అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ గౌతమ్ చౌహాన్ రక్తదానం చేసిన బీజేపీ నాయకులకు సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు.

## పార్థివ దేహానికి ఘన నివాళులు

**ధర్మసాగర్, మార్చి 30 (ప్రభాతవార్త):**

ధర్మసాగర్ మండలం ధర్మపురం గ్రామానికి చెందిన గర్ధసు వెంకట లక్షి ృ మరణించగా మరణవార్త తెలుసుకున్న గ్రామ సర్పంచ్ బొమ్మినేని రమా రఘోత్తం రెడ్డి అక్కడికి చేరుకొని పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా కుటుంబానికి 5000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి తన సహానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొని తమ సంతాపాన్ని తెలియజేశారు.

## జిల్లాస్థాయి స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్స్ ప్రారంభం

ప్రభాత వార్తా సుబేదారి



:హనుమకొండలో జిల్లా స్థాయి స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్ ప్రక్రియ ఘనంగా ప్రారంభమైంది. ఉమ్మడి వరంగల్ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు అజీజ్ ఖాన్ ముఖ్య అతిథిగా హాజరై సెలక్షన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయడమే ఈ ఎంపికల ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. రెండు రోజుల పాటు నిర్వహించనున్న ఈ సెలక్షన్లలో మొదటి రోజు సోమవారం ఏడు మండలాలకు చెందిన విద్యార్థులు పాల్గొనగా, మంగళవారం మరో ఏడు మండలాల క్రీడాకారులు తమ ప్రతిభను చాటుకోనున్నారు.ఇంచార్జ్ డివైఎస్ఓ శ్రీమన్నారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో క్రీడాకారులకు పారదర్శకంగా ఎంపికలు జరుగుతాయని చెప్పారు. ఇందులో ప్రతిభ చూపిన విద్యార్థులను ఎంపిక చేసి హైదరాబాద్ హకింపేటలో జరిగే రాష్ట్రస్థాయి సెలక్షన్స్ పంపుతామని చెప్పారు. అలాగే స్పోర్ట్స్ స్కూల్స్ లో ప్రత్యేక శిక్షణ, మెరుగైన వసతులు కల్పించనున్నట్లు తెలిపారు. స్థానిక క్రీడాభిమానులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో కోచ్ లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 'కో ఆప్షన్'పై ఆశలు

**నేతల చుట్టూ ఆశావహుల ప్రదక్షి ణలు**

**(పరకాల ప్రభాతవార్త )**

మున్సిపల్ కో ఆప్షన్ పదవులపై ద్వితీయశ్రేణి నాయకులు కోటి ఆశలు పెట్టుకున్నారు. 2023 డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల నుంచి నిన్నటి మున్సిపల్ ఎన్నికల వరకు నేతలు నామినేటెడ్ పదవులు కట్టబెడతామని హామీ ఇవ్వడంతో ఎవరికివారుగా కో ఆప్షన్ పదవులపై ఆశలు పెట్టుకున్నారు.ముఖ్యంగా మున్సిపాలిటీ ఎన్నికల్లో కౌన్సిలర్ టికెట్లను ఆశించి భంగపడ్డవారు,నామినేషన్లను దాఖలు చేసి నేతల ఒత్తిళ్లతో ఉపసంహరించుకొని పోటీ నుంచి తప్పుకున్న వారంతా కో ఆప్షన్ పదవులను ఎట్టి పరిస్థితిల్లోనూ దక్కించుకోవాలనే పట్టుదలతో ఉన్నారు.మున్సిపల్ చట్ట ప్రకారంగా పాలకవర్గ మొదటి సమావేశం, చైర్మన్ ఎన్నిక తర్వాత 30 రోజుల్లో కో ఆప్షన్ సభ్యులను తప్పనిసరిగా ఎన్నుకోవలసి ఉంటుంది. మున్సిపల్ పాలకవర్గంలో నలుగురు కో ఆప్షన్ సభ్యులు ఉండాలనే నిబంధన ఉంది. ఈ నాలుగు కో ఆప్షన్ పదవుల్లో రెండు స్థానాలను మైనార్టీలకు, రెండు స్థానాలకు జనరల్ కేటగిరీలో ఎన్నుకోవలసి ఉంటుంది. మైనార్టీ కో ఆప్షన్ పదవులకు మైనార్టీ వర్గానికి చెందిన ఎవరైనా పోటీచేసే అవకాశముంటుంది. జనరల్ మూడు స్థానాలకు మాత్రం మాజీ కౌన్సిలర్లు, మున్సిపాలిటీపై అవగాహన కలిగిన రిటైర్డు అధికారులు, ఉద్యోగుల మాత్రమే పోటీచేసేందుకు అర్హులు. మైనార్టీ కేటగిరిలోని రెండు స్థానాలకు ముస్లింలు, క్రిస్టియన్లు, సిక్కులు పోటీచేసే అవకాశముంది. దీంతో ఇప్పటికే పలువురు మైనార్టీలు, జనరల్ కేటగిరీలో పలువురు మాజీ కౌన్సిలర్లు ఆశలు పెట్టుకున్నారు

## వైద్యున్ని సన్మానించిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్స్

**పరకాల మార్చి 30( ప్రభాత వార్త**

)పరకాల పట్టణంలోని సీనియ ,ఐలిపెల్లి స్వామి,బండి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు. ర్ వైద్యులు పింగిళి విజయపాల్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ నూతన కౌన్సిలర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం పరకాల పట్నణలోని ప్రముఖ వైద్యులు పింగిళి విజయపాల్



రెడ్డిని మర్యాదపూర్వకంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు 19 వ వార్డు కౌన్సిలర్ కొయ్యడ శ్రీనివాస్ తోపాటు స్థానిక 21 వ వార్డు కౌన్సిలర్ సుదమల్ల రమేష్, కౌన్సిలర్ బండి శ్రీధర్ లు కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు ఒంటేరు శ్రావణ్ కుమా